ఆదివారం
30•6•2019
కరీంనగర్
• వెల. రూ.8
• సంపుటి 9 • సంచిక 5
• పేజీలు: 16 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

## Amenities

- Landscaped gardens
- Amphitheatre
- Outdoor games
  - Tennis
  - Basketball
  - Volleyball
  - Kids play area
- Tree lined vistas
- Modern street lighting
- Underground cabling
- Broad band connectivity
- Underground Drainage
- Sewage treatment plant
- Generator backup
- Black topped roads with side walk
- Jogging track
- Water Purification Plant
- Poly Clinic & convenience store
- Solar fencing
- Intercom facility
- Round the clock security

## Clubhouse

- Air conditioned gym
- Aerobic / yoga / meditation
- Spa
  - Massage
  - Saloon
  - Jacuzzi
  - Sauna / steam
- Tennis court
- Swimming pool with jets
- Library
- Party hall / party lawn
- Café
- Pantry
- Guest rooms
- (Wi-Fi) Wireless Internet
- Lounge
- Children Recreation
- Meeting Room
- Parking
- Indoor games
  - Billiards
  - Table tennis
  - Chess
  - Caroms

GATED COMMUNITY
24/7
SECURITY

GATED
COMMUNITY

390+
UNITS

42
ACRES

Approved by
hmda
Growing Global

LUXURY VILLAS
RANGING FROM
2980
to
3220
Sq. Ft.

267
SQ. YDS. VILLA

300
SQ. YDS. VILLA

A Project by
JB INFRA PROJECTS

Plot No.: 1, 2nd & 3rd Floor, Adj. B.D. Reddy Gardens,
Chaitanya Nagar, B.N. Reddy Nagar, Hyderabad-500 070.
Email: jbinfraprojects2@gmail.com

www.jbinfraprojects.in

## అమర్‌నాథ్ యాత్ర నేడే ప్రారంభం!



**జమ్ము, జూన్ 29:** సహజ సిద్ధంగా మంచుతో ఏర్పడే శివలింగాన్ని దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచి వచ్చే అమర్‌నాథ్ యాత్రికుల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య జమ్ము నుంచి తొలి బృందం ఆదివారం నాడు అమర్‌నాథ్ యాత్రకు బయల్దేరుతుందని అధికారులు పేర్కొన్నారు. 46 రోజుల పాటు కొనసాగే ఈ యాత్ర కోసం ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా 1.5 లక్షల మంది యాత్రికులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని, యాత్రికులకు భద్రతతోపాటు సౌకర్యాల కల్పనకు అన్ని ఏర్పాట్లు చేశామని జమ్ము డివిజనల్ కమిషనర్ సంజీవ్ వర్మ పేర్కొన్నారు.

**మోదీ ధ్యానంతో ఆ గుహకు భలే డిమాండ్**

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేదార్‌నాథ్‌కు వెళ్లిన సందర్భంగా ధ్యానం చేసిన గుహ (ధ్యాన గుహ) సందర్శనకు భక్తులు, యాత్రికుల నుంచి భారీ డిమాండ్ ఏర్పడింది.ఇప్పటికే జులై నెలంతా ఆ గుహకు బుకింగులు పూర్తయ్యాయని ఓ అధికారి తెలిపారు. ప్రధాని సందర్శించిన తర్వాత ధ్యాన గుహ ఒక్క రోజు కూడా ఖాళీగా లేదని చెప్పారు.

## అధికార నివాసాన్ని ఖాళీ చేసిన సుష్మ

కేంద్ర మాజీ మంత్రిని ప్రశంసించిన నెటిజన్లు

**న్యూఢిల్లీ, జూన్ 29:** బీజేపీ సీనియర్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ తన అధికార నివాసాన్ని ఖాళీ చేశారు. ఈ మేరకు శనివారం ఆమె ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. 'న్యూఢిల్లీ సఫ్దర్‌జంగ్ రోడ్డులోని నా అధికార నివాసాన్ని ఖాళీ చేశాను. పాత చిరునామా, ఫోన్ నెంబర్లలో నేను అందుబాటులో ఉండని విషయాన్ని దయచేసి గమనించండి..' అని సుష్మ ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేశారు. ఇతర రాజకీయ నేతలకు సుష్మ ఉదాహరణగా నిలిచారని ప్రశంసించారు. ఎన్నికల్లో ఓటమి పాలై, అధికారంలో లేకపోయినా ఏండ్లుగా అధికార నివాసాలను ఖాళీ చేయని రాజకీయ నేతలపై విమర్శలు గుప్పించారు. దేశంలో అత్యంత శక్తిమంతమైన మహిళా రాజకీయ నాయకురాలిని బాగా మిస్ అవుతున్నామంటూ మరి కొందరు ట్వీట్ చేశారు.

## వలస పక్షుల జాడేది?

**బరంపూర్:** ఏటా ఈ సమయానికి ఒడిశాలోని చిల్కా సరస్సు పరిసరాలను చేరుకొని సందడి చేసే వలస పక్షులు ఈ సంవత్సరం ఇంకా రాలేదని పక్షి శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'తొలకరి వచ్చేకంటే ముందే చాతక పక్షి రాష్ట్రంలోకి వచ్చేది' అని ఉదయ్ నారాయణ్ దేవ్ అనే పక్షి శాస్త్రవేత్త తెలిపారు. చాతక పక్షితో పాటు ఏటా వచ్చే మరికొన్ని పక్షులు కూడా ఈసారి రాలేదని ఆయన చెప్పారు.



# మతోన్మాదం!

మూకదాడులకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన ప్రదర్శన (ఫైల్)

## జార్ఖండ్ ఘటనను మరువకముందే ఉత్తర్‌ప్రదేశ్‌లో దారుణం

జై శ్రీరాం అనలేదని ముస్లిం బాలుడిని చితకబాదిన దుండగులు

మూకదాడిలో హత్యకు గురైన బాధితుడి కుటుంబంపైనే చార్జిషీట్ దాఖలుచేసిన రాజస్థాన్ పోలీసులు

**న్యూఢిల్లీ/కాన్పూర్:** దేశంలో మతోన్మాదం పెచ్చుమీరుతున్నది. మైనార్టీలపై ముఖ్యంగా ముస్లింలపై దాడులు నానాటికీ అధికమవుతున్నాయి. వారం కిందట జార్ఖండ్‌లో ఒక ముస్లిం యువకుడిని స్తంభానికి కట్టేసి, కర్రలతో చితకబాది దారుణంగా హతమార్చిన ఘటనను మరువకముందే, ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జైశ్రీరాం అనలేదన్న కారణంతో 16 ఏండ్ల ముస్లిం బాలుడిపై దుండగులు దాడికి పాల్పడ్డారు. మరోవైపు రెండేండ్ల కిందట రాజస్థాన్‌లోని అల్వార్‌లో గో సంరక్షకుల మూకదాడిలో హత్యకు గురైన పెహ్లూ ఖాన్ కుటుంబంపైనే తిరిగి ఆ రాష్ట్ర పోలీసులు చార్జిషీట్ దాఖలు చేయడం రాజకీయ దుమారం రేపుతున్నది. బాధితులపైనే చార్జిషీట్ నమోదు చేయడం అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వ కుటిలనీతిని తెలియజేస్తున్నదని, బీజేపీకి ప్రతిరూపంగా ఆ పార్టీ మారిందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు.

**బాధిత కుటుంబంపైనే చార్జిషీట్..**

గో సంరక్షకుల మూకదాడిలో రెండేండ్ల కిందట హత్యకు గురైన పెహ్లూ ఖాన్ కుమారులపై రాజస్థాన్ పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. జంతువధ, జంతువుల అక్రమ తరలింపు నిషేధం చట్టంలోని సెక్షన్ 5, 6, 8, 9 కింద పెహ్లూఖాన్ ఇద్దరు కుమారులతోపాటు లారీ యజమానిపై ఆవుల అక్రమ రవాణాకు పాల్పడ్డారని అభియోగాలు నమోదుచేశారు. పెహ్లూ ఖాన్ మరణించడంతో ఆయనపై చార్జిషీట్ దాఖలు చేయలేదని పోలీసులు తెలిపారు. అయితే చార్జిషీట్‌లో మాత్రం ఆయన పేరును ప్రస్తావించారు. బీజేపీ హయాంలో సాగిన దర్యాప్తు ఆధారంగా ఈ చార్జిషీట్ దాఖలు చేశారని, కేసు విచారణలో ఏవైనా అవకతవకలు ఉంటే పునర్విచారణ జరిపిస్తామని సీఎం గెహ్లోట్ శనివారం తెలిపారు. కాగా, ఈ కేసులో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఒకటి.. ఖాన్‌పై దాడికి పాల్పడిన మూక బృందంపై నమోదుకాగా, రెండోది.. ఆవులను అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలపై ఖాన్ కుటుంబంపై నమోదైంది. ఖాన్ హత్యకు సంబంధించి ఆరుగురు నిందితులకు పోలీసులు ఇదివరకే క్లీన్‌చిట్ ఇచ్చారు. ఆవులను అక్రమంగా తరలిస్తున్నారనే కారణంతో 2017 ఏప్రిల్ 1న ఖాన్‌పై గో సంరక్షకులు దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన ఖాన్ రెండ్రోజుల తర్వాత మృతిచెందారు. తాజా చార్జిషీట్‌పై ఖాన్ కుమారుడు విస్మయం వ్యక్తం చేశాడు. 'మూకదాడిలో మా తండ్రిని కోల్పోయాం. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాపై కేసు ఎత్తివేస్తుందని భావించాం. కానీ వారు మాపై చార్జిషీట్ దాఖలు చేశారు' అని వాపోయాడు.

### నమాజ్ చేసుకొని వస్తుండగా బాలుడిపై దాడి

జైశ్రీరాం అనలేదనే కారణంతో ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో 16 ఏండ్ల ముస్లిం బాలుడిని గుర్తు తెలియని యువకులు చితకబాదారు. మహమ్మద్ తాజ్ అనే బాలుడు శుక్రవారం నమాజ్ పూర్తి చేసుకుని తిరిగి ఇంటి వస్తుండగా ఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. బైక్ మీద తమను దాటుకుని ముందుకు వెళ్లడంతో నలుగురు యువకులు ఆ బాలుడిని అడ్డగించారని, అతడు ధరించిన సంప్రదాయ ముస్లిం టోపీపై అభ్యంతరం తెలిపారని స్టేషన్ హౌజ్ ఆఫీసర్ చెప్పారు. జైశ్రీరాం అనాలని ఒత్తిడి చేశారని, అందుకు బాలుడు నిరాకరించడంతో చితకబాదారని పేర్కొన్నారు. 'నా టోపీని తీసి పడేశారు. జైశ్రీరాం అనకపోవడంతో ఇష్టమొచ్చినట్లు చితకబాదారు' అని తాజ్ వాపోయాడు. ఈ ప్రాంతంలో ముస్లింల టోపీ నిషేధమని బెదిరించారని ఆరోపించాడు. అటుగా వెళ్తున్న కొందరు తనను రక్షించేందుకు రావడంతో ఆ దుండగులు పారిపోయినట్లు చెప్పాడు. ఈ ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేశారు.

### కాంగ్రెస్‌కు బీజేపీకి తేడా లేదు: ఒవైసీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వొద్దని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు వెన్నంటి నిలువకపోగా, బీజేపీ విధానాలకు మద్దతుగా నిర్ణయాలు తీసుకుంటున్నదని ఆరోపించారు. హైదరాబాద్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజస్థాన్‌లో దారుణ హత్యకు గురైన పెహ్లూఖాన్ కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలువకపోగా, వారిపైనే చార్జిషీట్ దాఖలు చేయడం అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వ కుటిలనీతికి అద్దం పడుతున్నదన్నారు. గత 70 ఏండ్లుగా ముస్లింల మద్దతు పొందుతున్న కాంగ్రెస్ పార్టీ.. వారి ప్రయోజనాలను కాపాడడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు.

### మూక హత్యలకు మతం రంగు పులమొద్దు: నఖ్వీ

మూక హత్యలను రాజకీయం చేయొద్దని, మతం రంగు పులమొద్దని కేంద్ర మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ పేర్కొన్నారు. శనివారం ముంబయిలో ఆధునీకరించిన హజ్‌హౌజ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మూక హత్య అనేది క్రిమినల్ సబ్జెక్ట్. దీనికి మతం రంగు పులమకూడదు. ఇది పూర్తిగా ఖండించదగినది. ఎవరూ దీన్ని రాజకీయం చేయకూడదు' అని వ్యాఖ్యానించారు. గతవారం జార్ఖండ్‌లో అన్సారీ అనే యువకుడు మూకదాడిలో ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భాషలు, విశ్వాసాలు, ఆహారం, ఆహార్యంలో భిన్నత్వం ఉన్నప్పటికీ భారత సంస్కృతి మనందరినీ ఒక్కటిగా నిలుపుతున్నదని పేర్కొన్నారు.

# స్వైరవిహారం

గోరక్షణ, పిల్లల అపహరణ తదితర కారణాల సాకుతో అడ్డగోలుగా దాడులు

2015 నుంచి 117 ఘటనలు.. 88 మంది మృతి ■ బాధితుల్లో అత్యధికులు ముస్లింలే

**న్యూఢిల్లీ:** మూక దాడులు.. గత ఐదేండ్లలో దేశంలోని ఏదో ఒక మూల నుంచి ఈ హింసకు సంబంధించిన వార్తలు మీడియాలో కనిపించడం నిత్యకృత్యమైంది. అల్లరి మూకలు తమకు నచ్చని వారిపై ఏదో ఒక సాకుతో దాడులు చేయడం పరిపాటిగా మారింది. ఇందుకు గోరక్షణ, పిల్లల అపహరణ వంటి అంశాలను సాకుగా చూపుతున్నారు. ఈ సంఘ విద్రోహులకు మత ఛాందసులు, రాజకీయ నేతలు వత్తాసు పలుకడంతో వారి అక్రమాలకు హద్దే లేకుండా పోయింది.

**'దాద్రి'తో మొదలు**

యూపీ సరిహద్దుల్లోని దాద్రీ పట్టణానికి సమీపంలోగల బిసాహ్రా గ్రామంలో ఓ ముస్లిం కుటుంబం ఇంట్లో గోమాంసం ఉందంటూ అల్లరి మూకలు వారి ఇంటిపై దాడికి దిగాయి. 2015, సెప్టెంబర్ 28న బక్రీద్ పండుగ జరిగిన మూడు రోజులకు దుండగులు రెచ్చిపోయి ఇంటి యజమాని మహమ్మద్ అఖ్లాక్, అతని కుమారుడు డానిష్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో అఖ్లాక్ మరణించగా, డానిష్ మెదడుకు శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చింది. వారి ఇంట్లోని ఫ్రిజ్‌లో దొరికిన వండిన మాంసం గోవుదేనని దుండగులు పేర్కొనగా, అది మేక మాంసమని బాధితులు చెప్పారు. ఈ హింసకు పాల్పడిన దుండగులకు రాజకీయ నేతలు వత్తాసు పలుకడంతో, దేశంలో మూక దాడులకు లైసెన్స్ లభించినట్టయింది. దాద్రీ ఘటనను నాటి కేంద్ర మంత్రి మహేశ్ శర్మ కేవలం ఒక 'ప్రమాదం'గా అభివర్ణించారు. ఆ మూక దాడిలో పాల్గొన్న రవి సిసోడియా అనే నిందితుడు ఏడాది తరువాత మరణించగా, అతని అంత్యక్రియలకు మంత్రి మహేశ్ హాజరయ్యారు. తండ్రీ కొడుకులపై కిరాతకంగా దాడి చేసిన నిందితులందరూ ఇప్పుడు బెయిల్‌పై ఉన్నారు. దాద్రీ ఘటన అనంతరం గోరక్షకులు రెచ్చిపోయారు. 2016 మార్చిలో, జార్ఖండ్‌లో ఇద్దరు గోవుల వ్యాపారులను చంపి చెట్టుకు వేలాడదీశారు. అదే ఏడాది జూలైలో.. గోవుల కళేబరాల నుంచి చర్మం ఒలుస్తున్న నలుగురు దళితులపై గుజరాత్‌లోని ఉనాలో దాడి జరిగింది. 2017లో గోవులను అక్రమంగా తరలిస్తున్నాడంటూ పెహ్లూ ఖాన్ అనే వ్యక్తిని రాజస్థాన్‌లో కొట్టి చంపారు. గోరక్షణ పేరుతోనే కాకుండా పిల్లలను అపహరిస్తున్నారన్న నెపంతో కూడా పలువురిని అల్లరి మూకలు కొట్టి చంపాయి. వాస్తవాలు తెలుసుకోకుండా తమ ఫోన్‌కు వచ్చిన ఫార్వర్డ్ సందేశాలను చూసి దాడులకు పాల్పడిన ఘటనలు కోకొల్లలు ఉన్నాయి.

> ఇండియాస్పెండ్ అనే వార్తా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం 2015 నుంచి దేశంలో గోరక్షణకు సంబంధించిన దాడులు 117 జరిగాయి. ఈ మూక దాడుల్లో 88 మంది మరణించినట్టు 'ది క్వింట్' వార్తా సంస్థ తెలిపింది. మూకదాడుల్లో మరణించిన వారిలో ఎక్కువ మంది ముస్లింలేనని రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది.

**2014లో మొదలుకాలేదన్న మోదీ**

ఇటీవల యూపీలోని బులంద్‌షహర్‌లో ఓ పోలీస్ అధికారి ఈ మూకదాడికి బలయ్యాడు. ఆ పోలీసు తనను తాను కాల్చుకున్నాడని ఓ బీజేపీ ఎమ్మెల్యే సెలవిచ్చారు. మూక హత్యలపై ప్రధాని మోదీ స్పందించిన దాఖలాలు పెద్దగా లేవు. మూక దాడులను ఇటీవల ఖండించినప్పటికీ.. అవి 2014లోనే ప్రారంభం కాలేదని వ్యాఖ్యానించారు. సామాజిక మాధ్యమమైన వాట్సాప్ తన పరిధి మేరకు కొన్ని చర్యలు తీసుకుంది. ఒక సందేశాన్ని మూకుమ్మడిగా అందరికీ ఒకేసారి ఫార్వర్డ్ చేయకుండా అదుపు చేసింది. మూక దాడులపై కఠిన చర్య తీసుకొనేందుకు ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించాలని సుప్రీంకోర్టు 2017, సెప్టెంబర్‌లో ఆదేశించింది.

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

ఉత్తర, పశ్చిమ భారతంలో గోరక్షణ గ్యాంగ్‌లు రెచ్చిపోవడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. ఈనని ఆవులు, ముసలి ఎద్దులను విక్రయించి రైతులు సొమ్ము చేసుకునేవారు. కానీ ఇప్పుడు వాటిని కొనేవారు కరువయ్యారు. దీంతో ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గోవుల సంఖ్య పెరిగిపోయింది. మేత కోసం పచ్చని పంటలపై పడుతున్నారు. ఈ పశువులు పట్టణాల్లో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుండడంతో వాటి యజమానుల మీద అహ్మదాబాద్‌లో శిక్షించదగిన హత్యానేరం కింద కేసులు నమోదు చేస్తున్నారు.

## దేశవ్యాప్తంగా ఒకే రేషన్ కార్డు

ఎక్కడ నుంచైనా రేషన్ పొందే వీలు

2020 జూన్ 30 నుంచి అమలు.. రాష్ట్రాలకు కేంద్రం తుది గడువు

మోదీ 2.0 ప్రభుత్వం వంద రోజుల ఎజెండాలో భాగమన్న పాశ్వాన్

**న్యూఢిల్లీ, జూన్ 29:** 'ఒకే దేశం.. ఒకే రేషన్ కార్డు' విధానాన్ని 2020 జూన్ 30 నుంచి అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. దీని కోసం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒక ఏడాది గడువు ఇచ్చింది. దేశవ్యాప్తంగా ఒకే రేషన్‌కార్డు పథకం అమలు ద్వారా లబ్ధిదారులు దేశంలోని ఏ ప్రాంతం నుంచైనా రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులను సబ్సిడీ ధరలకు కొనుగోలు చేయవచ్చు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, హర్యానా, జార్ఖండ్, త్రిపుర వంటి పది రాష్ట్రాల్లో రేషన్ షాపులను మార్చుకునే వెసులుబాటు ఉన్నట్లు కేంద్ర ఆహార శాఖ మంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ తెలిపారు. 'ఒకే దేశం.. ఒకే రేషన్ కార్డు' అనేది మోదీ 2.0 ప్రభుత్వం వంద రోజుల ఎజెండాలో భాగమని, 2020 జూన్ 30 నాటికి దేశవ్యాప్తంగా కచ్చితంగా అమలు చేస్తామని పాశ్వాన్ తెలిపారు. ఈ వ్యవస్థను వేగవంతం చేయాలని కోరుతూ అన్ని రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రభుత్వాలకు లేఖలు రాసినట్లు చెప్పారు. 22 రాష్ట్రాల్లో పీఓఎస్ యంత్రాలు వంద శాతం అందుబాటులోకి వచ్చాయని, దీంతో వచ్చే ఏడాదికల్లా దీన్ని అమలు చేయడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన అన్నారు. పేద లబ్ధిదారుడు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లినా కూడా రేషన్ కోల్పోకుండా ఈ కొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు పాశ్వాన్ తెలిపారు. ఒకే రేషన్ కార్డు విధానం ద్వారా నకిలీ రేషన్ కార్డుదారులను గుర్తించి తొలిగించవచ్చని అన్నారు. 2016 నవంబర్ నుంచి జాతీయ ఆహార భద్రతా చట్టంలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతి నెలా 80 కోట్ల మందికి సబ్సిడీ కింద ఆహార ధాన్యాలు సరఫరా చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# గోడ కూలి 15 మంది మృతి

మృతుల్లో నలుగురు చిన్నారులు.. పుణెలో ఘోర ప్రమాదం

భారీవర్షాలకు నాని కూలిపోయిన 22 అడుగుల ఎత్తున్న ప్రహరీగోడ

పక్కనే ఉన్న రేకులషెడ్లపై పడిన శిథిలాలు

నిద్రలోనే తుదిశ్వాస విడిచిన వలసకూలీలు

పుణెలోని ప్రహరీ కూలిన ప్రాంతంలో భీతావహ దృశ్యం

**పుణె, జూన్ 29:** మహారాష్ట్రలోని పుణెలో శనివారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. ప్రహరీ గోడ కూలి పక్కనే ఉన్న రేకుల షెడ్లపై పడటంతో 15 మంది మృతిచెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. మృతుల్లో నలుగురు చిన్నారులు ఉన్నారు. మృతులంతా వలస కూలీలే కావడం మరో విషాదం. పుణెలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోడ నానిపోవడం వల్లే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. కుంధ్వా ప్రాంతంలోని ఆల్కన్ స్టైలస్ హౌసింగ్ సొసైటీ చుట్టూ ఉన్న 22 అడుగుల ఎత్తున్న ప్రహరీ గోడ శనివారం తెల్లవారుజామున 1:30 గంటల నుంచి 1:45 గంటల మధ్య ప్రాంతంలో ఒక్కసారిగా కూలిపోయింది. భూమి కుంగిపోవడంతో గోడ పక్కనే పార్క్ చేసిన పలు కార్లు కూడా అందులో పడిపోయాయి. ఆ గోడకు ఆనుకొని బీహార్, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వలసకూలీల కుటుంబాలు రేకుల షెడ్లు వేసుకొని నివాసం ఉంటున్నారు. గోడ శిథిలాలు, కార్లు ఆ రేకుల షెడ్డుపై పడటంతో 15 మంది నిద్రలోనే తుదిశ్వాస విడిచారు. పోలీసులు, అధికారులు, స్థానికులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ముగ్గురిని రక్షించారు. వారిలో ఇద్దరు తీవ్రంగా గాయపడటంతో దవాఖానకు తరలించారు. మృతులంతా వలస కూలీలు, వారి కుటుంబ సభ్యులేనని, ఎక్కువమంది బీహార్‌కు చెందినవారేనని అధికారులు చెప్పారు. హౌసింగ్ సొసైటీ పక్కనే ఓ నివాస భవన సముదాయం నిర్మాణం అవుతున్నదని, బాధితులంతా అందులో పనిచేసేందుకు వచ్చినవారేనని పేర్కొన్నారు. పుణెలో శుక్రవారం 7.31 సెం.మీ. వర్షం పడింది. 2010 జూన్ తర్వాత నమోదైన రెండో అత్యధిక వర్షపాతం ఇదేనని అధికారులు తెలిపారు.

**గవర్నర్, సీఎం దిగ్భ్రాంతి**

ప్రమాదంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గవర్నర్ విద్యాసాగర్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను కలిచివేసిందని చెప్పారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు సీఎం రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరుపాలని పుణె జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రమాదంపై పుణె మున్సిపల్ కమిషనర్ దర్యాప్తు బృందాన్ని నియమించారు. వారంలోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ ఘటనలో పుణె పోలీసులు రెండు నిర్మాణ సంస్థల డైరెక్టర్లపై కేసులు నమోదు చేసి ఇద్దరు బిల్డర్ల ను అరెస్ట్ చేశారు.

## ముంబైలో రెండో రోజూ భారీ వర్షాలు

ఐదుగురికి గాయాలు

**ముంబై:** మహారాష్ట్రలోని ముంబై పరిసర ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం కూడా పలు చోట్ల వానలు పడటంతో జనం ఇబ్బందులు పాలయ్యారు. వర్షాల కారణంగా 39 చోట్ల షార్ట్ సర్క్యూట్, 104 చోట్ల చెట్లు కూలిన ఘటనలు వెలుగుచూశాయి. పలు చోట్ల గోడలు, చెట్లు కూలిన ఘటనల్లో ఐదుగురు గాయపడినట్లు బీఎంసీ అధికారులు వెల్లడించారు. పలు వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. భారీ వర్షాల కారణంగా ముంబై-పుణె మార్గంలో జులై 1 వరకు పలు ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను సెంట్రల్ రైల్వే రద్దు చేసింది. మరికొన్ని రైళ్లను వేరే మార్గాల్లో మళ్లించింది. లోకల్ రైళ్లు యథావిధిగా నడిచాయి. కాగా శాంతాక్రూజ్ వాతావరణ కేంద్రంలో 234.8 మి.మీ. కొలాబాలో 81.2 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. ముంబై, థానేతోపాటు అరేబియా తీర ప్రాంతాల్లో నైరుతీ రుతుపవనాలు బాగా విస్తరించడంతో మరో 24 గంటలపాటు భారీగా వర్షాలు కురిసే అవకాశమున్నదని ఐఎండీ అంచనా వేసింది.

# వెక్కిరించిన జూన్

సాధారణం కన్నా 35 శాతం తక్కువ వర్షపాతం నమోదు

గత వందేండ్లలో ఐదో 'పొడి మాసం'గా రికార్డు

| 15.11 | 9.79 |
|---|---|
| సెం.మీ.లు | సెం.మీ.లు |
| జూన్‌లో నమోదయ్యే సగటు వర్షపాతం | ఇప్పటివరకు వర్షపాతం |

**న్యూఢిల్లీ:** దేశం మొత్తం ఎంతో ఆశగా ఎదురుచూసిన జూన్ నెల నిలువునా ముంచింది. దేశంలో అధిక వర్షపాతాన్ని కురిపించే నైరుతి రుతుపవనాలకు జూన్ ఎంతో కీలకం. ఈ నెలలోనే రుతుపవనాలు కేరళను తాకి.. దాదాపుగా దేశమంతటా విస్తరిస్తుంటాయి. కానీ.. ఈ ఏడాది అంచనాలు ఘోరంగా విఫలమయ్యాయి. రుతుపవనాలు దాదాపు రెండు వారాలు ఆలస్యంగా వచ్చాయి. విస్తరణ చాలా నెమ్మదిగా సాగింది. ఫలితంగా జూన్ నెల గత వందేండ్లలో ఐదో 'పొడి మాసం'గా (డ్రైయెస్ట్ మంత్) రికార్డయ్యింది.

**35 శాతం లోటు**

ప్రతి సంవత్సరం జూన్ నెలలో సగటున 15.11 సెం.మీ.ల వర్షపాతం నమోదవుతూ ఉంటుంది. ఈసారి మాత్రం 28వ తేదీ నాటికి 9.79 సెం.మీ.లు మాత్రమే నమోదైంది. అంటే సగటు వర్షపాతం కన్నా దాదాపు 35 శాతం తక్కువ. 30వ తేదీ నాటికి మరో సెం.మీ వర్షం కురువొచ్చని అంచనా. ఫలితంగా పలు దక్షిణాది రాష్ట్రాల్లో నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చింది. గత వారంరోజుల్లోనే దేశంలోని 91 భారీ రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఒక శాతం తగ్గి పూర్తి నిల్వ సామర్థ్యంలో 16 శాతానికి పడిపోయాయి. గుజరాత్, మహారాష్ట్ర రీజియన్లలో నీటి నిల్వలు 9 శాతానికి పడిపోయాయి. ఇదే సమయానికి గత ఏడాది 13 శాతం, గత పదేండ్లలో సగటున 17 శాతం నీరు నిల్వ ఉండేది. దక్షిణాది రాష్ట్రాల్లో 10 శాతానికి పడిపోయాయి. రుతుపవనాల ఆలస్యానికి ఎల్‌నినో ప్రభావమే కారణమని అధికారులు చెప్తున్నారు.

- అత్యల్ప వర్షపాతం నమోదైన నెలను 'పొడి మాసం'గా పిలుస్తుంటారు. ఈ నెలతో కలిపి గత వందేండ్లలో ఐదుసార్లు జూన్ నెల 'పొడి మాసం'గా నమోదైంది. ఇందులో నాలుగుసార్లు గత పదేండ్లలోనే నమోదుకావడం గమనార్హం. 1926లో 9.87 సెం.మీ. 2009లో 8.57 సెం.మీ. 2012లో 11.7 సెం.మీ.లు, 2014లో 9.54 సెం.మీల వర్షపాతం నమోదైంది.

**చివర్లో శుభవార్త**

ఈ నెల చివరి వారంలో రుతుపవనాల విస్తరణలో వేగం పుంజుకున్నది. పలు ప్రాంతాల్లో మంచి వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం బంగాళాఖాతం మీద అల్పపీడన ద్రోణి ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, ఇది వాయుగుండంగా మారి ఒడిశా వైపు కదులుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా జూలై మొదటివారంలో మధ్య, వాయువ్య భారత్‌లో మంచి వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సీనియర్ అధికారి సతీదేవి పేర్కొన్నారు.

### అంచనా పద్ధతులను మార్చాల్సిందే

రుతుపవనాలు ఎప్పుడు వస్తాయో.. వానలు ఎప్పుడు పడుతాయో అర్థంకాక తల పట్టుకుంటాం. అయితే జర్మనీలోని పోస్ట్‌డ్యామ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ క్లైమేట్ ఇంపాక్ట్ రీసెర్చ్‌కు (పీఐకే) చెందిన పరిశోధకురాలు ఎలెనా సురోవ్యక్తినా మాత్రం రుతుపవనాలు ఎప్పుడు వస్తాయో సరిగ్గా అంచనా వేస్తున్నారు. నాలుగేండ్లుగా ఆమె అంచనాలు నిజమవుతున్నాయి. ఇతరుల కన్నా భిన్నంగా ఆమె అంచనాలు రూపొందిస్తుంటారు. 'ఈసారి రుతుపవనాలు భారతదేశవ్యాప్తంగా ఏకరీతిన విస్తరించలేదు. వాయు తుఫాన్‌తో వాటి విస్తరణ అస్తవ్యస్తంగా మారింది. మధ్య భారత్‌లో వర్షాలు పడకముందే ఉత్తరాదిన మంచి వర్షాలు పడ్డాయి. రుతుపవనాలు కేరళ తీరం సమీపానికి వచ్చిన సమయంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో ఆకస్మికంగా వర్షాలు కురిశాయి. వర్షపాతం ఏకరీతిన లేకపోవడం, 30 ఏండ్ల సగటుతో పోలిస్తే తక్కువగా పడటంతో వీటిని ముందస్తు వర్షాలుగా ప్రకటించారు' అని ఎలెన్ పేర్కొన్నారు. 'వాయు' ప్రభావం తొలిగిన తర్వాత రుతుపవనాలు యథాస్థితికి వచ్చాయని చెప్పారు. దీనినిబట్టి వాతావరణ మార్పులు రుతుపవనాలపై ప్రభావం చూపుతున్నాయని తేలిందన్నారు. 'నేను రోజువారీ సగటు ఉష్ణోగ్రతల్లో మార్పులను బట్టి వర్షాల రాకను అంచనా వేస్తాను. ఉదాహరణకు తూర్పు కనుమల్లో ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలకు తగ్గితే వర్షాలు రాబోతున్నట్టు చెప్పొచ్చు. ఈ నెల 10-18 మధ్య రుతుపవనాలు కేరళ

ఆదివారం
30•6•2019
కరీంనగర్

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

## రాష్ట్రంలో విస్తారంగా వానలు



- నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం!
- ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

5

## వెక్కిరించిన జూన్

దేశవ్యాప్తంగా సగటు అంచనా వర్షపాతం 15.11 సెం.మీ.. పడింది 9.79 సెం.మీ.

సాధారణం కన్నా 35% తక్కువ నమోదు.. గత వందేండ్లలో ఐదో 'పొడి మాసం'

ఇందులో నాలుగు 'జూన్'లు గత పదేండ్లలోనివే

2

## గోడ కూలి 15 మంది మృతి

- మృతుల్లో నలుగురు చిన్నారులు.. పుణెలో ఘోరప్రమాదం
- భారీవర్షాలకు నాని కూలిపోయిన 22 అడుగుల ఎత్తున్న ప్రహరీ
- పక్కనే ఉన్న రేకులషెడ్లపై పడిన శిథిలాలు.. నిద్రలోనే వలసకూలీలు బలి

2

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

# పక్షంలో పరిష్కారాలు

## విభజన సమస్యలపై తెలంగాణ, ఏపీ సీఎస్‌ల నిర్ణయం

- ఆయా శాఖల కార్యదర్శులకు ఆదేశాలు
- చిక్కులు వీడనున్న విభజన అంశాలు
- ఏజీ నివేదిక ప్రకారం నిధుల పంపకం
- పునర్వ్యవస్థీకరణ చట్టానికి అనుగుణంగా 9, 10 షెడ్యూల్ సంస్థల విభజన
- రెండోరోజు చర్చలు కొనసాగించిన అధికారులు
- మూడున గవర్నర్ సమక్షంలో భేటీ

విభజన సమస్యలపై శనివారం ప్రగతిభవన్‌లో చర్చిస్తున్న తెలంగాణ, ఏపీ ప్రభుత్వ సలహాదారులు రాజీవ్‌శర్మ, అజయ్ కల్లం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ఎస్కే జోషి, ఎల్వీ సుబ్రమణ్యం, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శులు రామకృష్ణారావు, రాజేశ్వరరావు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ నేపథ్యంలో విభజన సమస్యల పరిష్కారం వేగం పుంజుకోనున్నది. రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న వివిధ విభజన సమస్యలను పదిహేను రోజుల్లో పరిష్కరించుకోవాలని ఉభయరాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు నిర్ణయించారు. సీఎంల సమావేశానికి కొనసాగింపుగా శనివారం ప్రగతిభవన్‌లో రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు ఎస్కే జోషి, ఎల్వీ సుబ్రమణ్యం నేతృత్వంలో వివిధశాఖల ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. శుక్రవారంనాటి సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు అంశాలపై చేసిన సూచనలకు అనుగుణంగా రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులు శనివారం చర్చలు కొనసాగించారు. షెడ్యూల్ 9, 10లోని సంస్థలు, ఢిల్లీలోని ఏపీ భవన్ ఆస్తుల విభజన, ఇతర నిధుల పంపకానికి సంబంధించిన అంశాలపై సుహృద్భావ వాతావరణంలో చర్చించారు. ప్రాథమికంగా ప్రతి అంశాన్ని విభజన చట్టం ప్రకారం పరిష్కరించుకుందామన్న నిర్ణయానికి వచ్చారు. ఇందులో భాగంగా పౌరసరఫరాలసంస్థ రూ.1775 కోట్ల బకాయిలపై చర్చిస్తూ ఆడిటర్ జనరల్ నివేదిక ప్రకారం ముందుకుపోదామని నిర్ణయించారు. దీనిని పదిహేను రోజుల్లోగా ముగించాలని రెండు రాష్ట్రాల సీఎస్‌లు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆడిట్ నివేదిక కోసం లెడ్జర్ పుస్తకాలను నిశితంగా పరిశీలిస్తారు. అలాగే విద్యుత్ వినియోగానికి సంబంధించి కూడా ఏజీ నివేదిక ప్రకారం వెళదామని నిర్ణయించుకున్నారు. విద్యుత్ ఉద్యోగుల విభజన వివాదం న్యాయస్థానంలో ఉన్నందున తాత్కాలికంగా పెండింగ్‌లో పెట్టినట్లు సమాచారం. అయితే విద్యుత్ వినియోగానికి సంబంధించిన సమస్యను 15 రోజుల్లో శాశ్వతంగా పరిష్కరించాలని, ఇందులో ఎవరు ఎంత ఇవ్వాలనేది తేల్చాలని సంబంధితశాఖ అధికారులను సీఎస్‌లు ఆదేశించారు. షెడ్యూల్ 9, 10 సంస్థల విషయంలో విభజన చట్టం ప్రకారం నడుచుకోవాలని తీర్మానించారు. దీనిపై మరోసారి సమగ్రంగా చర్చించాలని

మిగతా 5వ పేజీలో

# ఆగస్టులో పురపోరు!

## జూలై చివరివారంలో నోటిఫికేషన్‌కు ఎస్ఈసీ ఏర్పాట్లు

- ముందస్తుగానే బీసీ ఓటర్ల జాబితా ఖరారు
- వారంలో వార్డుల విభజన.. ఓటర్ల జాబితా
- జూలై 14న వార్డులవారీ రిజర్వేషన్లు ఫైనల్
- అత్యవసర ఆదేశాలు జారీచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. వారంరోజుల్లో వార్డులు, ఓటర్ల పూర్తి జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసింది. జూలై 14వరకు రిజర్వేషన్లను ఫైనల్ చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలని ఆదేశించింది. ఎస్ఈసీ జూలై చివరివారంలో నోటిఫికేషన్ విడుదల చేస్తే.. ఆగస్టు మొదటివారంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానున్నది. ఇప్పటికే పంచాయతీ, పరిషత్ ఎన్నికలను నిర్వహించిన ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలను కూడా త్వరగా పూర్తిచేయడంపై దృష్టిసారించింది. ఇందుకోసం వడవడిగా ఏర్పాట్లు పూర్తిచేస్తున్నది. మున్సిపాలిటీల్లో బీసీ ఓటర్ల జాబితా, వార్డుల విభజన, ఓటర్ల పూర్తి జాబితా పూర్తిచేసేందుకు గతంలో ప్రకటించిన నెలరోజుల షెడ్యూల్‌ను రద్దుచేసి.. వారంరోజుల్లో పూర్తిచేయాలని అత్యవసర ఆదేశాలు జారీచేసింది. బీసీ ఓటర్ల గణనకు జూలై 19 వరకు గడువు ఉన్నప్పటికీ శనివారం రాత్రివరకే పూర్తిచేసింది. ఇదేజాబితాను ఫైనల్‌చేస్తూ అధికారులు వార్డుల విభజనపై దృష్టిపెట్టారు. వార్డుల విభజన, ఓటర్ల జాబితాను 8 రోజుల్లో పూర్తిచేసి.. జూలై 14న రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఆదేశాలిచ్చారు. ఖరారుచేసిన రిజర్వేషన్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇవ్వనున్నారు. మరోవైపు వార్డుల విభజన, ఇతర అంశాల నేపథ్యంలో ఆయాశాఖల అధికారుల

మిగతా 4వ పేజీలో

# అన్ని మున్సిపాలిటీలపైనా గులాబీ జెండా ఎగురాలి

శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ప్రారంభించిన సినారె స్మారక మందిరం, జిల్లా కేంద్ర గ్రంథాలయం

## రైతు సమస్యల పరిష్కారానికే రెవెన్యూ ప్రక్షాళన

- పింఛన్లకు కేంద్రం ఇచ్చేది సున్నా.. మొత్తం రాష్ట్రమే భరిస్తున్నది
- పెన్షన్లపై దుష్ప్రచారాలను తిప్పికొట్టండి
- రాష్ట్రంలో 70 లక్షల సభ్యత్వాలు లక్ష్యం
- రాజన్న సిరిసిల్ల జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తే తెలంగాణ:**

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలపైనా గులాబీ జెండా ఎగిరేలా కార్యకర్తలు కృషి చేయాలని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. తెలంగాణకు టీఆర్ఎస్ శ్రీరామరక్షని ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నందున పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన గురుతర బాధ్యతను పార్టీ అధినేత, సీఎం కే చంద్రశేఖర్‌రావు తనపై ఉంచారని పేర్కొన్నారు. శనివారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రూ.3.60 కోట్లతో సినారె స్మారక మందిరం పేరిట నిర్మించిన అధునాతన గ్రంథాలయ భవనంతోపాటు సాయినగర్‌లో పునరుద్ధరించిన సినారె కళామందిరాన్ని, సుభాష్ నగర్‌లో కమ్యూనిటీ భవనాలను ప్రారంభించారు. అనంతరం సాయిమణికంఠ కల్యాణమంటపంలో నిర్వహించిన టీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. దేశం గర్వించేలా సుపరిపాలన చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి అన్నివర్గాల అండదండలున్నాయని, తమిళనాడులోని

మిగతా 4వ పేజీలో

## దివ్యాంగ వధువులకు శుభవార్త

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ సాయం రూ.1,25,145కు పెంపు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం మరో వరం ప్రకటించింది. రాష్ట్రంలో అమలయ్యే సంక్షేమ పథకాలు, కాంట్రాక్టులు, రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపుల వంటి పథకాల్లో ఐదుశాతం అదనంగా రిజర్వేషన్ ప్రకటించిన కేసీఆర్ సర్కార్.. పెండ్లి కానుకను కూడా పెంచింది. కులం, మతం అనే తేడాలే కుండా ప్రతి పేదింటి ఆడబిడ్డ వివాహ ఖర్చుల కోసం సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు

మిగతా 5వ పేజీలో

## యూనివర్సిటీ, డిగ్రీ కాలేజీల అధ్యాపకులకు యూజీసీ స్కేళ్లు

- 2016 జనవరి 1 నుంచి అమలు
- జీవో జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఏటా రూ.264.24 కోట్ల అదనపు వ్యయం
- అయినా ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కాలేజీల అధ్యాపకులు ఎంతోకాలం నుంచి ఎదురుచూస్తున్న 2016 యూజీసీ వేతన స్కేళ్లను అమలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు విద్యాశాఖ కార్యదర్శి బీ జనార్దన్‌రెడ్డి శనివారం జీవో 15ను జారీచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2,778 మంది అధ్యాపకుల జీతాలు భారీగా పెరుగనున్నాయని, లబ్ధిపొందనున్న అధ్యాపకుల్లో యూనివర్సిటీలలో 1,260 మంది, కాలేజీలలో 1,257 మంది, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల

మిగతా 4వ పేజీలో

# ఐదొందలు అప్పుందని ఐదెకరాలు రాసేసుకున్నారు

తమ కాగితాలను చూపుతున్న సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వర్కోలు గ్రామ రైతు ముంజ రామచంద్రం కుటుంబసభ్యులు

## ఫోర్జరీ సంతకాలతో పట్టాచేసిన తాసిల్దార్, వీఆర్వో

- 2010 తర్వాత పహాణీలో మారిన పట్టాదారులు
- తోటపల్లి ముంపు జాబితాలోనూ బాధితుల పేర్లు
- కేసు కోర్టులో ఉన్నా కబ్జాదారుడి కుమారుడికి విరాసత్
- కొత్త పాస్‌బుక్, రైతుబంధు చెక్కు ఇచ్చిన అధికారులు

11

**రాజకీయనేతకు** రెవెన్యూ అధికారులు దాసోహమయ్యారు. నకిలీ పత్రాలు సృష్టించి, ఫోర్జరీ సంతకాలతో 5.28 ఎకరాలు పట్టాచేశారు. బాధితుడు సదరునేతకు ఐదొందల రూపాయలు అప్పున్నాడంటూ అప్పనంగా రాసిచ్చేశారు. 2010 వరకు పహాణీలో, తోటపల్లి రిజర్వాయర్ ముంపు జాబితాలోనూ తమ పేర్లే ఉన్నాయని బాధితులు ఎంత మొత్తుకున్నా రెవెన్యూ అధికారులు కనికరించడంలేదు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నా విరాసత్ పట్టా చేశారని.. కబ్జాదారుడికే రైతుబంధు సాయం అందజేస్తున్నారని సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వర్కోలు గ్రామానికి చెందిన బాధిత కుటుంబం 'ధర్మగంట'ను ఆశ్రయించింది.

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ పుట్టినరోజు సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

# మూడో విడుత దోస్త్ సీట్ల కేటాయింపు

- ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల తర్వాత తుదివిడుత కౌన్సెలింగ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి శనివారం నిర్వహించిన మూడో విడుత దోస్త్-2019 కౌన్సెలింగ్‌లో 42,468 మందికి సీట్లు వచ్చాయి. మొత్తం 50,238 మంది విద్యార్థులు వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఆప్షన్లు నమోదు చేసుకున్నట్టు దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. మొదటి, రెండో విడుతల్లో మొత్తం 99,035 మంది సీట్లు ఖరారు చేసుకున్నారని, ఇప్పటికి ఇంకా 2,44,704 సీట్లు మిగిలాయని చెప్పారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలైన తర్వాత దోస్త్ తుది విడుత కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మూడో విడుతలో సీట్లు పొందిన విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టు చేయడానికి జూలై 4 వరకు గడువు విధించామని చెప్పారు. ఈ లోగా విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని సూచించారు.

**ఈసెట్-2019లో 83.56 శాతం సీట్లు భర్తీ**

రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో ద్వితీయ సంవత్సరం ప్రవేశాల కోసం ఈ నెల 22 నుంచి నిర్వహించిన ఈసెట్-2019 తొలి విడుత కౌన్సెలింగ్ ప్రక్రియ ముగిసింది. శనివారం వరకు ఈసెట్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపులో 83.56 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 10,124 సీట్లు అందుబాటులో ఉండగా.. 8,460 సీట్లు నిండాయని, ఇంకా 1,664 సీట్లు మిగిలాయని ఈసెట్ అడ్మిషన్ కన్వీనర్ నవీన్‌మిత్తల్ తెలిపారు. సీట్లు పొందినవారు కళాశాలల్లో రిపోర్టుచేయడానికి జూలై 4 వరకు గడువు విధించామని పేర్కొన్నారు.

# టీఆర్ఎస్ సభ్యత్వనమోదుకు బాధ్యుల నియామకం

- నేడు ఉదయం 10 గంటలకు కేటీఆర్‌తో సమావేశం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీఆర్ఎస్ వేగవంతం చేసింది. క్షేత్రస్థాయిలో నియోజకవర్గం యూనిట్‌గా సభ్యత్వ నమోదు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు, సమన్వయం చేసేందుకు వీలుగా పార్టీ కమిటీల ఏర్పాటు బాధ్యులుగా 69 మందిని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శనివారం నియమించారు. వీరంతా వెంటనే బాధ్యతలు స్వీకరించి జూలై 20లోగా సభ్యత్వ నమోదు పూర్తిచేయాల్సిందిగా ఆదేశించారు. ఈ నియోజకవర్గ బాధ్యుల సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అధ్యక్షతన తెలంగాణభవన్‌లో జరుగుతుందని పార్టీవర్గాలు తెలిపాయి.





## కన్నెపల్లి నుంచి అన్నారానికి కదిలిన గోదావరి

**కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన కన్నెపల్లి పంపుహౌస్‌లోని ఆరో మోటరు నుంచి గోదావరి జలాలు శనివారం సాయంత్రం అన్నారం బరాజ్‌కు కదిలాయి. కాళేశ్వరం ప్రాజెక్టును వారం క్రితం సీఎం కేసీఆర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆ మోటరును అధికారులు శనివారం 30 నిమిషాలపాటు ఆన్‌చేయగా డెలివరీ సిస్టర్న్ నుంచి గ్రావిటీ కెనాల్ వెంట అన్నారం బరాజ్ గోదావరి నీళ్లు వెళ్తున్నాయి.

## ..అధ్యాపకులకు యూజీసీ స్కేళ్లు

మూడోపేజీ తరువాయి...

లెక్చరర్లు 257 మంది, బీఈడీ, బీపీఈడీ లెక్చరర్లు 24 మంది ఉన్నారని జీవోలో వివరించారు. 2016 జనవరి 1 నుంచి అమలయ్యే ఈ స్కేళ్ల కోసం 2019 మార్చి 31 వరకు అదనంగా రూ.260.19 కోట్లను వెచ్చించాల్సి ఉంటుంది. ఇందులో 50 శాతం మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 50 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తాయి. 2019 ఏప్రిల్ 1 నుంచి ఈ జీతాలను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. దీనివల్ల రాష్ట్రం ప్రతి నెలా రూ.22.02 కోట్లు, ఏటా రూ.రూ.264.24 కోట్లను వెచ్చించాల్సి వస్తుంది.

### అధ్యాపక సంఘాల హర్షం

యూజీసీ వేతన స్కేళ్లను అమలు చేయాలన్న నిర్ణయం పట్ల అధ్యాపకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న సీఎం కేసీఆర్‌కు తెలంగాణ డిగ్రీ కాలేజీ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సంజీవ్‌రావు, సురేందర్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం (టీజీసీటీఏ) రాష్ట్ర నాయకులు విజయ్‌కుమార్, బ్రిజేశ్, నాగేందర్‌రావు, రమేశ్, బీ రాజు, యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ బట్టు సత్యనారాయణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

### కేసీఆర్‌కు ఉన్నత విద్యామండలి చైర్మన్ కృతజ్ఞతలు

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కాలేజీల్లోని అధ్యాపకుల ప్రయోజనాలను కాపాడేందుకు సీఎం కేసీఆర్ అద్భుత నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.264.24 కోట్లు వెచ్చించాల్సి వస్తుందని తెలిసినప్పటికీ ఈ నిర్ణయం తీసుకున్న సీఎం కేసీఆర్‌కు అధ్యాపకులు రుణపడి ఉంటారని, అధ్యాపకుల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పాపిరెడ్డి పేర్కొన్నారు.

శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సాయిమణికంఠ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు. చిత్రంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని తదితరులు కూడా ఉన్నారు .. కార్యక్రమానికి హాజరైన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# ..గులాబీ జెండా ఎగురాలి

మూడోపేజీ తరువాయి...

డీఎంకేని, ఆ పార్టీ కార్యకర్తలను ఆదర్శంగా తీసుకొని కలిసికట్టుగా ముందుకెళ్తే విజయం మనల్నే వరిస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చినమాట ప్రకారం డబుల్ ఆసరా పింఛన్లు ఇస్తామని ఉద్ఘాటించారు. పింఛన్ల సొమ్మును కేంద్రమే భరిస్తున్నదన్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. పింఛన్లకు ఢిల్లీ ఇచ్చేది సున్నానేనని, మొత్తం వ్యయమంతా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదని స్పష్టం చేశారు. రైతు సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యంగా టీఆర్ఎస్ ముందుకెళ్తున్నదని, జిల్లా పరిషత్ ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకున్నట్టుగానే త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా టీఆర్ఎస్ విజయభేరి మోగించాలని, అన్ని మున్సిపాల్టీలపై గులాబీ జెండా ఎగరాలని అన్నారు. పార్టీ ద్వారానే తాను ఎమ్మెల్యే అయ్యానని, ప్రజాప్రతినిధులందరూ పార్టీతోనే పదవులు సాధించారని గుర్తుచేస్తూ.. ఏకకాలంలో అందరికీ అవకాశాలు రాకపోవచ్చని, భవిష్యత్‌లో వస్తాయన్న విశ్వాసంతో పనిచేయాలని కోరారు. పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామన్నారు. టీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు ఎంతో గౌరవిస్తున్నారని, అందరూ తమ ఇంటిపార్టీగా భావిస్తున్నారని తెలిపారు. సమాజానికి, ప్రభుత్వానికి వారధిలా కార్యకర్తలు పనిచేస్తేనే మనకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. జెడ్పీల్లో చైర్‌పర్సన్లుగా మహిళలకు సింహభాగం అవకాశాలను కల్పించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు.

### కాళేశ్వరం అప్పుకాదు.. భవిష్యత్ తరాలకు పెట్టుబడి

కాళేశ్వరం ప్రాజెక్టుపై కొంతమంది చేస్తున్న ఆరోపణలు సరైనవి కావని కేటీఆర్ పేర్కొన్నారు. కాళేశ్వరం అప్పు కాదని, భవిష్యత్ తరాలకు మంచి పెట్టుబడిలాంటిదని అభివర్ణించారు. కేవలం మూడేండ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రపంచమే అబ్బురపడేలా చేసిన ఇంజినీర్లను అభినందించారు. పింఛన్లు ఇస్తామంటే అందులో ఢిల్లీ సొమ్ము ఉందంటూ కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. పింఛన్లకు ఇచ్చే సొమ్మంతా రాష్ట్ర ప్రభుత్వానిదేనని, కేంద్రం ఇస్తున్నదేమీలేదని స్పష్టం చేశారు. సమైక్య ప్రభుత్వంలో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో టీఆర్ఎస్ కార్యాలయాన్ని కడుతామంటే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డుకున్నారని, అదే స్థలంలో నేడు పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేసుకోవడం గర్వంగా ఉన్నదని అన్నారు. మంచిర్యాల జిల్లాలో ఓ రైతు గోస స్వయంగా విన్న ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతుల సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ శాఖ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారని తెలిపారు.

### పటిష్ఠమైన పార్టీ నిర్మాణమే లక్ష్యం

ప్రజలు గులాబీ జెండాను నమ్ముకుంటున్నందున ప్రతి టీఆర్ఎస్ కార్యకర్త బాధ్యత మరింత పెరిగిందని కేటీఆర్ అన్నారు. అందుకు తగ్గట్టుగా పార్టీని పటిష్ఠపరిచి, సుశిక్షితులైన కార్యకర్తలతో పార్టీని తీర్చిదిద్దాలని టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంకల్పించారని చెప్పారు. అందులో భాగంగా రాష్ట్రమంతటా టీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి బూత్, గ్రామ, పట్టణ, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటింటికీ వెళ్లి కనీసం 50 వేల సభ్యత్వాలు చేయాలని, బోగస్ మాటలు చెప్పకుండా సరైన కార్యకర్తలకే సభ్యత్వం ఇవ్వాలని సూచించారు. దసరాలోపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీఆర్ఎస్ కార్యాలయాల నిర్మాణాన్ని పూర్తిచేసి శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, తద్వారా సుశిక్షితులైన కార్యకర్తలను తయారుచేస్తామని అన్నారు. కాళేశ్వరం లాంటి అద్భుత ప్రాజెక్టులు నిర్మించిన నిపుణులతో కార్యకర్తలకు శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. సిరిసిల్ల పట్టణాన్ని కేవలం ఐదేండ్లలోనే అభివృద్ధి చేసిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేస్తూ.. ఈ అభివృద్ధి పనులను సమర్థంగా ముందుకు నడిపిన పాలకవర్గాన్ని అభినందించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా కృషిచేసి మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సభ్యత్వ నమోదుకు గడువు జూలై 20 వరకు ఉన్నప్పటికీ అన్ని జిల్లాల్లో జూలై 10 లోపే పూర్తిచేయాలని కేటీఆర్ సూచించారు. క్రియాశీల కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులు ఇప్పిస్తామని, పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకూ రూ.2 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నామని, ఇందుకోసం బీమా సంస్థకు ఇప్పటికే రూ.15 కోట్లు చెల్లించామని తెలిపారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్. చిత్రంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్ కూడా ఉన్నారు.

### పార్టీ కార్యాలయానికి కేటీఆర్ రూ.2.50 లక్షల విరాళం

రాజన్న సిరిసిల్ల జిల్లాలో టీఆర్ఎస్ కార్యాలయ నిర్మాణానికి తనవంతుగా నెల వేతనాన్ని (రూ.2.50 లక్షలు) విరాళంగా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కేటీఆర్ ప్రకటించారు. ఈ కార్యాలయ నిర్మాణంలో సిమెంటు, ఇసుక ఉండకూడదని, ప్రతి కార్యకర్త చెమట, రక్తంతో నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల ఇండ్లలో జరిగే శుభకార్యాలను పార్టీ కార్యాలయంలో జరుపుకొనేలా నిర్మిస్తున్నట్లు చెప్పారు. పార్టీ కార్యాలయ నిర్మాణానికి విరాళాలిచ్చే కార్యకర్తలు ముందుకు రావాలని కేటీఆర్ ఇచ్చిన పిలుపునకు విశేష స్పందన లభించింది. టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు రూ.2 లక్షలు, సెస్ వైస్‌చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్ రూ.2 లక్షలు, చక్రధర్‌రెడ్డి రూ.2 లక్షలు, సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు జింధం చక్రపాణి రూ.1.50 లక్షలు, చిక్కాల రామారావు రూ.లక్ష, చీటి నర్సింగరావు రూ.లక్ష, బాపురావు రూ.లక్షతోపాటు 30 మందికి పైగా రూ.లక్ష చొప్పున విరాళాలు ప్రకటించారు. మొత్తం రూ.40 లక్షల వరకు విరాళాలు వచ్చాయి.

### రాష్ట్రంలోనే ప్రథమ అధునాతన గ్రంథాలయం

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రూ.3.60 కోట్లతో నిర్మించిన అధునాతన గ్రంథాలయ భవనం రాష్ట్రంలోనే ప్రథమమని కేటీఆర్ స్పష్టంచేశారు. అంబేద్కర్ చౌరస్తాలో మూడంతస్తుల సెంట్రల్ ఏసీ గదులతో నిర్మించిన గ్రంథాలయాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముంబై పర్యటనకు వెళ్లినపుడు అద్భుతమైన అక్కడి గ్రంథాలయాన్ని చూసి ముచ్చటపడి సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్మించినట్లు చెప్పారు. ఈ గ్రంథాలయానికి రచయితలు, కవులు మంచి పుస్తకాలు అందించాలని కోరారు. గ్రంథాలయ ప్రారంభోత్సవంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, జిల్లా చైర్మన్ ఆకునూరి శంకరయ్య, కలెక్టర్ కృష్ణభాస్కర్, ఎస్పీ రాహుల్‌హెగ్డే పాల్గొనగా.. పార్టీ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ భానుప్రసాద్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి తోట ఆగయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని తదితరులు పాల్గొన్నారు.

### ముహూర్తం

సూర్యోదయం: 5.49 గంటలకు

సూర్యాస్తమయం: 6.51 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం, ద్వాదశి ఉదయం 6.13 వరకు, తదుపరి త్రయోదశి, నక్షత్రం: కృత్తిక ఉదయం 10.01 వరకు, తదుపరి రోహిణి, అమృతఘడియలు: ఉదయం. 7.37 నుంచి ఉదయం 9.13 వరకు, తదుపరి రాత్రి 7.46 నుంచి రాత్రి 9.22 వరకు, రాహుకాలం: సాయంత్రం 5.13 నుంచి 6.51 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 5.06 నుంచి 5.58 వరకు, వర్జ్యం: లేదు

### లోకం పోకడ

# ఆగస్టులో పురపోరు!

మూడోపేజీ తరువాయి...

సెలవులను రద్దుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

### బీసీ ఓటర్ల జాబితా ఫైనల్

మున్సిపాలిటీల్లో బీసీ ఓటర్ల గణనను ఈ నెల 22 నుంచి జూలై 19 వరకు చేపట్టాలని షెడ్యూల్ విడుదల చేశారు. అభ్యంతరాలు తీసుకోవడం, పరిష్కరించడం వంటి మొత్తం ప్రక్రియను 28 రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశాలిచ్చారు. కానీ.. మున్సిపాలిటీ ఎన్నికలను త్వరగా పూర్తిచేసేందుకు అనుకున్న షెడ్యూల్‌ను రద్దుచేసి ముందుగానే జాబితాను ఫైనల్ చేశారు. ఆయా మున్సిపాలిటీల కమిషనర్లకు అత్యవసర ఆదేశాలు జారీచేసి.. శనివారం రాత్రివరకు బీసీ ఓటర్ల లెక్కతేల్చారు.

### 14న రిజర్వేషన్ల ఖరారు

మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా జూలై 14న రిజర్వేషన్లను ఖరారు చేసి జాబితా సమర్పించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. జూలై 14న వార్డులు, చైర్మన్లు, మేయర్లవారీగా రిజర్వేషన్లను ఖరారుచేయాలని షెడ్యూల్‌లో స్పష్టంచేసింది. నిబంధనలకులోబడి ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కల్పించనున్నారు. 50 శాతం మహిళలకు కేటాయిస్తారు.

### జూలై చివరికల్లా నోటిఫికేషన్

మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియను చకచకా పూర్తిచేస్తున్న అధికారులు జూలై చివరినాటికి నోటిఫికేషన్ ప్రకటించవచ్చని భావిస్తున్నారు. జూలై 14వరకు రిజర్వేషన్లను ఫైనల్ చేసి.. జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పిస్తే ఎన్నికల ప్రక్రియ పూర్తిఅయినట్టే. మున్సిపాలిటీ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఇప్పటికే ఏర్పాట్లుచేసినట్టు ప్రభుత్వానికి వివరించింది. జూలై చివరి వారంలో నోటిఫికేషన్ విడుదల చేస్తే.. ఆగస్టు మొదటివారం నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలుకానున్నది. రెండువిడుతల్లో ఎన్నికలు నిర్వహిస్తే.. మొదటివారంలో తొలివిడుత, రెండో వారంలో రెండోవిడుత పోలింగ్ ముగించనున్నారు. ఆగస్టు మూడోవారంలో రాష్ట్రంలోని 138 మున్సిపాలిటీల్లో నూతన పాలకవర్గాలు కొలువుదీరే అవకాశాలున్నాయి.

### ఇదీ వార్డుల విభజన షెడ్యూల్

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఓటరు జాబితా ఆధారంగా మున్సిపాలిటీల్లో బీసీ ఓటర్ల లెక్కతేల్చారు. రాష్ట్రంలోని 138 మున్సిపాలిటీల్లో బీసీ జాబితాను ఫైనల్‌చేసి.. వార్డుల విభజనకు షెడ్యూల్ జారీచేశారు. ఈ షెడ్యూల్‌ను కూడా 8 రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేశారు. వార్డుల విభజన, వార్డుల్లో ఓటర్ల జాబితా, పోలింగ్‌కేంద్రాల ఏర్పాటు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళ ఓటర్లవారీగా జాబితాను విడుదల చేయాలని షెడ్యూల్‌లో వివరించారు.

ముందుగా..

ఈ నెల 30 నుంచి జూలై 1 వరకు: పునర్విభజన ప్రకారం వార్డులు ఖరారు

జూలై 2 నుంచి 5 వరకు: వార్డుల ముసాయిదా విడుదల, అభ్యంతరాల స్వీకరణ

జూలై 6: అభ్యంతరాల పరిష్కారం

జూలై 7: వార్డులవారీగా ఓటర్ల సంఖ్యతో సహా తుదిజాబితా సిద్ధం. జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందించడం.

**వార్డుల్లో ఓటర్ల జాబితా**

జూలై 8: వార్డులవారీగా ఓటర్ల జాబితా తయారు

జూలై 9 నుంచి 10 వరకు: వార్డుల జాబితాపై ఓటర్ల నుంచి అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన

జూలై 11: వార్డులవారీగా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల పరిష్కారం

జూలై 12: వార్డులవారీగా ఓటర్ల వివరాలతో తుదిజాబితా విడుదల.

**పోలింగ్ కేంద్రాలు**

జూలై 8: వార్డులవారీగా పోలింగ్ కేంద్రాల జాబితా

జూలై 9 నుంచి 10 వరకు : పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన, రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం

జూలై 11: జిల్లా కలెక్టర్లకు ముసాయిదా సమర్పించడం

జూలై 12: పోలింగ్ కేంద్రాలను ఫైనల్ చేస్తూ జిల్లా కలెక్టర్లు తుదిజాబితా ప్రకటన

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లవారీగా..**

జూలై 8: వార్డులవారీగా ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా ఓటర్ల జాబితా విడుదల

జూలై 9 నుంచి 10 వరకు: క్యాటగిరీలవారీగా జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన

జూలై 11: అభ్యంతరాలను పరిష్కరించడం

జూలై 12: వార్డులవారీగా ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా ఓటర్ల తుదిజాబితా ప్రకటన

# తెలంగాణ పాలన దేశానికే దిక్సూచి

**ఇక్కడి పథకాలు కేంద్రానికి ఆదర్శం అవుతున్నాయి**

- అయినా, బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు
- మీలో ప్రత్యామ్నాయం ఎవరో ప్రజల్లో తేల్చుకోండి
- ప్రతిపక్ష నేతలపై మంత్రి తలసాని ధ్వజం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పరిపాలన దేశానికే దిక్సూచిలా నిలుస్తున్నదని.. ఇక్కడి పథకాలను కేంద్ర ప్రభుత్వంతోపాటు ఇతర రాష్ట్రాలు కాపీ కొట్టే స్థాయిలో ఇక్కడి పాలన సాగుతున్నదని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చెప్పారు. ఇంత మంచి పరిపాలన చూసి కాంగ్రెస్, బీజేపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. శనివారం టీఆర్ఎస్ఎల్పీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పొరుగు రాష్ట్రాలతో సత్సంబంధాలు కొనసాగించడంలోనూ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. పెండింగ్ అంశాలను పరిష్కరించుకొనేందుకు రెండు రాష్ట్రాల సీఎంలు భేటీ అవడంపై ప్రతిపక్ష నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం చూసి ప్రజలు నవ్వుకొంటున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ప్రధానిని ఎందుకు పిలువలేదంటూ బీజేపీ నేతలు మాట్లాడటం విచిత్రంగా ఉన్నదన్నారు. ప్రారంభోత్సవానికి వచ్చిన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఏ పార్టీ అని ప్రశ్నించారు. కాళేశ్వరం గురించి మాట్లాడే బీజేపీ నేతలు.. ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని, నిధులు తీసుకురావాలని సూచించారు.

### మీది దిక్కుమాలిన పాలన

నూతన సచివాలయం, అసెంబ్లీ భవన నిర్మాణాలపై భట్టి విక్రమార్క మాట్లాడటంపై మంత్రి తలసాని విరుచుకుపడ్డారు. మీ దిక్కుమాలిన ప్రభుత్వాలకు ఇలాంటి ఆలోచన ఏనాడూ రాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తట్టెడు మట్టిపని చేయకుండానే బిల్లులు దండుకున్నవాళ్లకు కాళేశ్వరం గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం అని కాంగ్రెస్, బీజేపీలు కొట్లాడుతున్నాయని, ప్రజల మధ్యకు వెళ్లి ఎవరు ప్రత్యామ్నాయమో తేల్చుకోవాలని సలహా ఇచ్చారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి తలసాని. చిత్రంలో బూర నర్సయ్యగౌడ్ కూడా ఉన్నారు.

### మీది కమీషన్ల బతుకు

కోమటిరెడ్డి బ్రదర్స్‌ది కమీషన్ల బతుకు అని, అందుకే సాధారణ కుటుంబం నుంచి వచ్చి రాజకీయమే వ్యాపారంగా బతుకుతున్నారని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ విమర్శించారు. ప్రస్తుతం వాళ్ల రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ నిర్మించతలపెట్టిన అసెంబ్లీ, సచివాలయం భవనాలు తెలంగాణకు ఐకాన్లుగా నిలిచిపోతాయని చెప్పారు. తెలంగాణ చేపట్టిన మిషన్ భగీరథ దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిందని.. కేంద్రం, ఇతర రాష్ట్రాలు కాపీకొట్టేస్థాయిలో సీఎం కేసీఆర్ పనితీరు ఉన్నదనే విషయాన్ని ప్రతిపక్షాలు గుర్తించాలన్నారు.

# ఈఎన్సీ మురళీధర్ పదవీకాలం పొడిగింపు

- తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు కొనసాగింపు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** నీటిపారుదల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ సీ మురళీధర్ పదవీకాలాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి సోమేశ్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. కాళేశ్వరం వంటి కీలకమైన ఎత్తిపోతల పథకం పనులు కొనసాగుతుండటంతోపాటు అనేక అంతర్రాష్ట్ర నదీజలాల అంశాలను నిర్వహించాల్సి ఉన్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నట్టుగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు మురళీధర్ ఈఎన్సీగా కొనసాగనున్నారు.

### పలువురికి పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు

నీటిపారుదలశాఖలోని అంతర్రాష్ట్ర విభాగం (ఐఎస్‌డబ్ల్యూఆర్)లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఉన్న సల్లా విజయ్‌కుమార్‌కు అదే విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆదివారం పలువురు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పదవీ విరమణ చేస్తున్న దరిమిలా.. నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి సోమేశ్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. నల్లగొండ జిల్లా గంధంవారిగూడెంలో ఇంచార్జి ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న బీ సుందర్‌కు మహబూబ్‌నగర్‌లోని డివిజన్-1 ఈఈగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. మక్తల్‌లో ఇంచార

## 56 మంది ఏఈల పదవీ కాలం పొడిగింపు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** గ్రామీణ నీటి సరఫరా విభాగంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 56 మంది ఏఈల పదవీ కాలాన్ని మరో ఏడాది పొడిగిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. మిషన్‌భగీరథలో 56 మంది ఏఈలు పదవీవిరమణ పొందగా, వారి నే కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## 3 నుంచి డీఈడీ కాలేజీల్లో సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రం లో జూలై 3 నుంచి ఐదు వరకు డీఈడీ కాలేజీల్లో సీట్ల కేటాయింపు చేపడుతామని డీఈఈసెట్ కన్వీనర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. సీట్లు పొందినవా రు ఆయా తేదీల్లోనే కాలేజీల్లో ఫీజు చెల్లించాలని, రిపోర్టు చేయడానికి ఐదు వరకు గడువు ఉన్నదని చెప్పారు.

## ఎస్సీ స్టడీసర్కిల్ సీసాట్ మెయిన్స్ పరీక్ష నేడు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సివిల్ సర్వీసెస్ శిక్షణ కోసం ఎస్సీ స్టడీసర్కిల్‌లో ప్రవేశానికి సీసాట్-2020 మెయి న్స్‌ను ఆదివారం నిర్వహిస్తున్నట్టు స్టడీ సర్కిల్ సంచాలకుడు శ్రీధర్ శనివారం తెలిపారు. వివరాలకు 040-2354 6552లో సంప్రదించాలని కోరారు.

## మహాత్మాగాంధీ వర్సిటీ ఇంచార్జి వీసీగా రామచంద్రం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఇంచార్జి వీసీగా ఓయూ వీసీ ప్రొఫెసర్ రామచంద్రంకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు విద్యాశాఖ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. మహాత్మా గాంధీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్తాఫ్‌హుస్సేన్ పదవీ విరమణ చేయడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది.

## ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల కాలపరిమితి పొడిగింపు

### ఉత్తర్వు జారీచేసిన న్యాయశాఖ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సబార్డినేట్ కోర్టుల్లో భారీఎత్తున కేసులు పేరుకుపోవడంతో ఆ భారాన్ని తగ్గించేందుకు న్యాయశాఖ ప్రస్తుతం కొనసాగుతున్న 38 ఫాస్ట్ ట్రాక్ కోర్టుల కాలపరిమితిని పొడిగించింది. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ (పరిపాలన) పంపిన ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. మొత్తం 38 ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి క్యాడర్ ఫాస్ట్ ట్రాక్ కోర్టులు 22 కాగా, సీనియర్ సివిల్ జడ్జి క్యాడర్ ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు 16 ఉన్నాయి. ఇవి వచ్చే ఏడాది మార్చి 31 వరకుకొనసాగనున్నాయి.

## ఆరిజోనతో విట్ ఒప్పందం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** బిజినెస్ అనలిటిక్స్‌లో అంతర్జాతీయ డిగ్రీ కోసం ఆరిజోన స్టేట్ యూనివర్సిటీతో వీఐటీ ఏపీ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం చేసుకున్నది. ఈ కోర్సు లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు వీఐటీ నుంచి బీబీఏ, ఆరిజోన వర్సిటీ నుంచి బిజినెస్ అనలిటిక్స్ రెండు డిగ్రీలు ప్రదానం చేస్తామని వీఐటీ చాన్సలర్ ఒక ప్రకటనలో తెలిపారు.



● దుంకిన పొచ్చెర..

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర జలపాతం జలకళ సంతరించుకున్నది. శనివారం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షంతో పెద్దవాగు, ధన్నూర్(బీ) వాగుల్లో నీటి ప్రవాహం పెరగడంతో దిగువన ఉన్న జలపాతం వద్ద నీరు కిందకు దూకుతున్నది.
- బోథ్, నమస్తే తెలంగాణ



ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం మందబొగుడ వాగును ఎడ్లబండ్ల సహాయంతో దాటుతున్న గిరిజనులు

# విస్తారంగా వానలు

**నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం!**

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి
- ఆదిలాబాద్‌లో జోరువాన
- నిజామాబాద్, మెదక్, వికారాబాద్ జిల్లాల్లో ఓ మోస్తరు జల్లులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/నెట్‌వర్క్:** రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వానలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్‌లో భారీ వర్షం కురవగా, నిజామాబాద్, ఆసిఫాబాద్, మెదక్, వికారాబాద్, వరంగల్ అర్బన్ జిల్లాల్లో జల్లుల నుంచి ఓ మోస్తరు వాన పడింది. ఉత్తర కోస్తాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలకు దగ్గరలో ఉపరితల ఆవర్తనంతోపాటు అల్పపీడ నం కొనసాగుతున్న కారణంగా రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయి. మరోవైపు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నది. ఉత్తర బంగాళాఖా తం దాని పరిసరాల్లో ఆదివారం తెల్లవారుజా ము వరకు అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త నాగరత్న తెలిపారు. ఇది 48 గంటల్లో తీవ్రరూపం దాల్చి వాయుగుండంగా మారొచ్చని చెప్పారు. ఆది, సోమవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. తెలంగాణతోపాటు రాయలసీమ, కోస్తాంధ్రలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు.

వర్షంలో వరంగల్ నగరంలోని ప్రధాన రహదారి

### బోథ్ మండలంలో పొంగిన వాగులు

ఆదిలాబాద్ జిల్లాలో రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు కురిసిన వర్షానికి పలువా గులు పొంగి ప్రవహిస్తున్నాయి. బోథ్ మండలం ధన్నూర్(బీ), మందబొగుడ వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో కుచ్చిరాల, మందబొగుడ గ్రామాల గిరిజనులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు. ఎడ్లబండ్ల సాయంతో వాగు దాటి తమ ఊర్లకు చేరుకున్నారు. బజార్ హత్నూర్ మండలంలో ఈదురుగాలులకు పంట పొలాల్లోని విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కోల్హారి గ్రామంలోని నడి మధ్యలోని గుట్టపనాదిలోని పలు ఇండ్లల్లోకి నీరు చేరడంతో నిత్యావసర సరుకులు తడిసిపోయాయి. భీంపూర్, తాంసి మండలాల్లోని ధనోరా, కప్పర్ల, నిపాని, గుబ్‌డి తదితర గ్రామాల్లో వర్షం కురిసింది.

### ఇందూరులో ఓ మోస్తరు వానలు

నిజామాబాద్ జిల్లాలో వారం రోజులుగా ఓ మో స్తరు వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం చల్లబడింది. మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలతోపాటు సిర్పూర్(టి) మండలంలో శనివారం వర్షం పడింది. వరంగల్ నగరంలో మోస్తరు వర్షం కురిసింది. శనివారం సాయంత్రం చిరుజల్లులతో ప్రారంభమై ఓ మోస్తరు కురిసింది. వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, ధారూరు, కొడంగల్, బొంరాస్‌పేట, తాండూరు, పెద్దేముల్, పరిగి, మోమిన్‌పేట, మర్పల్లి, నవాబుపేట మండలాల్లో ఓ మోస్తరు వర్షం పడింది.

# పక్షంలో పరిష్కారాలు


మూడోపేజీ తరువాయి...


నిర్ణయించారని తెలిసింది. ఇదే తీరుగా ఏపీభవన్ విభజన సమస్యపైనా ఒక నిర్ణయానికి రాలేకపోవడంతో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు సమాచారం. మొత్తంగా రెండు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలన్నింటిపై సానుకూల వైఖరిలో చర్చలు సాగినట్లు విశ్వసనీయ సమాచారం.

### తదుపరి భేటీలో నిర్దిష్ట నిర్ణయాలు

రాష్ట్ర విభజన అనంతరం ఈ ఐదేండ్లు ఉమ్మడిగా ఉన్న పలు వ్యవస్థల నిర్వహణ భారం మొత్తాన్నీ తెలంగాణ ప్రభుత్వమే భరించింది. వాస్తవానికి ఆ ఖర్చుల్లో ఏపీ తన వాటా ప్రకారం 58% భరించాల్సి ఉన్నది. కానీ.. చంద్రబాబు నేతృత్వంలోని గత ఏపీ ప్రభుత్వం ఈ ఖర్చుల నిమిత్తం పైసా కూడా విడుదలచేయలేదు. ముఖ్యంగా రాజ్‌భవన్, హైకోర్టు, ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, లోకాయుక్త, ఉపలోకాయుక్త, రాష్ట్ర మహిళా కమిషన్, కుటుంబసంక్షేమ కార్యక్రమాలు, ఏపీభవన్ రెసిడెంట్ కమిషనర్, ఏవియేషన్ అకాడమీ, గ్రామీణ నీటి సరఫరా-పారిశుద్ధ్యం, హైదరాబాద్ ఔటర్ రింగురోడ్డు ప్రాజెక్టు, ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టే ప్రాజెక్టులు, డివిడెండ్స్ ఆఫ్ హైదరాబాద్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, నెల్కో లిమిటెడ్, వ్యాట్, కమర్షియల్ టాక్స్‌కు సంబంధించిన ఆర్థిక అంశాలను తెలంగాణ అధికారులు శనివారం నాటి సమావేశంలో ఏపీ అధికారుల ముందుంచారు. అలాగే కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వచ్చిన నిధుల అంశాన్ని కూడా చర్చించారు. వీటిపైనా చట్టం ప్రకారం ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. మూడో తేదీన గవర్నర్ సమక్షంలో రాజ్‌భవన్‌లో మరో సమావేశం జరుగనున్నది. శనివారంనాటి సమావేశంలో తెలంగాణ, ఏపీ ప్రభుత్వ సలహాదారులు రాజీవ్‌శర్మ, అజయ్ కల్లం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ఎస్కే జోషి, ఎల్వీ సుబ్రమణ్యం, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శులు రామకృష్ణారావు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ వధువులకు శుభవార్త


మూడోపేజీ తరువాయి...


ఈ పథకాల కింద రూ.1,00,116 చొప్పున ఆడబిడ్డ తల్లికి అందిస్తున్నారు. దివ్యాంగులైన వధువులకు ఇచ్చే పెండ్లికానుక సాయాన్ని 25 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ఇకనుంచి దివ్యాంగ పెండ్లికూతురు తల్లి బ్యాంకు ఖాతాలో 1,25,145 నగదు జమచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నది. దివ్యాంగులకు సంబంధించిన చట్టానికి లోబడి ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది.

## ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ కుమార్తెకు గుడా నోటీసులు

### ఏపీలోని కాకినాడలో అక్రమ నిర్మాణం తొలిగించాలని ఆదేశం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ కుమార్తె వేమూరి అనూషకు కాకినాడ గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (గుడా) నోటీసులు జారీచేసిం ది. ఏపీలోని గుడా పరిధిలో ఉన్న పాలచర్ల గ్రామపంచాయతీలోని సర్వేనంబర్ 208/5ఎలో 1.75 ఎకరాల్లో ఎలక్ట్రానిక్ ప్రింటింగ్ ప్రెస్ భవనాన్ని నిర్మించారు. ఈ భవనానికి ఎలాంటి ముందస్తు అనుమతులు లేవని కాకినాడ గుడా వైస్ చైర్మన్ నోటీసులు జారీచేశారు. ఆ భవనాన్ని తొలిగించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.


ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
దిగువ తెలిపిన పని కొరకు ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సీల్డు బిడ్లను కోరుతోంది. పని పేరు: **స్పెసిఫికేషన్ నం. TST-CONST-e-03/2019-20-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టర్న్‌కీ ప్రాతిపదికన i) 220/132/33 KV SS మణుగూరు నుండి భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (4x270 MW) వరకు 220 KV DC లైన్ (23 కి.మీ.లు) (ii) 220/132/33 KV SS మణుగూరు వద్ద 220 KV బేస్ 2 నం.లు (iii) భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వద్ద 220 KV బేస్ 2 నం.లు **స్థానం.** గమనిక: తదుపరి వివరాలను http://www.eprocurement.telangana.gov.inలో చూడవచ్చును. ఫోన్/ఫ్యాక్స్ నం. 040-23396000, Extn: 3356,3351
R.O. No.18/19
సం/- చీఫ్ ఇంజినీర్/కన్‌స్ట్రక్షన్


## సచివాలయం నుంచి శాఖల తరలింపు మొదలు

### నాలుగురోజుల్లో మొత్తం పూర్తి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన నేపథ్యంలో సచివాలయం నుంచి శాఖల తరలింపు మొదలైంది. మరికొన్ని శాఖలను ఎక్కడ తరలించాలన్న దానిపై కసరత్తు జరుగుతున్నది. మరో నాలుగురోజుల్లో అన్నికార్యాలయాల తరలింపుపై స్పష్టత రానున్నది. తరలింపు వ్యవహారాల పర్యవేక్షణకు ప్రతీశాఖకు ఒక నోడల్ అధికారిని ఇంచార్జిగా నియమించారు. పరిశ్రమలు, పబ్లిక్‌ఎంటర్‌ప్రైజెస్ విభాగాలను చిరాగ్‌అలీ లేన్‌లోని స్టేట్‌ఫైనాన్స్ కార్పొరేషన్ భవనంలోకి, ఎల్‌ఈటీఅండ్‌ఎఫ్‌ను ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని అంజయ్యభవన్‌కు, హోం, ఆర్థిక, న్యాయ, ప్రణాళికశాఖలను బీఆర్కేభవన్‌కు, మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్‌ను హెచ్‌ఎండీలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్‌కు, రెవెన్యూ విభాగాన్ని మొజాంజాహి మార్కెట్ వద్ద ఉన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖ కేంద్ర కార్యాలయంలోకి, అటవీ, పర్యావరణ విభాగాన్ని అరణ్యభవన్‌లోకి, విద్యుత్‌శాఖను విద్యుత్ సౌధకు, ఉన్నత విద్యాశాఖను ఎల్బీస్టేడియం వద్దఉన్న ఎస్సీఈఆర్టీలోకి, పౌరసరఫరాలశాఖను ఎర్రమంజిల్‌లోని కమిషనరేట్‌కు, వైద్య, ఆరోగ్యశాఖను బేగంపేటలోని నేచర్‌క్యూర్ దవాఖానకు తరలించాలని నిర్ణయించారు.

# మీడియా స్వేచ్ఛగా వ్యవహరించాలి

- సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకుసాగాలి
- హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపక దినోత్సవంలో ఎడిటర్స్ గిల్డ్ అధ్యక్షుడు శేఖర్ గుప్తా

**ఖైరతాబాద్:** ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా స్వేచ్ఛగా వ్యవహరించాలని, స్వతంత్రంగా భావ ప్రకటన చేయాలని ది ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శేఖర్‌గుప్తా చెప్పారు. గతంలో మీడియాపై అంత ఒత్తిళ్లు ఉండేవి కాదని, కానీ, నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని అన్నారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ 54వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం 'మీడియా-ఫ్రీడం - చాలెంజెస్' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిష్పక్షపాతంగా రాసేవారికి ఎప్పుడూ బెదిరింపులు ఉంటాయని, ప్రధాన మీడియా సంస్థలు వాటిని ఎదుర్కొంటున్నాయని, కానీ, తాము చెప్పదల్చుకున్నది చెప్పాలని, ధైర్యంగా సవాళ్లను ఎదుర్కోవాలని సూచించారు. వాస్తవాలు వెలుగులోకి తీసుకొస్తే కొందరు జీర్ణించుకోలేరని, దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాపంగా మీడియా ఈ సమస్యను ఎదుర్కొంటున్నదని తెలిపారు. మీడియా ప్రతినిధులు సైతం తమ సొంత అభిప్రాయాలు ప్రజల మీద రుద్దవద్దని పేర్కొన్నారు. నేడు సోషల్ మీడియా శక్తిమంతంగా మారిందని, దానిని మంచి ప్రయోజనాలకు వినియోగించుకోవాలని సూచించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీగిరి విజయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సీనియర్ జర్నలిస్టు రామచంద్రమూర్తి, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజమౌళి చారి, ఉపాధ్యక్షులు రెహానా, కోశాధికారి సూరజ్ వీ భరద్వాజ్, సహాయ కార్యదర్శి హరిప్రసాద్, కార్యవర్గసభ్యులు యశోద, కట్టా కవిత, ఉమా, వసంత్, వీరగోని రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ కార్యవర్గం శేఖర్‌గుప్తాను శాలువ, మెమెంటోతో సత్కరించింది.

శనివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ది ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శేఖర్‌గుప్తా

నమస్తేతెలంగాణ ఫొటోగ్రాఫర్ గుంటి వినోద్‌కు బహుమతి అందజేస్తున్న శేఖర్‌గుప్తా. చిత్రంలో సీనియర్ ఎడిటర్ రామచంద్రమూర్తి తదితరులు

### ఉత్తమ ఫొటోగ్రఫీకి బహుమతులు

హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందినవారికి శేఖర్‌గుప్తా బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి కేబీ ప్రసాద్ (సాక్షి), ద్వితీయ బహుమతి సీహెచ్‌వీ ఎస్ విజయ్ భాస్కరరావు (ది హిందూ), తృతీయ బహుమతి భాస్కర్‌రెడ్డి (వీ6 వెలుగు) గెలుచుకున్నారు. వీరితోపాటు కేవీఎస్ గిరి (ది హిందూ), ఏ రామచంద్రారావు (ఆంధ్రభూమి), వీ పెద్దిరాజు (ది హిందూ), జీ రాము (ఈనాడు), గుంటి వినోద్ (నమస్తే తెలంగాణ), జే అజీజ్ (సాక్షి), ఎన్ రాజేశ్‌రెడ్డి (సాక్షి), ఏ యాకయ్య (సాక్షి), ఎస్ రవీందర్ (ఈనాడు), ప్రాథమిక విద్యపై ప్రత్యేక బహుమతిని సీ మల్లికార్జున్ (ఈనాడు)కు అందజేశారు.


Window of opportunity for
MERITORIOUS STUDENTS
who qualified IIT-JEE MAINS
or scored above 90% in +2
or good ranking in EAMCET;
seek to join the community of
future Engineers / Pharmacist that experience
state of art infrastructure
with passionate, committed and innovative Faculty
can avail Scholarships at Bharat Institutions
For details visit: www.biet.ac.in
Parent & students are invited to visit and tour the campus
Consultants / Brokers / Agents are not entertained
Courses offerred
B.Tech: CSE, ECE, EEE, CS/IT, MECH, CIVIL
M.Tech: CSE, VLSI, PEED, CAD/CAM, EPE, WMC, STRUCTURAL
B.Pharm: Pharm D, Pharm D PB
M.Pharm: Pharmaceutics, Pharmacology, Pharm Practice, PA & QA
BHARAT Institute of Engineering & Technology
Institute of Technology (Pharmacy)
Campus: Mangalpally (V), Ibrahimpatnam (M), R.R. Dist. 501 510.
HO: 6309 448 896, 9963 479 773

శనివారం బీసీ కమిషన్ కార్యాలయంలో చేపట్టిన బహిరంగ విచారణలో చైర్మన్ బీఎస్ రాములు, సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డాక్టర్ ఆంజనేయగౌడ్, జూలూరు గౌరీశంకర్‌కు తమ అభిప్రాయాలను లిఖితపూర్వకంగా అందజేస్తున్న పలు కులాల ప్రతినిధులు

# కొత్తకులాల చేర్పుపై విచారణ

### జూలై ఐదు వరకు వినతులు, సలహాల స్వీకరించనున్న బీసీ కమిషన్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురై అత్యంత పేదరికంలో బతుకుతున్న తమను బీసీల్లో చేర్చాలంటూ కాకిపడగల, సారోళ్లు కులాల ప్రతినిధులు ఇచ్చిన వినతులపై బీసీ కమిషన్ విచారణ ప్రారంభించింది. శనివారం బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డాక్టర్ ఆంజనేయగౌడ్, జూలూరు గౌరీశంకర్ బహిరంగ విచారణ చేపట్టారు. విచారణ జూలై ఐదు వరకు కొనసాగుతుందని తెలిపారు. 30 కులాల అధ్యయనంపై మౌఖికంగా, లిఖితపూర్వకంగా సలహాలు, వినతులు, అభిప్రాయాలు తెలియజేయాలని ఇప్పటికే బీసీ కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. ఇందులోభాగంగా తొలిరోజైన శనివారం కాకిపడగల, సారోళ్లు కులస్థులు కమిషన్ ముందు హాజరై తమ వాదనలు వినిపించారు. ముదిరాజ్‌లకు ఆశ్రిత కులమైన తాము ప్రదర్శించే కళకు ఆదరణలేక భిక్షాటన చేసి బతకాల్సిన దుస్థితిలో ఉన్నట్టు కాకిపడగల కుల ప్రతినిధులు కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. ఒకప్పుడు ఇప్పపువ్వుతో సారా కాసి ప్రభుత్వానికి సరఫరాచేసి జీవనోపాధి పొందామని, ఇప్పుడు వృత్తి లేకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సారోళ్లు కుల ప్రతినిధులు తెలియజేశారు.

# జర్నలిస్టుల సంక్షేమ ఘనత సీఎం కేసీఆర్‌దే

- మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ
- జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు తెలంగాణ ప్రభు త్వం అండగా ఉండటంతోపాటు వారి సంక్షేమానికి భరోసా కల్పించిందని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. తెలంగాణ పోరాటంలో పాల్గొన్న జర్నలిస్టుల కోసం రూ.100 కోట్లతో సంక్షేమ నిధి ఏర్పాటుచేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. శనివారం మాసబ్‌ట్యాంక్ సమాచారభవన్‌లోని మీడియా అకాడమీ కార్యాలయంలో జర్నలిస్టుల సంక్షేమనిధి నుంచి ఇచ్చే చెక్కులను పంపిణీ చేశారు. మరణించిన 16 మంది జర్నలిస్టుల కుటుంబాలకు, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలబారిన పడిన ఐదుగురు జర్నలిస్టులకు రూ.18.50 లక్షల విలువ గల చెక్కులను పాలకమండలి సభ్యు లు కే శ్రీనివాస్, గౌరీశంకర్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ.. తొమ్మిది నెలల్లో మీడియా అకాడమీ భవన నిర్మాణం పూర్తవుతుందని, ఆ తర్వాత మీడియాకు ప్రాక్టికల్‌గా ఉపయోగపడేలా జర్నలిజం కోర్సు ప్రవేశపెడతామని తెలిపారు. జర్నలిస్టులు తమ వృత్తిలో రాణించడంలో భాగంగా ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం లేదని.. కుటుంబానికి పెద్దదిక్కు మీరేనని గుర్తించాలని సూచించారు. వందకోట్ల నిధి పూర్తిగా వచ్చాక జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకొనేందుకు మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకువస్తామని చెప్పారు. ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే పలువురు జర్నలిస్టులు మరణించడం ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. జర్నలిస్టులకు మరింత భరోసా కల్పించేలా యూనియన్లు కూడా ప్రయత్నించాలని సూచించారు. గౌరీశంకర్ మాట్లాడుతూ.. సంబంధిత యాజమాన్యాలు కార్పస్‌ఫండ్ ఏర్పాటు చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ కిశోర్‌బాబు, మీడియా అకాడమీ కార్యదర్శి డీఎస్ జగన్, డీడీ శ్రీనివాస్, ఏడీ హష్మి, మేనేజర్ లక్ష్మణ్ కుమార్, జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు మారుతీసాగర్, ఇస్మాయిల్, యోగానంద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం మాసబ్‌ట్యాంక్ సమాచారభవన్‌లోసంక్షేమనిధి నుంచి ఓ జర్నలిస్టు కుటుంబానికి చెక్కును అందజేస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ. చిత్రంలో పాలకమండలి సభ్యులు కే శ్రీనివాస్, గౌరీశంకర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ కిశోర్‌బాబు తదితరులు


30 Years
AURORA CONSORTIUM
St No.12, Chikkadpally, Hyderabad- 20.
ADMISSION NOTIFICATION
BBA or BBA+MBA

**Aurora :** Aurora a legacy in the field of higher education from the past three decades has been serving the society by nurturing the scholars with high intellect, virtue and ethics. The Group of Institutions offer quality education in the fields of Engineering, Arts, Science, Commerce, Management, Computer Applications, Architecture and Law. With a gross student enrolment of 8000 per annum and 15000 students studying across the campuses and around 50000 alumni spread across the countries 'Aurora' is continuously striving to open new vistas in higher education. Aurora is having four Postgraduate colleges affiliated to Osmania University offering the above program.
**Course :** The Integrated MBA is a unique program with combination of BBA + MBA with 5 years duration. *The students can complete three years for BBA and exit the course or continue for 5 years to obtain MBA Degree.*
**Eligibility :** 10+2 in any stream with minimum aggregate marks of 45% (for reserved categories: 40%).

| NAME OF THE COLLEGE AND LOCATION | ESTD. | NAAC |
|---|---|---|
| Aurora's PG College, Ramanthapur, Hyd. 91000 00242 | 1993 | A+ Grade |
| Aurora's PG College, Beside Heritage Office Building Punjagutta, Hyderabad. 91000 00256 | 1995 | B Grade |
| Aurora's PG College, Beside Collector Office Nampally Station Road, Hyderabad. 91000 00271 | 1992 | --- |
| Aurora's PG College, Uppal, Hyd. 91000 01512 | 1995 | --- |


# ఆదివాసీ, గిరిజనులతో ఆడుకోవద్దు

- ఎంపీ బాపూరావుకు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం హితవు

**ఖైరతాబాద్:** 'రెండేండ్లుగా ఆదిలాబాద్ అట్టుడికేలా చేస్తున్నావు. అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవిస్తున్న ఆదివాసీ, గిరిజనుల మధ్య చిచ్చుపెడుతున్నావు. ఎంపీగా విద్వేషాలు సృష్టించడం మానుకోవాలి' అని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా శ్యాంనాయక్.. ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ సోయం బాపూరావుకు హితవు పలికారు. ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్‌లోని విద్యుత్ గిరిజనభవన్‌లో జరిగిన ఆ సంఘం రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్‌లో ఉద్రిక్త వాతావరణానికి సోయం ప్రధాన కారకుడని, అమాయకులైన ఆదివాసీ బిడ్డలను రెచ్చగొట్టి గిరిజనుల మధ్య వైరంపెంచే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కులాల మధ్య చిచ్చుపెట్టడం దారుణమని, ఇది వ్యక్తిగత అజెండానా, పార్టీ అజెండానా అనేది స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగన్నాథ్‌నాయక్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సీ కిషన్‌సింగ్, జాతీయ ఉపాధ్యక్షుడు మోహన్‌సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ నారాయణనాయక్, కార్యదర్శి వంశీనాయక్, నాయకులు ఈ రామచందర్ నాయక్, బీ తారాచంద్‌నాయక్, ఎన్ బాబు సింగ్‌నాయక్, పీర్యానాయక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
కరీంనగర్
ఆదివారం, 30 జూన్ 2019
WWW.NTNEWS.COM

# జలజగడంపై శాంతి సంతకం

విశ్లేషణ

సోలిపేట రామలింగారెడ్డి

నాగార్జునసాగర్ డ్యాం.. ఆ గట్టున ఆంధ్రా పోలీసులు, ఇటుదిక్కున తెలంగాణ పోలీసులు. ఆంధ్ర ఇంజినీర్లు సాగర్ క్రస్ట్ గేట్లను బలవంతంగా ఎత్తటానికి ప్రయత్నం చేస్తుంటే, తెలంగాణ ఇంజినీర్లు అడ్డుపడ్డారు. ఒకరినొకరు తోసుకున్నారు. పోలీసులైతే ఇంకొకరి మీద ఒకరుపడి కొట్టుకున్నారు. రాష్ట్ర విభజన తొలినాళ్లలో అంటే 2015 ఫిబ్రవరి నెలలో జరిగిన ఈ సంఘటన నీళ్ల కోసం నిత్య తన్లాట తప్పదనే సంకేతాలు పంపింది.

2017 అక్టోబర్ మాసంలో ఒక వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనంతపురం వెళ్లారు. ఆ వేదిక మీద ఆంధ్రా జనం చంద్రబాబును పక్కనబెట్టి కేసీఆర్‌కు జై కొట్టారు. కేసీఆర్‌కు అభివాదం చేయడానికి పోటీపడ్డారు. హైదరాబాద్‌లో ఆంధ్ర ప్రజలు స్వేచ్ఛాయుతంగా జీవిస్తున్న తీరుకు, ముప్పై ఏండ్ల నుంచి పడావుపడిన సీతారాంసాగర్, కల్వకుర్తి, కాళేశ్వరం ఒక్కొక్క ప్రాజెక్టును ఒంటి చేత్తో ఒడ్డుకు చేరుస్తున్న తపనను చూసిన ఆంధ్రా ప్రజలు 'మాకూ మీలాంటి నాయకుడు' అనే సందేశాన్ని పంపారు.

సీన్ కట్ చేస్తే.. 2019 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు విప్లవాత్మకమైన తీర్పును ఇచ్చారు. చంద్రబాబును పక్కనబెట్టి జగన్‌మోహన్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారు. జగన్ ప్రమాణ స్వీకారానికి విజయవాడ వెళ్లిన కేసీఆర్ అదే వేదికపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న జల కష్టాలను ప్రస్తావించారు. అటు ఉత్తరాంధ్ర, ఇటు రాయలసీమ జిల్లాల పంట భూములల్లో రాళ్లు తేలిన తీరును వివరించి గోదావరి జలాలను సంపూర్ణంగా వాడుకుందామనే ప్రతిపాదన నవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందుపెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి స్వయంగా అమరావతికి వెళ్లి జగన్‌ను ఆహ్వానించి రెండు రాష్ట్రాల మధ్య మిత్రవారధిని బలోపేతం చేశారు. అట్లా పడిన అడుగులే ఈరోజు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రగతిభవన్ వేదికగా కూర్చొని నదీజలాల సంపూర్ణ వినియోగం మీద ఆలోచన చేసేంత వరకు తెచ్చాయి.

గోదావరి నదిలో జూలై నెల నుంచి అక్టోబర్ వరకు నాలుగు నెలలపాటు వరద ప్రవాహం ఉధృతంగా ఉంటుంది. ఈ సీజన్‌లో సగటున నెలకు 800 టీఎంసీల చొప్పున నదీప్రవాహం ఉంటుంది. ఏడాది మొత్తం కాలాన్ని పరిగణనలోకి తీసుకుంటే మూడున్నర వేల నుంచి 4000 టీఎంసీల వరకు జలప్రవాహం సముద్రంలోకి పారుతుంది. గోదావరి మీద తెలంగాణకు 954 టీఎంసీల వాటా ఉన్నది. నిర్మాణం పూర్తయిన ప్రాజెక్టు కింద 433.04 టీఎంసీలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల కింద 475.79 టీఎంసీలు, చేపట్టబోయే ప్రాజెక్టుల కింద 45.38 టీఎంసీలు మొత్తం కలిపి 954 టీఎంసీల జలాలు మనకు అవసరం పడుతాయి. కేంద్ర జల వనరుల సంఘం లెక్కల ప్రకారం 679 టీఎంసీల జలాలను మాత్రమే వాడుకుంటున్నాం. గోదావరి మీద కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయింది. కంతనపల్లి, తుపాకులగూడెం, దుమ్ముగూడెం, దేవాదుల ప్రాజెక్టులు రూపం పోసుకుంటున్నాయి. వీటి ద్వారా మరో 270 టీఎంసీల నీళ్లు వినియోగంలోకి వస్తాయి. వచ్చే నాలుగైదేండ్ల కాలంలోపు మనం గోదావరిలో పూర్తి వాటాను వినియోగించుకోవాలనే సంకల్పంతో కేసీఆర్ ఉన్నాడు. మన వాటా పోను కనీసం 3000 నుంచి 3500 టీఎంసీల జలాలు ఏటా సముద్రం పాలవుతున్నాయి. ఈ నీళ్లను ఒడిసిపట్టుకొని సరిగ్గా వినియోగించుకుంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో నీటి సమస్య అనేదే ఉండదు.

> తెలంగాణ అభివృద్ధి కోసం 'బొంత పురుగునైనా ముద్దాడే' సంకల్పం కేసీఆర్‌ది. మనం బతుకటంతో పాటు పక్కవారిని బతుకనివ్వాలనేది ఆయన పాలసీ. చనిపోయాక ప్రతి పేదింటి గోడమీద తన ఫొటో ఉండాలనే తపన జగన్మోహన్‌రెడ్డి వ్యక్తం చేస్తున్నారు. ప్రజా మేలును కాంక్షించే గొప్ప నాయకులు ఉండటం ఇరు రాష్ట్రాల ప్రజల అదృష్టమే. ఏం జరిగినా ఇప్పుడే జరుగాలి. కృష్ణానదిలో నీటి లోటున్నది. కృష్ణా బేసిన్‌లో సరైన వర్షపాతం లేకపోవటం ఒక కారణమైతే, ఎగువన ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలు ఎక్కడికక్కడ ప్రాజెక్టులు కట్టుకొని నీళ్లను ఆపుకుంటున్నారు. ఆ ప్రాజెక్టులను దాటుకొని నీళ్లు రావటం అంత సులువు కాదు. అలాగని కట్టిన ప్రాజెక్టులను కూల్చటం సాధ్యం కాదు.

ఈ నేపథ్యంలో రోజుకు నాలుగు టీఎంసీల చొప్పున నాలుగు నెలల్లో 400-500 టీఎంసీల గోదావరి జలాలను తరలించి శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల కింద ఆయకట్టును స్థిరీకరించాలనే నిర్ణయానికి రావటం ఆహ్వానించదగిన పరిణామం. శ్రీశైలం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలతోపాటు తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు నీరు అందించాలని, నాగార్జునసాగర్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలతోపాటు తెలంగాణలోని నల్గొండ, ఖమ్మం జిల్లాలను దీనిద్వారా సస్యశ్యామలం చేయాలని సూచనప్రాయంగా నిర్ణయించడం శుభపరిణామం.

తెలంగాణ అభివృద్ధి కోసం 'బొంత పురుగునైనా ముద్దాడే' సంకల్పం కేసీఆర్‌ది. మనం బతుకటంతో పాటు పక్కవారిని బతుకనివ్వాలనేది ఆయన పాలసీ. చనిపోయాక ప్రతి పేదింటి గోడమీద తన ఫొటో ఉండాలనే తపన జగన్మోహన్‌రెడ్డి వ్యక్తం చేస్తున్నారు. ప్రజా మేలును కాంక్షించే గొప్ప నాయకులు ఉండటం ఇరు రాష్ట్రాల ప్రజల అదృష్టమే. ఏం జరిగినా ఇప్పుడే జరుగాలి. కృష్ణానదిలో నీటి లోటున్నది. కృష్ణా బేసిన్‌లో సరైన వర్షపాతం లేకపోవటం ఒక కారణమైతే, ఎగువన ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలు ఎక్కడికక్కడ ప్రాజెక్టులు కట్టుకొని నీళ్లను ఆపుకుంటున్నారు.

ఆ ప్రాజెక్టులను దాటుకొని నీళ్లు రావటం అంత సులువు కాదు. అలాగని కట్టిన ప్రాజెక్టులను కూల్చటం సాధ్యం కాదు. తరతరాలు కోర్టుల్లో న్యాయపోరాటం చేసినా సమయం, ధనం వృథా కావటం తప్ప మరో తక్షణ ప్రయోజనం లేదు. సముద్రం పాలవుతున్న గోదావరి నీళ్లను కృష్ణానది వైపు మలిపితే 40 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వద్ద ప్రతిపాదించాడు. కానీ చంద్రబాబుకు ఇవేం పట్టవు. ప్రతి సమస్యను వివాదం చేయాలి, వివాదాల మీదనే కాలం గడుపాలి. ఇదే ఆయనకు తెలిసిన రాజకీయం. స్నేహ హస్తాన్ని పక్కనపెట్టి కృష్ణా జలాలను వివాదాస్పదం చేయటానికే సమయమంతా వెచ్చించాడు. పాలమూరు ఎత్తిపోతల పథకం మీద కోర్టుకు వెళ్లాడు, శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాల వినియోగాన్ని జటిలం చేశారు. నదీజలాల వాటాల పంపిణీని బూచీగా చూపి తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూశారు. ఈ నీటి చిచ్చును ఆర్పే నాయకునిగా అవతారమెత్తి ఆంధ్రలో ఓట్ల సాగు చేయాలనుకున్నారు. పోలవరం ప్రాజెక్టు మీద కూడా చంద్రబాబు వ్యక్తిగత ఎజెండాతోనే పోయారు. ఏ ప్రాజెక్టుకైనా జాతీయ హోదా రావటమనేది రాష్ట్రానికి గొప్ప వరం. జాతీయ హోదా ఇచ్చిన ప్రాజెక్టును కేంద్ర జలవనరుల శాఖనే రూపకల్పన చేసి నిర్మాణం చేస్తుంది. కానీ చంద్రబాబు మాత్రం పోలవరం ప్రాజెక్టును తామే కట్టుకున్నామని కేంద్రానికి చెప్పాడు. ఆ వెంటనే పోలవరం అథారిటీ ఏర్పాటుచేశారు. చివరికి అథారిటీ ప్రమేయం లేకుండానే టెండర్లు పిలిచారు. ఆ టెండర్ల ప్రక్రియ పూర్తికాక ముందే కాంట్రాక్టర్లను నిర్ణయించారు. ఇదంత ఆంధ్రప్రదేశ్ ప్రజలు గమనించారు. సమయం కోసం వేచి చూసి తగిన గుణపాఠం చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే పోలవరంపై సమీక్షలు, సమావేశాలు నిర్వహించి, నిర్మాణాల పనుల్లో సవరించిన అంచనాలను కేంద్రానికి నివేదించి నిధులను రాబట్టిన తీరు అభినందనీయం. జల వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకుందామని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించ టం హర్షణీయం.

2030 నాటికి కూడా దేశ జనాభాలో 40 శాతం మందికి తాగునీరు అందుబాటులో ఉండదని, న్యూ ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో భూగర్భ జలాలు 2020 నాటికల్లా అడుగంటిపోతాయని ఇటీవల నీతి ఆయోగ్ హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడోవంతుకు పైగా గ్రామాలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందుబాటులో లేదని, తెలంగాణలో 55 శాతం గ్రామాలకే పూర్తిస్థాయిలో తాగునీటి సరఫరా జరుగుతున్నదని ఆందోళన వ్యక్తంచేసింది. పొంచి ఉన్న నీటి గండం నుంచి తప్పించుకోవాలంటే కేసీఆర్ చెప్పినట్టు ఇరుగు పొరుగు రాష్ట్రాలు 'ఖడ్గ చాలనం కంటే కర చాలనం' చేసుకోవటమే ఉత్తమమైన మార్గం. తెలుగు రాష్ట్రాలు ఐకమత్యంతో ఇస్తున్న 'జల సందేశం' యావత్తు భారతావనికే కాదు నిత్య జల యుద్ధాలతో కునారిల్లుతున్న ప్రపంచదేశాలకు మార్గదర్శకం కావాలి.

(వ్యాసకర్త: దుబ్బాక శాసనసభ్యులు)

# నిజాయితీకి నిలువుటద్దం

సందర్భం

డాక్టర్ దాసారపు శ్రీనివాస్

వైద్యో నారాయణోహరి.. అన్నారు పెద్దలు. అంటే వైద్యం చేసే చేతులు దేవుడితో సమానమని అర్థం. వైద్యాన్ని భౌతికదేహానికి ఉన్న రుగ్మతలను నయం చేసే దైవ కార్యమని భారతీయ సమాజం భావిస్తున్నది. వైద్యం అనేది సేవే తప్ప వృత్తి కాదు.

సమాజంలోని అనేకానేక సామాజిక సమస్యలకు వ్యక్తుల మానసిక సమస్యలే ప్రధాన కారణం. అవినీతి, అత్యాశ, దౌర్జన్యం స్వలాభం, దురాశ ఇవన్నీ కూడా మానసిక రుగ్మతలే. నేడు ప్రతి ముగ్గురిలో ఒకరికి ఇలాంటి రుగ్మతలు ప్రస్ఫుటంగా కనబడటం ప్రమాదకరం. పేదవాళ్లు అత్యంత నిరుపేదలుగా, ధనికులు మరింత సంపన్నులుగా ఎదుగడం ప్రమాదకర సంకేతం.

నేటి నవనాగరిక సమాజంలో వ్యక్తి వికాసానికి, మానసిక సామాజిక పరివర్తన అనేది అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నది. ప్రజలతో సంబంధం ఉన్న ఒక వైద్యుడు, నిత్యం సమాజాన్ని గురించి చదువుతూ మానసిక ఆరోగ్యం, సామాజిక సమస్యకు ఉన్న సంబంధాన్ని విశ్లేషిస్తూ, విడమరిచి బోధించే ఒక సామాజిక వైద్య బోధకుడి వల్లనే 'మానసిక పరివర్తన' సాధ్యమవుతుంది. ఇలాంటి వారి ద్వారానే సమాజానికి ఆరోగ్యం, సంస్కారం, విజ్ఞానం లభిస్తాయి. తద్వారా ఆదర్శవంతమైన సమాజం నిర్మాణమవుతుంది. ప్రపంచ వైద్య ఆరోగ్యసంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) నిర్వహించిన 'ఆరోగ్యం' అనే పదానికి విస్తృతమైన అర్థం ఉన్నది. ఆరోగ్యం అంటే శారీరక, మానసిక, సామాజిక స్వస్థతో కూడిన వ్యక్తి శరీరం అని అర్థం. ఇటువంటి ఆరోగ్యవంతమైన, ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత, అవసరం వైద్య నిపుణులపై ఉన్నది. ఆ కోవలోనే దేశ వైద్య రంగానికి విశేష సేవలందించి రాజకీయాల్లో రాణించి 14 ఏండ్లు పశ్చిమ బెంగాల్‌కు ముఖ్యమంత్రిగా నిస్వార్థ జీవితాన్ని గడిపిన డాక్టర్ రాయ్ మనందరికీ ఆదర్శం.



త్రోద్యమంలో పాల్గొన్నారు. దేశ చరిత్రలో మొదటిసారి దేశ వ్యాప్తంగా వైద్యులందరిని సమీకరించి 'భారతీయ వైద్య సం ఘం' (ఇండియన్ మెడికల్ అసోసియేషన్)ను 1928లో స్థాపించారు. ఆ సంఘానికి మొదటి అధ్యక్షుడిగా కొనసాగుతూ వైద్యుల్లో సామాజిక స్ఫూర్తి నింపుతూ వైద్య రంగంలోని ఆధునిక పద్ధతుల అవలంబిస్తూ పాశ్చాత్య దేశాలకు తీసిపోకుం డా 'నిరంతర వైద్య విద్యా విధానం' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు బీసీ రాయ్. వైద్యరంగం మొత్తానికి ఒక ఉన్నతమైన విలువ, గౌరవం, వ్యాధుల పట్ల, రోగి పట్ల వైద్యు ల నిబద్ధతను సమాజానికి అందించారు.

ఆయన వైద్యవృత్తిలో, రాజకీయరంగంలో అందించిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం ఆయనను 'భారత రత్న' అవార్డుతో సత్కరించింది. ఆయన జయంతి, వర్ధంతిని జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రైవేటు, ప్రభుత్వ రంగంలోని వైద్యసంస్థలు, వైద్య విజ్ఞానసంస్థలు దేశవ్యాప్తంగా ఆ మహనీయుడిని స్మరిస్తూ మరోసారి వృత్తికి, సామాజిక నిబద్ధతకు పునరంకితమవుతూ ఉంటారు.

వైద్యరంగానికే కాక పరిపాలన రంగానికి బీసీ రాయ్ అం దించిన సేవలకు గాను వివిధ రంగాల్లో వారి ప్రతిభ తోపాటు నైతిక, సామాజిక బాధ్యత నిర్వర్తించిన సేవా దృక్పథం గల వారిని గుర్తించి భారత ప్రభుత్వం 1976 జూలై 1న డాక్టర్ బీసీ రాయ్ నేషన ల్ అవార్డును ప్రకటించింది. భార త రాష్ట్రపతి చేతుల మీదుగా కళారంగంలో, సేవారంగంలో తాత్విక సేవలను అందించినవారికి ఈ అవార్డు ప్రదానం చేస్తారు.

బీసీ రాయ్ వంటి మహనీయు డు, సేవాతత్పరుడు పాలించిన పశ్చిమ బెంగాల్ కలకత్తా నగరంలో జూనియర్ వైద్యునిపై మొన్న జరిగిన ప్రాణాంతక దాడి అమానవీమైనది. సేవలతో ప్రాణాలు పోసే వైద్యులకు సమా జం ఇచ్చే కానుక

> డాక్టర్ బీసీ రాయ్ బీహార్‌లోని పాట్నా పట్టణంలోని చిన్న గ్రామంలో జూలై 1న 1882న జన్మించారు. 80 ఏండ్లు విస్వార్థంగా జీవించి గొప్ప రాజనీతిజ్ఞుడిగా, సంఘ సంస్కర్తగా జీవితాన్ని కొనసాగించారు. బీసీ రాయ్ 14 ఏండ్లు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా సేవలందించి తన పుట్టినరోజునే పరమపదించారు. భారతీయ వైద్యరంగంలోని ఆధునిక వైద్యాన్ని గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి రాయ్.

ఏ రంగంలోనైనా పదిమందికి మంచి చేయాలనే తపన ఉన్న వ్యక్తులే సమాజానికి, దేశానికి ఉపయోగపడుతారు. అటువంటి వ్యక్తుల అవసరం ఈ సమాజానికి మెండుగా ఉన్నది. వ్యక్తి-సమాజం, వ్యాపారం-సమాజం, వృత్తి-సమాజం వేర్వేరుగా ఉండకూడదు. వ్యాపార దిగ్గజాలు, మతబోధకులు సమాజాభివృద్ధిని నైతిక ధర్మంగా భావించి ఈ దేశ పేద, బడుగు, బలహీన ఆదివాసీ జనానికి వారి జీవితాల్లో మార్పునకు తోడ్పాటునందించాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే ఈ దేశంలో సమానత్వం, సామాజిక అంతరం కొంతైనా తగ్గుతుంది.

జూలై 1న.. 24వ జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. వైద్యవృత్తికి, భారతీయ వైద్యరంగానికి విశేష సేవలందించిన గొప్ప మానవతావాది డాక్టర్ బీసీ రాయ్‌ను స్మరించుకునే దినం. డాక్టర్ బీసీ రాయ్ బీహార్‌లోని పాట్నా పట్టణంలోని చిన్న గ్రామంలో జూలై 1న 1882న జన్మించారు. 80 ఏండ్లు నిస్వార్థంగా జీవించి గొప్ప రాజనీతిజ్ఞుడిగా, సంఘ సంస్కర్తగా జీవితాన్ని కొనసాగించారు. బీసీ రాయ్ 14 ఏండ్లు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా సేవలందించి తన పుట్టినరోజునే పరమపదించారు. భారతీయ వైద్యరంగంలోని ఆధునిక వైద్యాన్ని గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి రాయ్.

ఆయన తన 32వ ఏట గాంధీజీ పిలుపు మేరకు స్వాతం

భౌతికదాడులా? దేశ వైద్యరంగం మొత్తం తల్లడిల్లింది. సమాజంలోని వైద్య విద్యార్థులను, ప్రజా వైద్యులనే గాక, తమ పిల్లలను వైద్య వృత్తికి సమాయత్తం చేస్తున్న తల్లిదండ్రులను కూడా కలవరపరిచిన సంఘటన ఇది. ప్రజా వైద్యం అనేది ప్రజా ప్రభుత్వాల కనీస బాధ్యత. ప్రైవేట్ వైద్యం ప్రభుత్వాల ఉదాసీనత వల్ల ప్రజలకు భారమైంది. అయితే ధర్మాసుపత్రుల్లో అత్యవసర విభాగాల్లో వసతుల లేమి వల్లగాని, సిబ్బంది కొరతవల్ల కాని వైద్యసేవల్లో లోపాలుండవచ్చు. కాని వైద్యచికిత్సలో అలసత్వం ఉండదు. అం తమాత్రాన డాక్టర్లను బాధ్యులను చేయటం పౌరసమాజం ఆలోచించాలి. జూన్ 11న కలకత్తాలో ముఖర్జీ అనే వైద్యునిపై జరిగిన దాడిని భారతీయ వైద్యసమా జం ఖండించింది. దేశవ్యాప్తంగా వైద్యులు ఆందోళనకు దిగారు. నేరస్తులను, అసాంఘిక శక్తులకు కఠినశిక్షలు లేనంతవరకు ఇలాంటి దుర్ఘటనలు పునరావృతమవుతూనే ఉంటాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధర్మాసుపత్రుల్లో పనిచేసే వైద్యుల రక్షణ నిమి త్తం పటిష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. దవాఖానల్లో అత్యవసర విభాగాల్లో రక్షణ కల్పించాలి. అనాదిగా వైద్యశాలల్లో పేరుకుపోయిన సంస్థాగత సమస్యలను పరిశీలించి పరిష్కారం చేయాలి. ఇప్పటికైనా పడకేస్తున్న ప్రజావైద్యాన్ని, ప్రభుత్వ వైద్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే.

(రేపు డాక్టర్ బీసీ రాయ్ జయంతి, వర్ధంతి సందర్భంగా...)

## ట్విట్టర్

ప్రకృతిపరమైనవైనా, మనిషి సృష్టించే విధ్వంసాలైనా చాలా సత్వర, ప్రభావవంతమైన సహకారాలు అందించాలి. ఇలాంటి విపత్తులన్నీ పేదలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. జీ-20 సదస్సు ప్రపంచ దేశాలన్నీ కలిసి విపత్తులను ఎదుర్కోవటంతో సహకరించుకోవాలి. మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి. తద్వారా ఈ భూగోళాన్ని సురక్షితమైనదిగా మార్చుదాం.!

నరేంద్ర మోదీ

అనేక ముఖ్యమైన సమావేశాల తర్వాత.. నేను చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను కలుస్తాను. దక్షిణ కొరియా నేత మూన్‌తో కూడా కలుస్తాను. పోతు పోతూ ఉత్తర కొరియా సరిహద్దులో కిమ్‌కు హలో చెప్పి వెళ్లిపోతాను.!

డొనాల్డ్ ట్రంప్

థానేలో ఓ టాక్సీ డ్రైవర్‌పై దాడిచేసి జై శ్రీరాం అనాలని తీవ్రంగా కొట్టారు. ఇంకా దాడులను నిలువరించలేమా? చాలు.. ఇప్పటికే చాలా జరిగింది. మతమపరమైన మూక దాడులను ఖండిస్తే సరిపోదు, వాటిని నిరోధించాలి. రూపుమాపాలి.

రాజ్‌దీప్ సర్దేశాయ్

ఒక ప్రభుత్వం, దాని యంత్రాంగమంతా 2014 నుంచి ఒక విషయాన్ని ప్రచారం చేశాయి. అది.. కశ్మీర్ విషయంలో నెహ్రూతో సర్దార్ పటేల్ విభేదించారని. ఇంకా విషయాల్లోనూ ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం లేదని స్థిరం చేస్తున్నారు.

సుధీంద్ర కులకర్ణి

# సైనికశక్తికీ పరిమితులు

డొనాల్డ్ ట్రంప్ ఎంతకైనా తెగిస్తారనేది గతవారం మరోసారి వెల్లడైంది. ఇరాన్‌పై దాడికి ఆదేశాలు జారీచేసి చివరి క్షణంలో వెనక్కు తీసుకున్నారు. ట్రంప్, ఆయన దుందుడుకు సలహాదారులు ప్రపంచాన్ని ప్రమాదపుటంచువరకు తీసుకుపోయారు. ఈ నేపథ్యంలో అమెరికా-ఇరాన్ సంబంధాలు, తాజా పరిస్థితిపై ప్రముఖ పాత్రికేయుడు, ఉద్యమకారుడు, అధ్యాపకుడు డేనియెల్ ఫాల్కోన్ ఇటీవల ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ న్యాయశాస్త్ర ప్రొఫెసర్ రిచర్డ్ ఫాక్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ. అమెరికాలోని ప్రముఖ అభ్యుదయవాద పత్రిక 'జాకోబిన్' ఈ ఇంటర్వ్యూను ప్రచురించింది.

**ఇరాన్‌పై దాడి చేసే అవకాశాలు ఉన్నాయా?**

అమెరికా-ఇరాన్ సంబంధాలపై ఆందోళన చెందాల్సింది ఎంతో ఉన్నది. ఇజ్రాయెల్, సౌదీ అరేబియా దేశాలతో ఉన్న ప్రత్యేక సంబంధాల మూలంగా కొన్ని దశాబ్దాలుగా పశ్చిమాసియాలో అమెరికా విధానం పక్కదోవ పట్టింది. ఈ తప్పుడు విధానాలు ట్రంప్ హయాంలో మరింత ప్రమాదకరంగా మారాయి. ఆంక్షల ద్వారా ఇరాన్‌లో అస్థిరత్వం సృష్టించి అక్కడి పాలక వ్యవస్థను కూల్చివేయాలనేది అమెరికా ఎత్తుగడ. పశ్చిమాసియాలో ఇరాన్ ప్రాబల్యాన్ని అరికట్టాలని కూడా ఇజ్రాయెల్, సౌదీ అరేబియా భావిస్తున్నాయి. అయితే యుద్ధం జరుగకూడదనే ఆశాభావం కూడా ఉన్నది. ఈ ఘర్షణ పూరిత పరిస్థితులు ఎటువంటి మలుపు తీసుకుంటాయో తెలువదు.

**ట్రంప్ శిబిరంలో అతివాదులుగా పేరున్న విదేశాంగమంత్రి మైక్ పాంపియో, జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ పాత్ర ఎట్లా ఉన్నది. వీరు ట్రంప్‌ను యుద్ధం వైపుగా నడిపిస్తున్నారా?**

ఇరాన్ ఎదురుతిరుగాలె లేదా లొంగిపోవాలె అని పాంపియో, బోల్టన్ పట్టుదలగా ఉన్నారు. దౌత్య చర్చలు చేపట్టకూడదని బోల్టన్ భావిస్తున్నారు. విదేశాంగ నిపుణుల మాట ట్రంప్ ఎంతవరకు వింటారనేది చెప్పడం కష్టం. సాధారణంగా ఆయన ఏది అనుకుంటే అదే చేస్తారు. జరుగవలిసిందేదో జరుగుతుంది. పాంపియో మత దృక్పథంతో ఇస్లాం మతరాజ్యమైన ఇరాన్‌పై వ్యతిరేకత కలిగి ఉన్నారు. రాజ్యాంగబద్ధంగా



డేనియెల్ ఫాల్కోన్

> ఎన్నికలలో గెలువడానికి ట్రంప్ అవసరమైతే ఇరాన్ బూచీని ఉపయోగించుకుంటారు. అయితే ట్రంప్ ఎత్తుగడ వల్ల ప్రతికూల ఫలితాలు కూడా రావచ్చు. ఎందుకంటే ఇరాక్‌పై దాడి జ్ఞాపకాలున్నాయి. బుష్ 2003లో ఇరాక్‌పై దాడిచేసి తమ పథకం నెరవేరిందని చెప్పుకున్నారు. కానీ ఇరాక్‌లో ప్రతిఘటన వల్ల దాడి విఫలమైందని తెలిసిపోయింది. ఈ పరిణామం ఐఎస్ఐఎస్ అవతరణకు దారితీసింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఒక దేశాన్ని సైనికంగా గెలువలేమనే విషయాన్ని అమెరికా నాయకులు తెలుసుకోలేక వియెత్నాంపై దాడికి దిగారు.

ఎన్నికలు జరుపుకుంటున్న ఇస్లామిక్ దేశాన్ని కూలదోయాలనే పట్టుదల బోల్టన్‌లో మాదిరిగానే పాంపియోలో ఉన్నది. ఇరాన్‌లో ఉన్నది ఆదర్శ పాలనేమీ కాదు. కానీ సౌదీ అరేబియా కుటుంబపాలన, ఈజిప్టులో ఎన్నికైన ప్రభుత్వాన్ని సైనిక కుట్రద్వారా అధికారంలోకి వచ్చిన నిరంకుశ ప్రభుత్వంతో పోలిస్తే ఇరాన్ పాలన మేలైనదే.

**ఇరాన్‌తో యుద్ధ పరిస్థితుల పట్ల మీడియా పాత్ర ఎట్లా ఉన్నది?**

ఎప్పుడు యుద్ధ పరిస్థితులు ఏర్పడినా ప్రధాన స్రవంతి మీడియా అమెరికా రక్షణశాఖ, పారిశ్రామికవర్గాల కనుసైగలకు అనుగుణంగా వ్యవహరిస్తాయి. అమెరికా అధికారిక విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తాయి. యుద్ధ వ్యతిరేక అభిప్రాయాలకు స్థానం ఉండదు. శత్రుదేశం (ఇప్పుడు ఇరాన్) అభిప్రాయాలకు కూడా చోటుండదు. ఇరాన్‌పై అమెరికా దాడి చేసినప్పుడు, అందుకు మద్దతుగా పక్కదారి పట్టించే తప్పుడు కథనాలనే మీడియా ప్రసారం చేసింది. పత్రికలు, టీవీ చానెల్స్ ప్రభుత్వ విభాగం మాదిరిగా వ్యవహరించాయి. మాజీ సైనిక, గూఢచార అధికారులు, ప్రభుత్వ అధికార ప్రతినిధులు చెప్పిన కథనాలనే ప్రసారం చేశాయి. యుద్ధం లేదా శాంతికాలంలో అధికార దుర్వినియోగం జరుగకుండా నిరోధకంగా పనిచేయవలసిన మీడియా అవసరం ఉన్నది. కానీ ఇప్పుడు మీడియా ప్రభుత్వ ప్రచారాలకు వేదికగా మారింది.

**ట్రంప్ మాత్రమే కాకుండా అమెరికాలోని ఇతర నాయకులు కూడా ఇరాన్‌ను వ్యతిరేకిస్తుంటారు కదా?**

1979లో అమెరికా దౌత్య సిబ్బందిని నిర్బంధించడం ద్వారా ఇరాన్ అమెరికాను అవమానించింది. ఇజ్రాయెల్ వ్యతిరేకతను ఇరాన్ ప్రదర్శిస్తూ ఉంటుంది. అమెరికా ప్రపంచంలోనే బలమైన రాజ్యం. జియానిజం ఇజ్రాయెల్ రాజ్యానికి సైద్ధాంతిక పునాది. ఈ రెండు కారణాల వల్ల ఇరాన్‌పై అమెరికాలో వ్యతిరేకత ఉన్నది. ఇరాన్ షా ప్రభుత్వాన్ని కూలదోసి ఇస్లామిక్ రిపబ్లిక్ ఏర్పడిన నాటినుంచి రెండు దేశాల మధ్య వైషమ్యం నెలకొన్నది. అమెరికాలోని రాజకీయపక్షాలకు ఇరాన్‌పై వ్యతిరేకత ఉన్నది. ఇక ఇరాన్‌లోనూ అమెరికా వ్యతిరేకత ఉన్నది. 1953లో ఇరాన్‌లో షా ప్రభుత్వాన్ని పునరుద్ధరించే కుట్రలో సీఐఏ పాత్ర ఉన్నది. ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవోద్యమం ద్వారా ఇస్లామిక్ నాయకత్వం అధికారంలోకి రావడాన్ని అమెరికా వ్యతిరేకించింది. అమెరికా ఇజ్రాయెల్ అణ్వాయుధాలు సమకూర్చుకోవడానికి తోడ్పడుతూ ఇరాన్ విషయంలో వ్యతిరేకించడాన్ని అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ కారణాల వల్ల ఇరాన్‌లో అమెరికా వ్యతిరేకత ఉన్నది.

**ఇరాన్‌తో ఘర్షణలో ఇజ్రాయెల్ పాత్ర ఎంత?**

2014లో ఒబామా ప్రభుత్వం ఇరాన్‌తో అణు కార్యక్రమ నియంత్రణ ఒప్పందం చేసుకోకుండా ఇజ్రాయెల్ తీవ

# యాదాద్రిలో ఉప పీఠాలు అమర్చే పనులు ప్రారంభం

**యాదాద్రి భువనగిరి జిల్లాప్రతినిధి, నమస్తే తెలంగాణ:** యాదాద్రిలోని గర్భాలయ ముందుభాగానికి ఆలయాకృతిని తీసుకువచ్చే పనులను స్థపతులు సుందరరాజన్, ఆనందాచార్యుల వేలు, ఉపస్థపతులు ప్రత్యేక పూజలు చేసి శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఆలయ ప్రధానగర్భాలయ ద్వారానికి ఇరుపక్కలా అమర్చే ఉప పీఠాలను కృష్ణశిలలతో తయారు చేయించారు. ముఖ మండపం, శ్రీవారి గర్భాలయానికి ప్రత్యేకశోభ తీసుకొచ్చేందుకు స్థపతులు శ్రమిస్తున్నారు. సీఎం కేసీఆర్ సూచనల మేరకు కృష్ణశిలలతో శిల్పులు ఆరు నెలలుగా కష్టపడి ఉప పీఠాలను రూపొందించారు. గర్భాలయ ప్రధాన ద్వారానికి పక్కన నిర్మాణం చేసిన కాంక్రీట్ నిర్మాణాలపై ఉపపీఠములు, అధిష్ఠానం, స్తంభవర్గం, ప్రస్తరం అమర్చడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

**నేడు గర్భాలయ ప్రధాన ద్వారం తలుపుల బిగింపు**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ప్రధాన గర్భాలయానికి ద్వారాన్ని కృష్ణశిలలతో 17 X 10 వెడల్పుతో తయారు చేశారు. రెండు కడపలు, రెండు చౌకోట్లు కూడా కృష్ణశిలలతో తయారు చేసి ఇప్పటికే అమర్చారు. దీనికి టేకు తలుపులను తయారు చేయించారు. తలుపులను బిగించే పనులను ఆదివారం వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు ప్రారంభిస్తారని ఈవో గీత తెలిపారు.

గర్భాలయ ద్వారానికి ఇరుపక్కలా ఉప పీఠాలను అమర్చేందుకు పూజలు చేస్తున్న స్థపతులు

# ప్రేమజంట ఆత్మహత్యాయత్నం

- ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకొని ప్రియుడు
- పోలీస్ స్టేషన్ భవనం పైనుంచి దూకి ప్రియురాలు..
- నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ములో ఘటన

**నేరేడుగొమ్ము:** ప్రేమ పెండ్లికి పెద్దలు అంగీకరించక పోవడంతో నెల రోజుల క్రితం ఇంటినుంచి పారిపోయి హైదరాబాద్‌లో సహజీవనం చేస్తున్న ప్రేమ జంట శనివారం పోలీస్ స్టేషన్‌కు చేరింది. బాలిక మైనర్ కావడంతో ప్రేమ పెండ్లి చేయడానికి పోలీసులు నిరాకరించడంతో ప్రియు డు స్టేషన్ పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పట్టుకోగా.. ప్రియురాలు స్టేషన్ భవనం పైనుంచి కిందకు దూకింది. గాయాలపాలైన వీరిని పోలీసులు దవాఖానలకు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా.. నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం బచ్చాపురానికి చెందిన బాలిక(17) గతంలో తన కుటుంబ సభ్యులతో కలిసి కూలి పనులకు వెళ్లేది. ఈ క్రమంలో చంపాపేటకు చెందిన సతీష్‌కుమార్(25)తో ప్రేమలో పడింది. వీరి పెండ్లికి పెద్దలు అంగీకరించలేదు. గత నెల ఇంట్లో నుంచి పారిపోయి హైదరాబాద్‌లోని బొల్లారంలో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని సహజీవనం చేస్తున్నారు. నెల రోజులుగా బాలిక ఆచూకీ లభించకపోవడంతో బాలిక బంధువులు నేరేడుగొమ్ము పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు శనివారం ప్రేమ జంటను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ కోసం పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. బాలిక మైనర్ కావడంతో వివాహం చేయలేమని తేల్చిచెప్పారు. మనస్తాపానికి గురైన సతీష్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకోవడంతో విద్యుతాఘాతానికిగురై గాయాల పాలయ్యాడు. ఆందోళనకు గురైన మైనర్ బాలిక పోలీస్ స్టేషన్ భవనం పైకి చేరుకొని కిందకు దూకింది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. గాయపడిన బాలిక దేవరకొండలోని సాయి సంజీవని హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా సతీష్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. వీరికి ప్రాణాపాయం ఏమీలేదని చికిత్స పొందుతున్నట్టు ఎస్సై పరమేశ్ తెలిపారు.



# పండుగలా సభ్యత్వ నమోదు

## ఉత్సాహంగా సభ్యత్వాలు తీసుకుంటున్న కార్యకర్తలు

## పాల్గొన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

జనగామ జిల్లా దేవరుప్పలలో టీఆర్ఎస్ మొదటి సభ్యత్వాన్ని ఉద్యమకారుడు జలేందర్‌రెడ్డికి అందజేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

కరీంనగర్‌లో కార్పొరేటర్ సునీల్‌రావుకు పార్టీ సభ్యత్వం అందజేస్తున్న మంత్రి ఈటల రాజేందర్. చిత్రంలో ఎమ్మెల్యే గంగుల, ఎమ్మెల్సీ నారదాసు తదితరులు

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** టీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగుతున్నది. శనివారం ఆయా జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. నియోజకవర్గాల్లో పార్టీ సమావేశాలు నిర్వహించి నాయకులు, కార్యకర్తలకు సభ్యత్వాలు అందజేస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని సభ్యత్వాలను అందజేస్తూ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సాయిమణికంఠ కల్యాణ మండపంలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులకు పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. కరీంనగర్‌లోని పద్మనాయక కల్యాణ మండపంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన టీఆర్ఎస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. పార్టీ అందించే ప్రమాదవశాత్తు బీమా పథకం వర్తించాలంటే తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో సభ్యత్వాన్ని తీసుకోవాలని చెప్పారు. అతి చిన్న రాష్ట్రంలో 50 లక్షల పార్టీ సభ్యత్వం ఉన్న ఏకైక పార్టీ టీఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్‌హుస్సేన్, మేయర్ రవీందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ధర్మపురి నియోజకవర్గ టీఆర్ఎస్ సమావేశంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ.. అంకిత భావంతో పనిచేసే ప్రతీ కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. హోంశాఖ మంత్రి మహమూద్ అలీ శనివారం హైదరాబాద్‌లో టీఆర్ఎస్ నాయకులు రషీద్ షరీఫ్, మహ్మద్ సలాలుద్దీన్‌కు టీఆర్ఎస్ సభ్యత్వాన్ని అందజేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా పార్టీ సభ్యత్వాన్ని తీసుకుంటున్న సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని

**పాలకుర్తి సెగ్మెంట్ పరిధిలో..**

జనగామ జిల్లా పాలకుర్తి సెగ్మెంట్‌లోని దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల, పెద్దవంగర, తొర్రూరు మండలాల్లో నిర్వహించిన టీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. సభ్యత్వ నమోదులో పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలుపాలని ఎర్రబెల్లి శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు, నియోజకవర్గ ఇంచార్జి జన్ను జఖర్యా పాల్గొన్నారు. కాగా వికారాబాద్ జిల్లా పరిగిలోని నాయకోటివాడలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మెదక్‌లో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సీహెచ్ మదన్‌రెడ్డి, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, రాష్ట్ర సంగీత, నాటక రంగ చైర్మన్ శివకుమార్, జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంతోపాటు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్‌పల్లి, కోరుట్లలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

కరీంనగర్‌లో నిర్వహించిన ధర్మపురి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో టీఆర్ఎస్ సభ్యత్వాలను అందజేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

మెదక్‌లో సభ్యత్వాన్ని అందజేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డికి సభ్యత్వం అందజేస్తున్న ఎంపీ బడుగుల. చిత్రంలో ఎమ్మెల్యే చిరుమర్తి

వికారాబాద్ జిల్లా పరిగిలో పార్టీ సభ్యత్వం అందజేస్తున్న చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

# రాష్ట్రంలో నేరాలు తగ్గాయి

- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

**బిచ్కుంద:** రాష్ట్రంలో నేరాలు తగ్గాయని, శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా బిచ్కుందలో పోలీస్‌సర్కిల్ కార్యాలయాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో పోలీస్ శాఖలో అనేక మార్పులు వచ్చాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాష్ట్ర పోలీసులు దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, ఎస్పీ శ్వేతారెడ్డి, బిచ్కుంద సీఐ నవీన్ కుమార్ ఉన్నారు.

కామారెడ్డి జిల్లా బిచ్కుందలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

# టూరిజం ప్రాజెక్టుగా మయూరీ పార్కు

## కాన్ఫరెన్స్ హాలు ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ:** మయూరీ ఎకో పార్క్‌ను దేశంలోనే ప్రతిష్ఠాత్మక టూరిజం ప్రాజెక్టుగా రూపొందిస్తున్నట్టు పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ అప్పన్నపల్లి శివారులోని మయూరీ ఎకో పార్క్‌లో నిర్మించిన కాన్ఫరెన్స్ హాలును శనివారం ఆయన కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మయూరీ పార్కుకు ఇప్పటికే రాష్ట్రం నలుమూలల నుంచి సందర్శకుల తాకిడి పెరిగిందన్నారు. రెయిన్ ఎకో పార్కును, గార్డెనింగ్, ట్రెక్కింగ్ హట్స్, కృత్రిమ జలపాతాలు, టూరిజం అట్రాక్షన్స్‌ను పార్కులో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం ఆయన జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేశారు. ఆయా కార్యక్రమా ల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్ పాల్గొన్నారు.

మయూరీ పార్కులో నిర్మించిన కాన్ఫరెన్స్ హాలును ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వరంగల్‌లో జరిగిన అమానవీయ ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్ శనివారం హోంమంత్రి మహమూద్ అలీని హైదరాబాద్‌లో కలిశారు. తొమ్మిది నెలల చిన్నారిపై అఘాయిత్యం.. ఆపై హత్య జరిగిన ఘటనకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులతో కలిసి వచ్చారు. ఈ కేసులో తగిన న్యాయం చేయాలని కోరారు.
- హైదరాబాద్, నమస్తే తెలంగాణ

## సచివాలయ, అసెంబ్లీ భవన నిర్మాణాలపై

# విమర్శలు తగదు

## విపక్షాల తీరుపై మంత్రి కొప్పుల మండిపాటు

కరీంనగర్‌లో గిరిజన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

**కరీంనగర్ కార్పొరేషన్, నమస్తే తెలంగాణ:** ప్రభుత్వం కొత్తగా నిర్మించనున్న సచివాలయం, అసెంబ్లీ భవనాలపై విపక్షాలు విమర్శలు చేయడం దుర్మార్గమని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రూ.1.10 కోట్లతో చేపట్టనున్న గిరిజన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న సచివాలయంలో ఏ ప్రభుత్వ ఉన్నతాధికారి కార్యాలయం ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఏడాదికిపైగా సమయం పడుతుందన్నారు. ప్రభుత్వ శాఖ ఉన్నతాధికారులు ఓ చోట, మంత్రులు మరోచోట, ఇతర సిబ్బంది ఇంకో చోట ఇలా అస్తవ్యస్తంగా ఉన్నదన్నారు. అభివృద్ధిని అడ్డుకునేలా విపక్షాలు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలని వారికి సూచించారు.



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలం రామలింగంపల్లిలో సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

# కాళేశ్వరంతో సస్యశ్యామలం

## విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

**యాదాద్రిభువనగిరి జిల్లా ప్రతినిధి, నమస్తేతెలంగాణ:** పొరుగు రాష్ట్రాలతో స్నేహ సంబంధాలతో నీళ్లు సాధించిన ఘనత సీఎం కేసీఆర్‌కే సాధ్యమైందని మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలం రామలింగంపల్లిలో ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డితో కలిసి రూ.1.20 కోట్ల వ్యయంతో ని ర్మించిన సబ్‌స్టేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన దార్శనికుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. 'మల్లన్నసాగర్'తో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలు సస్యశ్యామలం కానున్నాయన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ అనితారామచంద్రన్ టీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కేసీఆర్ ఆశీస్సులతోనే నారాయణపేట మండలం

## సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

**దేవరకొండ, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోనే ప్రప్రథమంగా నల్లగొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో గడపగడపకు మిషన్ భగీరథ నీళ్లొచ్చాయి. కోదండాపురం వాటర్ ప్లాంట్ నుంచి చిల్కమర్రి.. బాలాజీనగర్ ప్లాంట్ల మీదుగా 333 మీటర్ల ఎత్తులో ఉన్న ఖిల్లాగుట్టపై నుంచి దేవరకొండ పట్టణ ప్రజలకు కృష్ణాజలాలు అందాయి. ప్రతిరోజు ఏడు లక్షల లీటర్ల నీటిని పట్టణ ప్రజలకు అందించేలా అధికారులు ఏర్పాట్లుచేశారు. ఈ పథకాన్ని శనివారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రారంభించారు. స్థానిక బంజారభవన్ వద్ద ఉన్న వాటర్‌ట్యాంక్ నుంచి ఎమ్మెల్యే లాంఛనంగా నీటిని విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తలపెట్టిన మిషన్ భగీరథతో దశాబ్దాల నాటి నీటి కష్టాలకు చరమగీతం పాడినట్లైందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వడ్డ్య దేవేందర్, మేఘా కన్‌స్ట్రక్షన్స్ చీఫ్ జనరల్ సెక్రటరీ కల్యాణ్ శ్రీనివాస్, ప్రజారోగ్యశాఖ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రాములు, మేనేజర్ బాలాజీ, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పాల్గొన్నారు.

ఎర్రమంజిల్ పీవీఆర్‌లో మల్లేశం సినిమా వీక్షించేందుకు వచ్చిన శాట్రా కంపెనీ ఉద్యోగులు

# చేనేతకు చేయూతగా..

- ఉద్యోగులకు 'మల్లేశం' సినిమా చూపించిన 'శాట్రా' కంపెనీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** అందరిచే ప్రశంసలు అందుకొంటున్న 'మల్లేశం' సినిమాకు ప్రజాదరణ పెరుగుతున్నది. కార్పొరేట్ సంస్థలు, కంపెనీల్లోనూ మల్లేశం సినిమాను తిలకించడం ద్వారా చేనేతకు అండగా ఉండాలనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. బేగంపేట కేంద్రంగా నడిచే శాట్రా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ శనివారం తమ ఉద్యోగులకు ఎర్రమంజిల్ పీవీఆర్‌లో 'మల్లేశం' సినిమాను చూపించింది. వస్త్రాలు నేయడానికి నేతన్నలు పడుతున్న కష్టం, నైపుణ్యం ఉద్యోగులకు అర్థమవుతుందని శాట్రా కంపెనీ ఎండీ వెంకటరాజగోపాల్ మల్లెల తెలిపారు. ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు తమ కంపెనీలో పనిచేసే ఉద్యోగులు ప్రతి శుక్రవారం చేనేత వస్త్రాలను ధరించేలా శాట్రా ప్రోత్సహించింది. ఎండీతోపాటు డైరెక్టర్లు, జీఎం తదితరులు సినిమాను వీక్షించారు.

# ఇంజినీరింగ్ ఫీజులపై కసరత్తు

- తాత్కాలిక నిర్ణయానికి అంగీకరించిన ప్రైవేటు కాలేజీలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో రానున్న మూడేండ్లకు ట్యూషన్ ఫీజులను నిర్ణయించే అంశంపై టీఏఎఫ్‌ఆర్సీ చైర్మన్ జస్టిస్ స్వరూప్‌రెడ్డి చర్యలు మొదలుపెట్టారు. శనివారం ప్రైవేటు ఇంజినీరింగ్, ఇతర వృత్తివిద్యా కాలేజీల యాజమాన్యాలతో ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్యభవన్‌లో సమావేశమయ్యారు. ఇందులో విద్యాశాఖ కార్యదర్శి బీ జనార్దన్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు. కాలేజీలవారీగా ఆడిట్ నివేదికలను పరిశీలించి, సహేతుకంగా ఉంటేనే ట్యూషన్ ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకోనున్నారు. ఎంసెట్ కౌన్సెలింగ్ దృష్ట్యా తాత్కాలికంగా ఫీజులు పెంచాలని నిర్ణయించారు. రూ.50 వే లవరకు ఫీజు పెంచాలని ప్రతిపాదనలు పంపిన కాలేజీల్లో 20 శాతం, రూ.50 వేలకుపైన ఫీజు ఉండాలని ప్రతిపాదనలుచేసిన కాలేజీల్లో 15 శాతం చొప్పున పెంచడానికి ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నట్టు స్వరూప్‌రెడ్డి తెలిపారు. ట్యూషన్ ఫీజులు పెంచే నిర్ణయాన్ని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు స్వాగతిస్తున్నాయి. కాలేజీల యాజమాన్యాల్లో 92 శాతం వరకు అంగీకారం తెలుపాయని తెలంగాణ ప్రైవేటు ఇంజినీరింగ్, వృత్తివిద్యా కాలేజీ యాజమాన్యాల సంఘం అధ్యక్షుడు గౌతంరావు, ప్రధాన కార్యదర్శి సునీల్‌రావు చెప్పారు.

**తెలంగాణ ప్రభుత్వము**
**పంచాయతీ రాజ్ శాఖ, ఖమ్మం**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

NIT నం. 37,39,41,42/2018-19, తేది: 07-02-2019, 45/2018-19, తేది: 14-02-2019 & 50/2018-19, తేది: 21-02-2019 PIU ఖమ్మంలో ప్రైమరీ స్కూల్ వద్ద డైనింగ్ హాల్ నిర్మాణం ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణం, GHS వద్ద టాయిలెట్స్ నిర్మాణం, సైడ్ డ్రెయిన్ నిర్మాణం పనులు మొదలగునవి చేపట్టుటకు దిగువ సంతకందారుచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. మొత్తం ECV: రూ. 19.00 లక్షలు, టెండరుదార్లు టెండరు షెడ్యూళ్ళను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in నుండి 26-06-2019 నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఆఖరి తేది, సమయం: 03-07-2019, మ. 3 గంటలకు. తదుపరి వివరాలకు www.tender.telangana.gov.in

సం/- జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్, PIU ఖమ్మం

DIPR R.O.No. 492 DP/CL/Advt/1/2019-20 తేది: 29-06-2019

**తెలంగాణ ప్రభుత్వం**
**ప్రజారోగ్య మరియు మునిసిపల్ ఇంజినీరింగ్ శాఖ**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

NIT No. 10,17,20&11/TUFIDC/Unit-II/HSNB,HZNR/CC రోడ్స్, డ్రెయిన్స్, గ్రేవ్‌యార్డ్స్/2019-20 తేది: 27.06.2019. హుస్నాబాద్ మరియు హుజూర్ నగర్ మునిసిపాలిటీలలో సిసి రోడ్లు, కాలువల నిర్మాణం, స్మశాన వాటికల అభివృద్ధి మొ॥ పనులు (04) చేపట్టుటకు దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుచున్నవి. మొత్తం అంచనా విలువ: రూ. 3,93,14,302/- బిడ్ దాఖలు ముగింపు తేది: 05.07.2019 (NIT No. 10,17&20 కోసం) బిడ్ దాఖలు ముగింపు తేది: 15.07.2019 (NIT No. 11 కోసం) ఫోన్ నం. 9849905730. తదుపరి వివరాలకు **www.eprocurement.telangana.gov.in** ను చూడండి.

సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ (PH), TUFIDC, యూనిట్-II (FAC)

DIPR RO. No. 482-DP/CL/Advt/1/2019-20, Dt: 29/06/2019

**తెలంగాణ ప్రభుత్వము**
**మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ**
**ఫోన్ నెం. 040-23733848, ఇమెయిల్ ఐడి: tgwdcw@gmail.com**
**ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలన్నింటి ద్వారా అంతర్గత ఫిర్యాదుల కమిటీ యొక్క నమోదు కొరకు ప్రకటన**

ఉద్యోగంచేసే ప్రదేశం వద్ద మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కారం) చట్టం, 2013, సదరు చట్టం యొక్క సెక్షన్ (4), ఉద్యోగంచేసే ప్రదేశం వద్ద లైంగిక వేధింపుల ఫిర్యాదుల కమిటీల పరిష్కారం కొరకు 10 మంది లేదా అంతకుమించిన ఉద్యోగులతో కూడిన అంతర్గత ఫిర్యాదులు కమిటీని (ICC) ఏర్పాటు చేయ్యాలని ప్రభుత్వం/ప్రభుత్వేతర సంస్థలు/కంపెనీలన్నింటిని నిర్దేశిస్తోంది. మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వంవారు అంతర్గత ఫిర్యాదులు కమిటీ (ICC)ని నమోదు చేసుకొనుటకు ఒక వెబ్‌పోర్టల్ "http://tshebox.tgwdcw.in"ను ప్రారంభించడం జరిగింది. T-she బాక్స్ వెబ్‌సైట్ ద్వారా కంపెనీ యొక్క HR ద్వారా (ICC)ల వివరాలు నమోదు చేసుకోవాలి. తేది: 15-07-2019న లేదా ఆలోగా అన్ని (ICC) లు నమోదు ప్రక్రియని పూర్తి చేయాలి. సదరు నమోదు ప్రక్రియని పూర్తిచేసుకొనుటలో విఫలమైనచో సదరు ఎగవేదారుకు రూ. 50,000/- ల మొత్తం జరిమానా విధించడం జరుగుతుంది.

DIPR R.O.No. 208 PP/CL/Advt/1/2019-20 తేది: 29-06-2019 సం/- విజయేందిరా బోయి, డైరెక్టర్

**తెలంగాణ ప్రభుత్వము**
**నీటి వనరుల - అభివృద్ధి ప్రణాళిక**
**భూమి కొనుగోలు**
**పాలు-4 ప్రాథమిక నోటిఫికేషన్**

భూసేకరణ చట్టంలోని సెక్షన్-4 పారదర్శకత మరియు హామీలపై పరిహారాన్ని చెల్లించే చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ (19) సబ్ రూల్ (1) అనుసరించి

సబ్-కలెక్టర్, భువనగిరి వారి నెంబర్ L/242/2018 తేదీ: 16.06.2019
తుర్కపల్లి, భువనగిరి కొనుగోలు ఫైల్ నెంబర్ A/306/2017 తేదీ: 17.06.2019
తుర్కపల్లి నోటీస్ నెం. D3/33/2019 తేదీ: 18.06.2019

తెలంగాణ ప్రభుత్వం / తుర్కపల్లి, భువనగిరి కొనుగోలు అధికారుపారం భువనగిరి కొనుగోలు తుర్కపల్లి, మహబూబ్‌నగర్ మండలంలో రామారావుపల్లి గ్రామములో గల సర్వేనెం. 80.15 1/2 గుంటలు ఈ దిగువ చూపిన భూమి ప్రైవేట్ ప్రయోజనార్థం బదులు జి.వి.కె.ఇ.ఎం.ఆర్ - భువనగిరి బైపాస్ హైవే, మహబూబ్‌నగర్ నుండి హైదరాబాద్ నుండి భువనగిరి బైపాస్ హైవే వరకు కొత్త రైల్వే మార్గం నిర్మించడం నిమిత్తం అవసరమైనందున భావించబడుతుంది భూసేకరణలో సమర్పించిన పరిహారం మరియు పారదర్శకత మరియు పారదర్శక ప్రదానాలు ప్రయోజనాలు చట్టం-2013 (సెం. 30/2013) లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయబడ్డది.

మహబూబ్‌నగర్ మండలంలో రామారావుపల్లి గ్రామములోని క్రింద పెర్కొన్న లో పొందుపరిచిన జి.వి.కె.ఇ.ఎం.ఆర్ - భువనగిరి బైపాస్ హైవే వారికి మహబూబ్‌నగర్ నుండి భువనగిరి నుండి హైదరాబాద్ వరకు కొత్త రైల్వే మార్గం నిర్మించడం నిమిత్తం భూసేకరణ రాష్ట్రా సేకరించుటకు క్రియాత్మక తుర్కపల్లి, భువనగిరి కొనుగోలు సబ్-కలెక్టర్, భువనగిరి గారిని భూసేకరణ అధికారిగా నియమించినారు.

కావున ఈ ప్రాంతపై క్రింద భువనగిరి కొనుగోలు తుర్కపల్లి, మహబూబ్‌నగర్ మండలంలో నమోదుచేసుకొని గ్రామములో భూమి సర్వేనెం. 80.15 1/2 గుంటలు భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయబడ్డది.

పెర్కొన్న

గ్రామము : రామారావుపల్లి మండలం : మహబూబ్‌నగర్ జిల్లా : భువనగిరి కొనుగోలు

| క్రమ సంఖ్య | సర్వే నెం. | సబ్ డివిజన్ నెం. | హిస్సా నెం. | అవార్డులో పేర్కొన్న మరియు విస్తీర్ణం పట్టా భూమి విస్తీర్ణం : హెక్టారులు | అసైన్డ్ భూమి విస్తీర్ణం : హెక్టారులు | పాత్రలు పట్టా పాస్ బుక్ కలిగి ఉన్నవారు | అనుభవదారు | కౌలుదారు | పట్టా పాస్ బుక్ కలిగి ఉన్నవారు మరియు అనుభవదారు | పట్టా పాస్ బుక్ కలిగి ఉన్నవారు మరియు కౌలుదారు | అనుభవదారు మరియు కౌలుదారు | పట్టా పాస్ బుక్ కలిగి ఉన్నవారు అనుభవదారు మరియు కౌలుదారు | ప్రభుత్వ భూమి | పట్టా పాస్ బుక్ కలిగి ఉన్నవారు | అనుభవదారు | కౌలుదారు | పట్టా పాస్ బుక్ కలిగి ఉన్నవారు మరియు అనుభవదారు | పట్టా పాస్ బుక్ కలిగి ఉన్నవారు మరియు కౌలుదారు | అనుభవదారు మరియు కౌలుదారు | పట్టా పాస్ బుక్ కలిగి ఉన్నవారు అనుభవదారు మరియు కౌలుదారు | ప్రభుత్వ భూమి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | | | | | | | | |
| 1 | 223/2 | 333 | 1 | పూర్తిగా | 0.01 | రాజు సూర్యనారాయణ రావు తండ్రి పిల్లనారాయణరావు : ఓపి | వెంకట్రాం నాగేశ్వర రావు తండ్రి నాగారావు : ఓపి | 853 | 326 | 325 | 853 | 853 | 853 | | | | | | | | |
| 2 | 223/2 | 333 | 1 | పూర్తిగా | 0.02 | రాజు సూర్యనారాయణ రావు తండ్రి పిల్లనారాయణరావు : ఓపి | వెంకట్రాం పైడయ్య భర్త తిరుపతయ్య : ఓపి | 853 | 326 | 325 | 853 | 853 | 853 | | | | | | | | |
| 3 | 223/2 | 333 | 1 | పూర్తిగా | 0.08 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | వెంకట్రాం పల్లి భర్త సుబ్బారావు : ఓపి | 853 | 326 | 325 | 853 | 853 | 853 | | | | | | | | |
| 4 | 223/2 | 333 | 1 | పూర్తిగా | 0.18 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | వెంకట్రాం నాగేశ్వర రావు తండ్రి రాగారావు : ఓపి | 853 | 326 | 325 | 853 | 853 | 853 | | | | | | | | |
| 5 | 223/2 | 333 | 1 | పూర్తిగా | 0.10 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | వెంకట్రాం పైడయ్య భర్త తిరుపతయ్య : ఓపి | 853 | 326 | 325 | 853 | 853 | 853 | | | | | | | | |
| 6 | 223/2 | 333 | 1 | పూర్తిగా | 1.22 | శ్రీ సంతాన వేణు గోపాల స్వామి దేవస్థానం : - | శ్రీ సంతాన వేణు గోపాల స్వామి దేవస్థానం : - | 853 | 351 | 350 | 853 | 853 | 853 | | | | | | | | |
| 7 | 351/2 | 351 | 1 | పూర్తిగా | 0.29 | శ్రీ సంతాన వేణు గోపాల స్వామి దేవస్థానం : - | శ్రీ సంతాన వేణు గోపాల స్వామి దేవస్థానం : - | 853 | 351 | 352 | 853 | 853 | 853 | | | | | | | | |
| 8 | 357/2 | 350 | 1 | పూర్తిగా | 0.10 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | వేముల్ల పల్లి భర్త అప్పయ్య రెడ్డి : ఓపి | 852 | 353 | 350 | 357 | 853 | 853 | | | | | | | | |
| 9 | 357/2 | 356/1 | 1 | పూర్తిగా | 0.12 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | వేతబోయిన వెంకటయ్య భర్త జాంకి : ఓపి | 852 | 353 | 356 | 357 | 853 | 853 | | | | | | | | |
| 10 | 356/2 | 356 | 1 | పూర్తిగా | 0.11 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | సూరం నర్సిరెడ్డి భర్త వెంకటరెడ్డి : ఓపి | 341 | 353 | 356 | 357 | 853 | 853 | | | | | | | | |
| 11 | 356/2 | 356 | 1 | పూర్తిగా | 0.17 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | బండి రేణుక భర్త వెంకట రాజు : ఓపి | 341 | 353 | 356 | 357 | 853 | 853 | | | | | | | | |
| 12 | 361/2 | 356/2 | 1 | పూర్తిగా | 0.09 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | బండి రేణుక భర్త వెంకట రాజు : ఓపి | 342 | 354 | 356 | 357 | 853 | 853 | | | | | | | | |
| 13 | 361/2 | 356/2 | 1 | పూర్తిగా | 0.08 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | వేతబోయిన వెంకటయ్య భర్త జాంకి : ఓపి | 342 | 354 | 361 | 357 | 853 | 853 | | | | | | | | |
| 14 | 361/2 | 361 | 1 | పూర్తిగా | 0.04 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | రాపెల్ల లింగయ్య తండ్రి మల్లారు : ఓపి | 342 | 354 | 361 | 357 | 853 | 853 | | | | | | | | |
| 15 | 361/2 | 356/2 | 1 | పూర్తిగా | 0.02 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | వేతబోయిన వెంకటయ్య భర్త జాంకి : ఓపి | 342 | 354 | 361 | 357 | 853 | 853 | | | | | | | | |
| 16 | 361/2 | 362 | 1 | పూర్తిగా | 0.05 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | రాపెల్ల లింగయ్య తండ్రి మల్లారు : ఓపి | 342 | 354 | 361 | 362 | 853 | 853 | | | | | | | | |
| 17 | 361/2 | 362 | 1 | పూర్తిగా | 0.02 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | రేళ్ళ జాంగిర్ తండ్రి వెంకటయ్య : ఓపి | 342 | 354 | 361 | 362 | 853 | 853 | | | | | | | | |
| 18 | 361/2 | 361/1 | 1 | పూర్తిగా | 0.11 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | రేళ్ళ వెంకటేశ్వర్లు తండ్రి పాపయ్య : ఓపి | 342 | 354 | 361 | 362 | 853 | 853 | | | | | | | | |
| 19 | 361/2 | 361/1 | 1 | పూర్తిగా | 0.18 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | రేళ్ళ పాపయ్య సర్వయ్య తండ్రి పాపయ్య : ఓపి | 342 | 354 | 361 | 362 | 853 | 853 | | | | | | | | |
| 20 | 361/2 | 361/1 | 1 | పూర్తిగా | 0.07 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | రేళ్ళ పాపయ్య తండ్రి వెంకటయ్య : ఓపి | 342 | 354 | 361 | 362 | 853 | 853 | | | | | | | | |
| 21 | 361/2 | 361/1 | 1 | పూర్తిగా | 0.09 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | రేళ్ళ సాంబశివరావు తండ్రి పాపయ్య : ఓపి | 342 | 354 | 361 | 362 | 853 | 853 | | | | | | | | |
| 22 | 361/2 | 351 | 1 | పూర్తిగా | 0.05 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | కుర్రి వెంకటేశ్వర్లు తండ్రి మత్తయ్య : ఓపి | 342 | 354 | 361 | 362 | 853 | 853 | | | | | | | | |
| 23 | 361/2 | 362 | 1 | పూర్తిగా | 0.01 | కాలువ | కాలువ | 342 | 354 | 361 | 362 | 853 | 853 | | | | | | | | |
| 24 | 361/2 | 361 | 1 | పూర్తిగా | 0.03 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | కుర్రి వెంకటేశ్వర్లు తండ్రి మత్తయ్య : ఓపి | 342 | 354 | 361 | 362 | 853 | 853 | | | | | | | | |
| 25 | 360/2 | 360 | 1 | పూర్తిగా | 0.05 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | జాల్దీన్ ఇబ్రాహీం తండ్రి అమీర్ : ఓపి | 342 | 354 | 360 | 362 | 853 | 853 | | | | | | | | |
| 26 | 360/2 | 365 | 1 | పూర్తిగా | 0.09 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | నాగేళ్ళ ప్రభావతి భర్త వెంకన్న : ఓపి | 342 | 354 | 360 | 365 | 853 | 853 | | | | | | | | |
| 27 | 360/2 | 365 | 1 | పూర్తిగా | 0.18 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | జాంధ్ సమ్మక్క భర్త క్రీష్ణ : ఓపి | 342 | 354 | 360 | 365 | 853 | 853 | | | | | | | | |
| 28 | 360/2 | 365 | 1 | పూర్తిగా | 0.14 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | పల్లెల రాంబాయి తండ్రి భర్త రాములు : ఓపి | 342 | 354 | 360 | 365 | 853 | 853 | | | | | | | | |
| 29 | 360/2 | 365 | 1 | పూర్తిగా | 0.09 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | బల్లెల మీనయ్య భర్త సైదాలు : ఓపి | 342 | 354 | 360 | 365 | 853 | 853 | | | | | | | | |
| 30 | 360/2 | 360 | 1 | పూర్తిగా | 0.02 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | కుర్రి వెంకటేశ్వర్లు తండ్రి మత్తయ్య : ఓపి | 342 | 354 | 360 | 365 | 853 | 853 | | | | | | | | |
| 31 | 360/2 | 360 | 1 | పూర్తిగా | 0.10 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | బొల్లోజు ఇబ్రాహీం తండ్రి అమీర్ : ఓపి | 342 | 354 | 360 | 365 | 853 | 853 | | | | | | | | |
| 32 | 360/2 | 360 | 1 | పూర్తిగా | 0.03 | బుర్రరావు వెంకట సూర్యనారాయణ రావు తండ్రి వెంకట పతి రావు : ఓపి | నాగేళ్ళ ప్రభావతి భర్త వెంకన్న : ఓపి | 342 | 354 | 360 | 365 | 853 | 853 | | | | | | | | |
| 33 | 1003/2 | 1003/2 | 1 | 0.34 | 0.34 | రెంటంపూడి కృష్ణారెడ్డి తండ్రి రామిరెడ్డి : ఓపి | ఆర్మూర్ లక్ష్మయ్య తండ్రి సర్వయ్య : ఓపి | 1004 | 1002 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 34 | 1003/2 | 1003/2 | 1 | 0.14 | 0.14 | రెంటంపూడి కృష్ణారెడ్డి తండ్రి రామిరెడ్డి : ఓపి | బద్దం వెంకటరెడ్డి భర్త వెంకటరెడ్డి : ఓపి | 1004 | 1002 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 35 | 1003/2 | 1003/2 | 1 | 0.08 | 0.14 | రెంటంపూడి కృష్ణారెడ్డి తండ్రి రామిరెడ్డి : ఓపి | మురగాం భర్త వెంకటరెడ్డి : ఓపి | 1004 | 1002 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 36 | 1003/2 | 1003/2 | 1 | 0.08 | 0.14 | రెంటంపూడి కృష్ణారెడ్డి తండ్రి రామిరెడ్డి : ఓపి | పరిగాల వెంకటేశ్వర్లు తండ్రి మత్తయ్య : ఓపి | 1004 | 1002 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 37 | 1003/2 | 1003/2 | 1 | 0.08 | 0.14 | రెంటంపూడి కృష్ణారెడ్డి తండ్రి రామిరెడ్డి : ఓపి | ఇంగారపు సత్తమ్మ భర్త క్రీష్ణయ్య : ఓపి | 1004 | 1002 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 38 | 1003/2 | 1003/2 | 1 | 0.08 | 0.14 | రెంటంపూడి కృష్ణారెడ్డి తండ్రి రామిరెడ్డి : ఓపి | మురగాం వెంకటేశ్వర్లు తండ్రి పుల్లయ్య : ఓపి | 1004 | 1002 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 39 | 1003/2 | 1003/2 | 1 | 0.08 | 0.14 | రెంటంపూడి కృష్ణారెడ్డి తండ్రి రామిరెడ్డి : ఓపి | మురగాం రామచంద్రయ్య తండ్రి వెంకటేశ్వర్లు : ఓపి | 1004 | 1002 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 40 | 1003/2 | 1003/2 | 1 | 0.08 | 0.14 | రెంటంపూడి కృష్ణారెడ్డి తండ్రి రామిరెడ్డి : ఓపి | మురగాం వెంకటేశ్వర్లు తండ్రి వెంకటేశ్వర్లు : ఓపి | 1004 | 1002 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 41 | 1003/2 | 1003/2 | 1 | 0.08 | 0.14 | మేడా సత్యం తండ్రి మంగయ్య : ఓపి | ఇంగారపు నర్సిరెడ్డి తండ్రి పెంటయ్య : ఓపి | 1004 | 1002 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 42 | 1003/2 | 1003/2 | 1 | 0.10 | 0.14 | మేడా సత్యం తండ్రి మంగయ్య : ఓపి | మురగాం రామలింగం తండ్రి చిరంజీవి : ఓపి | 1005 | 1003 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 43 | 1003/2 | 1003/2 | 1 | 0.10 | 0.14 | మేడా సత్యం తండ్రి మంగయ్య : ఓపి | పరిగాల అనిల్కుమార్ భర్త మత్తయ్య : ఓపి | 1005 | 1003 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 44 | 1003/2 | 1003/2 | 1 | 0.08 | 0.14 | మేడా సత్యం తండ్రి మంగయ్య : ఓపి | తుమ్మడపల్లి నిరంజన్ లక్ష్మి భర్త వేణు : ఓపి | 1005 | 1003 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 45 | 1003/2 | 1003/2 | 1 | 0.11 | 0.14 | మేడా సత్యం తండ్రి మంగయ్య : ఓపి | పరిగాల బాలకృష్ణ తండ్రి మత్తయ్య : ఓపి | 1005 | 1003 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 46 | 1003/2 | 1003/2 | 1 | 0.09 | 0.14 | మేడా సత్యం తండ్రి మంగయ్య : ఓపి | మురగాం రామలింగం తండ్రి వెంకటేశ్వర్లు : ఓపి | 1005 | 1003 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 47 | 1003/2 | 1003/2 | 1 | 0.02 | 0.02 | కాలువ | కాలువ | 1003 | 1003 | 1003 | 1003 | 853 | 853 | | | | | | | | |
| 48 | 853/2 | 853 | 1 | 0.02 | 0.02 | ప్రభుత్వ భూమి | బాగరి వెంకన్న తండ్రి పిల్లయ్య : ఓపి | 853 | 853 | 853 | 853 | 853 | 853 | | | | | | | | |
| 49 | 853/2 | 853 | 1 | 0.02 | 0.02 | ప్రభుత్వ భూమి | అమరగం సంపత్ తండ్రి వెంకన్న : ఓపి | 853 | 853 | 853 | 853 | 853 | 853 | | | | | | | | |
| 50 | 853/2 | 853 | 1 | 0.10 | 0.10 | ప్రభుత్వ భూమి | ఎండ్ల రమాదేవి భర్త సత్యనారాయణ రావు : ఓపి | 853 | 853 | 853 | 853 | 853 | 853 | | | | | | | | |
| 51 | 853/2 | 853 | 1 | 0.17 | 0.17 | ప్రభుత్వ భూమి | కొట్టు తులసి తండ్రి రామకృష్ణ రావు : ఓపి | 853 | 853 | 853 | 853 | 853 | 853 | | | | | | | | |
| 52 | 853/2 | 853 | 1 | 0.10 | 0.10 | ప్రభుత్వ భూమి | కొట్టు దేవకి భర్త రామకృష్ణ రావు : ఓపి | 853 | 853 | 853 | 853 | 853 | 853 | | | | | | | | |
| 53 | 853/2 | 853 | 1 | 0.12 | 0.12 | ప్రభుత్వ భూమి | దుంపటూరి వెంకటం రామచంద్ర రావు తండ్రి సత్యనారాయణ రావు : ఓపి | 853 | 853 | 853 | 853 | 853 | 853 | | | | | | | | |
| 54 | 853/2 | 853 | 1 | 0.07 | 0.07 | ప్రభుత్వ భూమి | కొట్టు దేవకి, కొట్టు రాజు తండ్రి భాగయ్య రావు : ఓపి | 853 | 853 | 853 | 853 | 853 | 853 | | | | | | | | |
| 55 | 853/2 | 853 | 1 | 0.14 | 0.14 | ప్రభుత్వ భూమి | రయిం సమ్మయ్య తండ్రి మత్తయ్య : యస్ఓటి | 853 | 853 | 853 | 853 | 853 | 853 | | | | | | | | |
| 56 | 853/2 | 853 | 1 | 0.11 | 0.11 | ప్రభుత్వ భూమి | పోలిపాక వెంకటేశ్వర్లు తండ్రి రామయ్య : ఓపి | 853 | 853 | 853 | 853 | 853 | 853 | | | | | | | | |
| 57 | 853/2 | 853 | 1 | 0.20 | 0.20 | ప్రభుత్వ భూమి | దుంపటూరి వెంకటం పతి రావు తండ్రి సీతారామయ్య : ఓపి | 853 | 853 | 853 | 853 | 853 | 853 | | | | | | | | |
| 58 | 853/2 | 853 | 1 | 1.01 | 1.01 | ప్రభుత్వ భూమి | కొట్టు యల్లమ్మ తండ్రి శ్రీనివాసరావు పెద్దమరాజు : ఓపి | 853 | 853 | 853 | 853 | 853 | 853 | | | | | | | | |
| 59 | 853/2 | 853 | 1 | 0.11 | 0.11 | ప్రభుత్వ భూమి | మల్లు కోటయ్య తండ్రి గోపయ్య : ఓపి | 853 | 853 | 853 | 853 | 853

మీ వద్ద ఉన్న సమాచారాన్ని పంపించాల్సిన చిరునామాలు

ధర్మగంట
నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9
రోడ్డు నంబర్ 10, బంజారాహిల్స్,
హైదరాబాద్-500034.
పై అడ్రస్‌కు పోస్టుద్వారా పంపించండి.

Whatsapp No.
9346979997
dharmaganta@ntnews.com
అడ్రస్‌కు ఈ-మెయిల్ చేయండి.
స్థానిక నమస్తే తెలంగాణ కార్యాలయంలో వివరాలు అందించండి.
/NTDAILYONLINE

## ఐదొందలు అప్పందని

# ఐదెకరాలు రాసేసుకున్నారు

- ఫోర్జరీ సంతకాలతో పట్టాచేసిన తాసిల్దార్, వీఆర్వో
- 2010 తర్వాత పహాణీలో మారిన పట్టాదారులు
- తోటపల్లి ముంపు జాబితాలోనూ బాధితుల పేర్లు
- కేసు కోర్టులో ఉన్నా కబ్జాదారుడి కుమారుడికి విరాసత్
- కొత్త పాస్‌బుక్, రైతుబంధు చెక్కు ఇచ్చిన అధికారులు

**సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వర్కోలు గ్రామ శివారులోని సర్వే నంబర్ 605లో ముంజ ఎల్లయ్య పేరుమీద 5.28 ఎకరాల భూమి ఉన్నది. అతడికి భార్యాపిల్లలు లేకపోవడంతో 19-01-2001లో సోదరుడి కుమారులైన ముంజ కనకయ్య, ముంజ రామచంద్రంకు చెరి సగం పట్టాచేయించారు. నాటినుంచి 2010 వరకు పహాణీలో వీరిద్దరి పేర్లే వచ్చాయి. తోట పల్లి రిజర్వాయర్ భూసేకరణ జరిగిన సమయం లోనూ ముంపు జాబితాలో వీరి పేర్లు ఉన్నాయి. 2009లో తోటపల్లి రిజర్వాయర్ కోసం భూసేక రణ నిమిత్తం వీరిపేరు మీదనే నోటీసులు కూడా జారీచేశారు. 2010లో గ్రామానికి చెందిన సంది రాజిరెడ్డి తమ భూమిని ఫోర్జరీ సంతకాలతో ఆయన పేరు మీద రాయించుకున్నారని బాధి తుడు ముంజ రామచంద్రం ఆరోపించారు. అప్పట్లో తమ వాళ్లు రూ.500 అప్పు ఉన్నారని, దానికింద ఈ భూమిని అప్పట్లో తీసుకొన్నామని వారు చెప్తున్నారని బాధితుడు తెలిపారు. 2010 వరకు తమ పేరు మీదనే వస్తున్నటువంటి భూమిని అప్పటి తాసిల్దార్, వీఆర్వో సహకా రంతో దొంగపట్టా చేసుకొన్నారని ఆరోపించారు. 1961 సంవత్సరం కోర్టు డిక్రీ ఉన్నదని 2010లో వారసులు, అనుభవదారులను సంప్ర దించకుండా కేవలం రూ.500 అప్పు కిందికి 5.28 ఎకరాలను ఎలా పట్టా చేస్తారని బాధి తులు ప్రశ్నిస్తున్నారు. 2009లో ప్రారంభమైన తోటపల్లి రిజర్వాయర్ భూసేకరణ 2015లో రద్దయింది. అన్ని నోటీసులు, సర్వేలలో తమ పేర్లు ఉన్నాయని బాధిత కుటుంబం చెప్తున్నది. 2012 రికార్డుల వరకు తమ పేర్లు ఉండి సాగు చేస్తూ ఉంటే ఎలాంటి విచారణ లేకుండానే పశు వుల మేతకు ఉపయోగిస్తున్నారని అప్పటి వీఆర్వో.. తాసిల్దార్‌కు నివేదిక ఇచ్చారని ఆరోపిం చారు. 2010 వరకు రికార్డులతో కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ కోసం హుస్నాబాద్ కోర్టులో కేసు ఫైల్ అయిందని.. కేసు కోర్టులో ఉన్నదని మొత్తు కున్నా అప్పటి తాసిల్దార్ శ్రీనివాస్ లంచం తీసు కొని సంది మల్లారెడ్డి పేరిట ఉన్న భూమిని సంది గణపతిరెడ్డి పేరుమీద విరాసత్ చేశారని పేర్కొ న్నారు. ఈ విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించలేదని ఆవేదన వ్యక్తంచే శారు. అంతేకాక కబ్జాదారుడికే కొత్త పాస్‌పుస్త కాలు, రైతుబంధు చెక్కులు కూడా ఇచ్చారని వాపోయారు. తాము కాస్తులో ఉన్నామని ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయో జనం లేదని బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. ఎలాగైన తమకు న్యాయం చేయాలని ధర్మగంట ద్వారా అధికారులకు విన్నవించుకున్నారు.

# పైసలిచ్చినా పనిచేయవా!

**ఖమ్మం జిల్లా తల్లాడలో వీఆర్వోను నిలదీసిన రైతు**
**సీఎంవోకు ఫోన్‌లో సమస్యను వివరించిన బాధితుడు**

వీఆర్వో భాస్కర్‌రావు బండిని నిలిపి తాళం లాక్కొంటున్న బాధిత రైతు కత్తి వెంకటి

తల్లాడ: రెవెన్యూ అధికారుల అవినీతికి అంతేలే కుండా పోతున్నది. పైసలకు కక్కుర్తిపడి రైతు లను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తన పాస్‌పుస్తకాల సమస్యను పరిష్కరించుకొనేం దుకు తాసిల్దార్‌ను కూడా కలువనివ్వకుండా.. పైసలు తీసుకొని పనిచేయకుండా మభ్యపెడు తున్న ఓ వీఆర్వో బాధిత రైతు నిలదీశారు. బైక్‌పై వెళ్తున్న ఆ వీఆర్వోను ఆపి వాహనానికి తాళం వేసి లాక్కొన్నారు. ఈ ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం తాసిల్ కార్యాలయం వద్ద శని వారం జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం రాంచంద్రాపురం గ్రామానికి చెందిన కత్తి వెంకటి, కత్తి నరసింహా రావు, కత్తి రాములు, కత్తి లక్ష్మయ్యకు మూడు ఎకరాల భూమి ఇదే మండలంలోని బిల్లుపాడు రెవెన్యూలోని సర్వే నంబర్ 150/3లో ఉన్నది. మూడేండ్ల కిందట కత్తి వెంకటి తన పొలానికి పాస్‌పుస్తకం కోసం వీఆర్వో దీవెల భాస్కర్‌రా వుకు రూ.10 వేలు లంచం ఇచ్చారు. అప్పటి నుంచి వీఆర్వో దీవెల భాస్కర్‌రావు బాధితుడి పొలానికి పాస్‌పుస్తకం చేయకుండా మభ్యపెడు తున్నారు. సర్వే నంబర్ 150/3ను 158గా మార్చి బాధితుడిని ఇబ్బందుల పాలుచేస్తు న్నారు. ఎన్నిసార్లు అడిగినా పాస్‌పుస్తకం చేయ లేదు. కనీసం తాసిల్దార్, ఆర్‌ఐలను కూడా కలు వనివ్వకుండా కత్తి వెంకటి భూమిని మరొకరి పేరిట మార్చారు. వీఆర్వో భాస్కర్‌రావును ఏడాది కిందట అప్పటి తాసిల్దార్ శిరీష.. బిల్లు పాడు వీఆర్వోగా ఉన్న భాస్కర్‌రావును విధుల నుంచి తాసిల్ కార్యాలయానికి కేటాయించారు. ఆ తర్వాత ఇంచార్జి వీఆర్వోగా బాధ్యతలు స్వీక రించిన మోహన్‌రావుకు బాధిత రైతు కత్తి వెంకటి రూ.6 వేలు ఇచ్చారు. కాగా శనివారం తాసిల్ కార్యాలయానికి వచ్చిన బాధితుడు పాస్ పుస్తకం ఎందుకుచేయడం లేదంటూ వీఆర్వో భాస్కర్‌రావు బైక్ తాళాలు లాక్కొని నిలదీయ డంతో వీఆర్వో అక్కడినుంచి పారిపోయారు. ఆ సమయంలో తాసిల్ కార్యాలయానికి వచ్చిన ఆర్డీవో శివాజీని కలిసి తన సమస్యను చెప్పగా తనకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయమని చెప్పి వెళ్లిపోయారు. అనంతరం బాధితుడు వెంకటి తన ఆవేదనను సీఎంవోకు ఫోన్‌చేసి చెప్పుకొన్నారు. తన సమస్యపై అధికారులను కనుక్కొని తెలియజేస్తామని, జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి లిఖితపూర్వకంగా వివరించాలని సీఎంవో సిబ్బంది చెప్పినట్టు రైతు తెలిపారు.

## నలుగురు వీఆర్వోల సస్పెన్షన్

**విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు వేటు**
**ఉత్తర్వులు జారీచేసిన నారాయణపేట కలెక్టర్**

**నారాయణపేట టౌన్:** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిం చిన నలుగురు వీఆర్వోలను సస్పెండ్ చేస్తున్నట్టు నారాయ ణపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. భూరికార్డుల సవీకరణ, రైతుల ఆధార్ వివ రాల నమోదు విషయాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించినం దుకు కలెక్టర్‌కు డీఆర్వో రవికుమార్ నివేదికలను సమర్పిం చారు. దీంతో కలెక్టర్ నివేదికల ఆధారంగా ఊట్కూరు మండలం పెద్దజెట్రం వీఆర్వో రవీందర్, అభంగాపూర్ వీఆర్వో మహేశ్, దామరగిద్ద మండలం వికలాపూర్ వీఆర్వో వెంకటయ్య, ధన్వాడ మండలం కొండాపూర్ వీఆర్వో హన్మంతును సస్పెండ్‌చేశారు.

## మా మాట!

### భూసమస్యలు పరిష్కారమవుతున్నాయి

నమస్తే తెలంగాణ ధర్మ గంట ద్వారా రైతుల భూసమస్యలు వెంటనే పరిష్కారమవుతు న్నాయి. రైతుల సమస్య లను ధర్మగంటలో కథ నాల రూపంలో ప్రచురిం చిన వెంటనే అధికారులు స్పందించి ఇంటికి వచ్చి మరీ పరిష్కరిస్తున్నారు. రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయిన రైతన్నలకు కొండంత భరోసానివ్వడం సంతోషకరం. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించేలా కృషిచేస్తున్న నమస్తే తెలంగాణకు రైతులు రుణపడి ఉంటారు.

**- గుగులోతు శేఖర్, బోరింగ్‌తండా, ఆత్మకూర్ ఎస్ మండలం, సూర్యాపేట జిల్లా**

## రాంరెడ్డికి త్వరలో పాస్‌బుక్ ఇస్తాం

- నెల్లికుదురు తాసిల్దార్ పున్నంచందర్
- 'ఆర్నెళ్లయినా పట్టా చేస్తలేరు' కథనానికి స్పందన

**నెల్లికుదురు:** 'నమస్తే తెలంగాణ'లో 'ఆ ర్నెళ్లయినా పట్టా చేస్తలేరు' శీర్షికతో శని వారం ప్రచురితమైన కథనానికి అధికా రులు స్పందించారు. మహబూబా బాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన పర్నె రాంరెడ్డికి రెండురోజుల్లో 1 బీ, ముసాయిదా పట్టాదారు పాస్‌పుస్తకం జారీచేస్తామని తాసిల్దార్ అనిశెట్టి పున్నంచందర్ తెలిపారు. సంబంధిత రైతుకు మేచరా జుపల్లి శివారులోని 313/ఏ, 314లో మొత్తం 1.24 ఎకరాల భూమి ఉన్నది. ఆ భూమికి పాస్‌పుస్తకం జారీ చేయాలని బాధితుడు ఆరు నెలల క్రితం అర్జీ పెట్టుకున్నది వాస్తవమేనని తెలిపారు. ఈ 1.24 ఎకరాల భూమి రెండు ఖాతా నంబర్లు 10422, 336 కలిగి ఉన్నదన్నారు. ఈ రెండు ఖాతా నంబర్లను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు రివోక్‌చేసి, ధరణి వెబ్‌సైట్‌లో మెర్జ్‌చేశా మని తెలిపారు. పర్నె రాంరెడ్డిని శనివారం కార్యా లయానికి వచ్చి ఖాతా నంబర్ 336కి ఈకెవైసీ ఇవ్వమని సమాచారం అందించామని చెప్పారు. అతని వేలిముద్ర ఈకెవైసీచేసి రెండు రోజుల్లో 1బీ, ముసాయిదా పట్టాదారు పాస్‌పుస్తకం జారీచేస్తామని తాసిల్దార్ పేర్కొన్నారు.

## మొత్తం భూమి పాస్‌బుక్‌లో ఎక్కింది

- '4.28 ఎకరాలు పాస్‌బుక్‌లో ఎక్కలేదు' కథనానికి స్పందన
- ధర్మగంటకు కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు వేణుగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలం గాణ:** '4.28 ఎకరాలు పాస్‌బుక్‌లో ఎక్కలేదు' శీర్షికతో శుక్రవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం రైతు వేణుగోపా ల్‌రెడ్డి 7.12 ఎకరాల భూమి ఉండగా, కేవలం 2.24 ఎకరాలను మాత్రమే పాస్‌పుస్తకంలో ఎక్కించారు. మిగతా భూమిని ఆన్‌లైన్‌చేసినా పాస్‌పుస్త కంలో ఎక్కించలేదు. ఈ విషయమై బాధితుడు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదు. దీంతో ఆ రైతు ధర్మ గంటను ఆశ్రయించారు. దీనిపై కథనం ప్రచురితం కావడంతో తాసిల్దార్ స్పందించారు. 2.24 ఎకరాలకు సంబంధించిన పాస్‌పుస్తకాన్ని రద్దు



చేసి.. మొత్తం 7.12 ఎకరాలను (2.24 ఎకరాలు, 4.28 ఎకరాలు) పాస్‌పుస్తకంలో ఎక్కించి బాధితుడికి అందించారు. ఈ సందర్భంగా బాధి తుడు వేణుగోపాల్‌రెడ్డి 'నమస్తే తెలం గాణ'కు కృతజ్ఞతలు తెలిపారు. ధర్మ గంట ద్వారానే తన సమస్య పరిష్కార మైందని పేర్కొన్నారు.

## ప్రక్షాళనను స్వాగతిస్తున్నాం

'నమస్తే తెలంగాణ' చేపట్టిన ధర్మగంట ద్వారా ఎంతో మంది రైతులకు మేలు జరుగుతున్నది. చాలా ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న భూసమ స్యలు వెంటనే పరిష్కారమవుతున్నాయి. మొన్నటి వరకు అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయిన రైతులకు ధర్మగంట చుక్కానిలా మారింది. తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియని స్థితిలో ఉన్న రైతులకు కొండంత అండగా నిలిచింది. ధర్మగంటను రైతుల సమస్య లన్నీ తీరేవరకు కొనసాగించాలి. రెవెన్యూశాఖను ప్రక్షాళన చేస్తామంటున్న ముఖ్యమంత్రి కే చంద్ర శేఖర్‌రావు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. భూరి కార్డుల ప్రక్షాళనతో రైతులకు కొంత మేలు జరి గినప్పటికీ అధికారులు చేసిన తప్పిదాల వల్ల కొందరు ఇబ్బందులు పడుతున్నారు.

**- భూతం కొమరయ్య, మద్దిరాల, సూర్యాపేట జిల్లా**

**పాయింట్ల పట్టిక**

| స్థానం | జట్టు | ఆ | గె | ఓ | ఫ.తే. | ర.రే | పా |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ఆస్ట్రేలియా | 7 | 6 | 1 | 0 | +0.90 | 12 |
| 2. | భారత్ | 6 | 5 | 0 | 1 | +1.16 | 11 |
| 3. | న్యూజిలాండ్ | 7 | 5 | 1 | 1 | +1.09 | 11 |
| 4. | పాకిస్థాన్ | 8 | 4 | 3 | 1 | -0.79 | 9 |
| 5. | ఇంగ్లండ్ | 7 | 4 | 3 | 0 | +1.05 | 8 |
| 6. | బంగ్లాదేశ్ | 7 | 3 | 3 | 1 | -0.13 | 7 |
| 7. | శ్రీలంక | 7 | 2 | 3 | 2 | -1.18 | 6 |
| 8. | దక్షిణాఫ్రికా | 8 | 2 | 5 | 1 | -0.08 | 5 |
| 9. | వెస్టిండీస్ | 7 | 1 | 5 | 1 | -0.32 | 3 |
| 10. | ఆఫ్ఘనిస్థాన్ | 8 | 0 | 8 | 0 | -1.41 | 0 |

ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ఫ.తే- ఫలితం తేలనివి, ర.రే - నెట్ రన్‌రేట్, పా-పాయింట్లు, - అర్హత

వరల్డ్‌కప్‌లో నేడు | భారత్ X ఇంగ్లండ్ - 3 గం. | స్టార్ స్పోర్ట్స్‌లో

అత్యధిక పరుగులు: 516 వార్నర్ (ఆస్ట్రేలియా)

అత్యధిక వికెట్లు: 20 స్టార్క్ (ఆస్ట్రేలియా)

# హమ్మయ్య.. పాక్

## పోరాడి ఓడిన ఆఫ్ఘనిస్థాన్

## సర్ఫరాజ్ సేన సెమీస్ ఆశలు సజీవం

**ప్రపంచకప్‌లో అసలు సిసలు రసవత్తర పోరంటే ఎలా ఉంటుందో శనివారం మ్యాచ్ చూసిన వారికి తెలుస్తుంది. బంతి బంతికి ఆధిపత్యం చేతులు మారడం.. నరాలు తెగేంత టెన్షన్ అనుభవించడం.. రోమాలు నిక్కబొడిచే ఉత్కంఠ.. సీట్ల అంచుల పై నుంచి మునివేళ్ల మీదకు తేవడం ఇలాంటి ఉపమానాలన్నింటికీ పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. విజయం ఇరు జట్లతో దోబూచులాడిన పోరులో ఒత్తిడిని అధిగమించిన పాక్ చివరి నిమిషంలో గెలిచి ఊపిరి పీల్చుకుంటే.. పోరాటంతో ఆకట్టుకున్న ఆఫ్ఘన్ 'అష్ట'కష్టాలు పడ్డా ఎనిమిదో పరాజయాన్ని తప్పించుకోలేకపోయింది.**

**లీడ్స్:** ఆఖరి ఓవర్ వరకు నువ్వా నేనా అన్నట్లు సాగిన మ్యాచ్‌లో చివరకు పాకిస్థాన్‌ను విజయం వరించింది. గత రెండు మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాను ఓడించిన సర్ఫరాజ్ సేన.. ఆఫ్ఘన్‌పై గెలిచేందుకు మాత్రం ఆపసోపాలు పడింది. సెమీస్ రేసులో నిలువాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో సాధారణ లక్ష్యాన్ని ఛేదించలేక ఒక దశలో పీకల మీదకు తెచ్చుకుంది. ఆఖర్లో ఇమాద్ వసీమ్ (54 బంతుల్లో 49 నాటౌట్; 5 ఫోర్లు) అజేయ పోరాటం చేయడంతో పాక్ 3 వికెట్ల తేడాతో ఆఫ్ఘనిస్థాన్‌పై విజయం సాధించి 9 పాయింట్లతో పట్టికలో నాలుగో స్థానానికి చేరింది. మొదట ఆఫ్ఘన్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 227 పరుగులు చేసింది. అస్గర్ ఆఫ్ఘన్ (42; 3 ఫోర్లు, 2 సిక్సర్లు), నజీబుల్లా (42; 6 ఫోర్లు) రాణించారు. పాక్ బౌలర్లలో షాహీన్ షా అఫ్రిది 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో పాకిస్థాన్ 49.4 ఓవర్లలో 7 వికెట్లకు 230 పరుగులు చేసింది. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' ఇమాద్ వసీమ్‌తో పాటు బాబర్ ఆజమ్ (45; 5 ఫోర్లు) ఆకట్టుకున్నాడు.

**కిందా మీదా పడి..**

228 పరుగుల సాధారణ లక్ష్యఛేదనలో తొలి ఓవర్‌లోనే పాకిస్థాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముజీబ్ బంతిని సరిగ్గా అంచనా వేయని ఓపెనర్ ఫఖర్ జమాన్ (0) వికెట్ల ముందు అడ్డంగా బుక్కయ్యాడు. రివ్యూ కోరినా లాభం లేకపోయింది. ఇమాముల్ హక్ (36; 4 ఫోర్లు)కు ఫామ్‌లో ఉన్న బాబర్ తోడవడంతో పాక్ ఇన్నింగ్స్ సాఫీగా సాగింది. రెండో వికెట్‌కు 72 పరుగులు జోడించాక.. నబీ వరుస ఓవర్లలో ఇమామ్, బాబర్‌ను పెవిలియన్ పంపాడు. ఉన్నంతసేపు ఇబ్బంది పడ్డ హఫీజ్ (19) ఆకట్టుకోలేకపోగా.. అంపైర్ తప్పుడు నిర్ణయంతో ఒకసారి బతికిపోయిన సోహైల్ (57 బంతుల్లో 27) కూడా భారీ షాట్లు ఆడలేకపోయాడు. వ్యక్తిగత స్కోరు 2 పరుగుల వద్ద క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన పాక్ కెప్టెన్ సర్ఫరాజ్ రనౌటయ్యాడు. ఆ తర్వాత ఇమాద్ జట్టుని విజయతీరాలకు చేర్చాడు.

**తలా కొన్ని..**

పాకిస్థాన్ పేసర్లు రెచ్చిపోవడంతో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్థాన్‌కు శుభారంభం దక్కలేదు. ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో యువ పేసర్ షాహీన్ షా అఫ్రిది వరుస బంతుల్లో నైబ్ (15), హష్మతుల్లా (0)ను పెవిలియన్ పంపాడు. కుదురుకున్నట్లే కనిపించిన రహ్మత్ షా (35) కూడా ఔటవడంతో ఆఫ్ఘన్ 12 ఓవర్లకు 57/3తో కష్టాల్లో పడింది. చక్కటి పోరాటం చేసిన సీనియర్ ప్లేయర్ అస్గర్ ఎక్కువ సేపు నిలువలేకపోగా.. ఇక్రామ్ (24) అతడిని అనుసరించాడు. నబీ (16) కీలక తరుణంలో పెవిలియన్ చేరగా, నజీబుల్లా, సమీఉల్లా (19 నాటౌట్) పోరాడటంతో ఆఫ్ఘన్ గౌరవ ప్రదమైన స్కోరు చేసింది.

### స్కోరు బోర్డు

**ఆఫ్ఘనిస్థాన్:** రహ్మత్ షా (సి) బాబర్ (బి) ఇమాద్ 35, నైబ్ (సి) సర్ఫరాజ్ (బి) షాహీన్ 15, హష్మతుల్లా (సి) ఇమాద్ (బి) షాహీన్ 0, ఇక్రామ్ (సి) హఫీజ్ (బి) ఇమాద్ 24, అస్గర్ (బి) షాదాబ్ 42, నబీ (సి) ఆమిర్ (బి) వహాబ్ 16, నజీబుల్లా (బి) షాహీన్ 42, సమీఉల్లా (నాటౌట్) 19, రషీద్ (సి) ఫఖర్ (బి) షాహీన్ 8, హమీద్ (బి) వహాబ్ 1, ముజీబ్ (నాటౌట్) 7, **ఎక్స్‌ట్రాలు:** 18, **మొత్తం:** 50 ఓవర్లలో 227/9. **వికెట్ల పతనం:** 1-27, 2-27, 3-57, 4-121, 5-125, 6-167, 7-202, 8-210, 9-219, **బౌలింగ్:** ఇమాద్ 10-0-48-2, ఆమిర్ 10-1-41-0, షాహీన్ 10-0-47-4, హఫీజ్ 2-0-10-0, వహాబ్ 8-0-29-2, షాదాబ్ 10-0-44-1.

**పాకిస్థాన్:** ఫఖర్ (ఎల్బీ) ముజీబ్ 0, ఇమామ్ (స్టంప్డ్) ఇక్రామ్ (బి) నబీ 36, బాబర్ (బి) నబీ 45, హఫీజ్ (సి) హష్మతుల్లా (బి) ముజీబ్ 19, సోహైల్ (ఎల్బీ) రషీద్ 27, సర్ఫరాజ్ (రనౌట్) 18, ఇమాద్ (నాటౌట్) 49, షాదాబ్ (రనౌట్) 11, వహాబ్ (నాటౌట్) 15, **ఎక్స్‌ట్రాలు:** 10, **మొత్తం:** 49.4 ఓవర్లలో 230/7. **వికెట్ల పతనం:** 1-0, 2-72, 3-81, 4-121, 5-142, 6-161, 7-206, **బౌలింగ్:** ముజీబ్ 10-1-34-2, హమీద్ 2-0-13-0, నైబ్ 9.4-0-73-0, నబీ 10-0-23-2, రషీద్ 10-0-50-1, సమీఉలా 8-0-32-0.

# జైత్రయాత్ర సాగనీ..

## భారత్, ఇంగ్లండ్ కీలక పోరు నేడు

## గెలిస్తే సెమీస్‌లో కోహ్లీసేన.. మోర్గాన్‌సేనకు చావో.. రేవో

**టోర్నీలో ఆతిథ్య జట్టు ఇంగ్లండ్ తలరాతను నిర్ణయించే కీలకపోరుకు రంగం సిద్ధమైంది. విశ్వసమరంలో ఎదురుపడిన ప్రత్యర్థులనంతా చిత్తుచేస్తూ ఆత్మవిశ్వాసంతో తొణికిసలాడుతున్న టీమ్ ఇండియా.. సెమీస్ ఆశలను సజీవంగా నిలుపుకొని సొంతగడ్డపై పరువు నిలబెట్టుకోవాలనే ఒత్తిడిలో ఉన్న ఇంగ్లిష్ జట్టుతో నేడు తలపడనుంది. అజేయ పరంపరతో సెమీస్‌కు చేరాలనే ఉత్సాహంతో బరిలోకి దిగేందుకు కోహ్లీసేన సిద్ధమైతే... ఈ మ్యాచ్‌లో ఓడిపోతే పరిస్థితేంటన్న ఆందోళన, ఒత్తిడితో మోర్గాన్ దళం మైదానంలో కాలుమోపనుంది. తక్కువ లక్ష్యాలనైనా సమర్థంగా కాపాడుకోగలమని గత రెండు మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా నిరూపించి సత్తా చాటగా... అసలు వన్డేల్లో అత్యధిక స్కోరు నమోదు చేసిన జట్టు ఇదేనా అన్న సందేహం కలిగేలా ఇంగ్లండ్ తేలిపోతున్నది. మరి ఆతిథ్య జట్టుకు పరాభవం మిగిల్చి లీగ్‌లో రెండు మ్యాచ్‌లు ఉండగానే కోహ్లీసేన సెమీస్ చేరి మీసం మెలేస్తుందా... ఒత్తిడిని జయించి సెమీస్ ఆశలను ఇంగ్లండ్ నిలుపుకుంటుందా చూడాలి.**

కోహ్లీ

**బర్మింగ్‌హామ్:**

ప్రపంచకప్‌లో మరో రసవత్తర పోరాటానికి సర్వం సిద్ధమైంది. టోర్నీలో ఇంతవరకు ఓటమంటూ ఎరుగని టీమ్‌ఇండియా.... టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగి సెమీ ఫైనల్ చేరుతుందా లేదా అనే సందేహాన్ని రేకెత్తిస్తున్న ఆతిథ్య ఇంగ్లండ్‌తో ఆదివారం తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సెమీస్‌లో అజేయంగా అడుగుపెట్టాలని భారత్ ఉత్సాహంగా ఉంటే... సర్వశక్తులు ధారబోసి గెలుపుతో నాకౌట్ రేసులో నిలవాలని ఇంగ్లిష్ జట్టు పట్టుదలగా ఉంది. ఎడ్జ్‌బాస్టన్ మైదానం ఈ కీలకపోరుకు వేదిక కానుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సత్తా చాటుతూ ప్రత్యర్థులకు సింహస్వప్నంలా కోహ్లీసేన మారింది. బ్యాట్స్‌మెన్ బ్యాట్లెత్తేసిన చోట బౌలర్లు నిప్పులు చెరుగుతూ విజయాలను కట్టబెడుతున్నారు. మరోవైపు ఒంటిచేత్తో విజయాలను అందిస్తారనుకున్న బ్యాట్స్‌మెన్ తేలిపోతుండడంతో ఇంగ్లండ్ తీవ్ర నిరాశలో ఉంది. టైటిల్ తప్పక నెగ్గుతామన్న ఆత్మవిశ్వాసంతో టోర్నీని మొదలుపెట్టి.. సెమీస్ చేరడమే కింకర్తవ్యం అన్న స్థితికి వచ్చింది. టోర్నీలో ఏడు మ్యాచ్‌ల్లో నాలుగింట మాత్రమే గెలిచి ఎనిమిది పాయింట్లతో నిలిచింది.

**ప్రపంచ కప్‌లో..**

| | |
|---|---|
| ఆడిన మ్యాచ్‌లు | 7 |
| భారత్ గెలిచినవి | 3 |
| ఇంగ్లండ్ గెలిచినవి | 3 |
| టై | 1 |

**బౌలింగ్ భళా..**

ప్రపంచకప్ టోర్నీలో టీమ్ ఇండియా బౌలర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. తొలి పోరులో దక్షిణాఫ్రికాను తక్కువస్కోరుకు కట్టడి చేసి.. తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో భారీ లక్ష్యాన్ని కాపాడి... గత రెండు మ్యాచ్‌ల్లో స్వల్ప లక్ష్యాలను ఛేదించకుండా ప్రత్యర్థిని వణికించి టీమ్‌ఇండియా అజేయంగా నిలువడంలో ప్రధానపాత్ర పోషించారు. గత మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా 268 పరుగులకు పరిమితమైతే.. బౌలర్లు రాణించి విండీస్‌ను 143 పరుగులకే కుప్పకూల్చేసి నెట్‌రన్ రేట్‌ను అమాంతం పెంచేశారు. స్పీడ్‌స్టర్ బుమ్రా కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్, సమయోచిత వేగం, పర్‌ఫెక్ట్ యార్కర్లతో టోర్నీలో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను బెంబేలెత్తిస్తున్నాడు. భువనేశ్వర్‌కు గాయం వల్ల జట్టులోకి వచ్చిన షమీ ఆకాశమే హద్దుగా చెలరేగి.. ఆఫ్ఘన్‌తో మ్యాచ్‌లో హ్యాట్రిక్ సాధించి.. విండీస్‌తో మ్యాచ్‌లోనూ గేల్ సహా నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. ఇక స్పిన్ ద్వయం చాహల్, కుల్‌దీప్ కీలక సమయాల్లో రాణిస్తున్నారు. ఇదే సమిష్టి ప్రదర్శనను నేడు ఇంగ్లండ్‌పై పునరావృతం చేసి సత్తా చాటాలని బౌలర్లు పట్టుదలగా ఉన్నారు. అయితే సెమీస్ రేసు కోసం గెలిచితీరాలన్న పట్టుదలగా ఇంగ్లండ్ ఆటగాళ్లు కసిగా అడే అవకాశం ఉన్నందున భారత బౌలర్లు మరింత అప్రమత్తంగా బౌలింగ్ చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా బెయిర్‌స్టో, రూట్, మోర్గాన్, స్టోక్స్‌కు కళ్లెం వేసి తక్కువ స్కోర్లకే పరిమితం చేయాలి. ఏ మాత్రం అలక్ష్యానికి తావిచ్చిన ఇంగ్లిష్ బ్యాట్స్‌మెన్ ఫామ్‌లోకి వచ్చే ప్రమాదముంది.

**మిడిలార్డర్ చింత:**

టోర్నీ ప్రారంభంలో టీమ్‌ఇండియా బ్యాటింగ్‌లో కనిపించిన జోష్ గత రెండు మ్యాచ్‌ల్లో మాయమైంది. కానీ సారథి కోహ్లీ, బౌలర్ల ప్రదర్శన కారణంగా జట్టు గట్టెక్కింది. గత రెండు మ్యాచ్‌లు మినహా అంతకు ముందు రోహిత్ శర్మ అదరగొట్టాడు. ఇక మరో ఓపెనర్ రాహుల్ బాగానే ఆడుతుండగా, కోహ్లీ ఎప్పటి లాగే అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. లోయర్ ఆర్డర్‌లో పాండ్య ఆకట్టుకుంటున్నాడు. అయితే వచ్చిన సమస్యల్లా మిడిలార్డరే. నాలుగో స్థానంలో శంకర్ వరుసగా విఫలమవుతుంటే.. కేదార్‌లో నిలకడలేమి స్పష్టంగా కనిపిస్తున్నది. మరోవైపు స్లోబ్యాటింగ్‌తో ధోనీ విమర్శల పాలవుతున్నాడు. అయితే గత మ్యాచ్‌లో చివర్లో ధాటిగా ఆడి జట్టుకు గౌరవప్రదమైన స్కోరునే అందించాడు. అయినా డాట్‌బాల్స్ సమస్య మాత్రం అలాగే ఉంది. ఇంగ్లండ్‌పై మ్యాచ్‌లో భారత్ ఈ విషయంపై తప్పక దృష్టి సారించాలి. మధ్య ఓవర్లలో నిలకడగా ఆడుతూనే పరుగుల వేగం తగ్గకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది. మొదట బ్యాటింగ్ చేస్తే మాత్రం భారీ స్కోరు చేయకుంటే.. ఇంగ్లండ్‌ను కట్టడి చేయడం చాలా కష్టమవుతుంది. ఒకవేళ లక్ష్యం ఛేదించాల్సిన వచ్చినా... చివరి వరకు తెచ్చుకుంటే క్రమంగా స్లోగా మారే ఎడ్జ్‌బాస్టన్ పిచ్‌పై తలకు మించిన భారమే అవుతుంది. నాలుగో స్థానంలో వరుసగా విఫలమవుతున్న శంకర్‌కు మరో చాన్స్ ఇచ్చేలా కనిపిస్తున్నది.

మోర్గాన్

**చిన్నారుల కోసం నేటి మ్యాచ్**

**ఐసీసీతో చేతులు కలిపిన యునిసెఫ్.. చిన్నారుల సంక్షేమం కోసం ప్రపంచ కప్ వేదికగా #వన్డే4చిల్డ్రన్ విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. భారత్-ఇంగ్లండ్ మధ్య ఆదివారం జరిగే మ్యాచ్‌లో ప్రత్యేక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు వన్డే 4చిల్డ్రన్ అని రాసి ఉన్న జెర్సీలను ధరించనున్నారు. అదే విధంగా ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ఐసీసీ విరాళాలను సేకరించనుంది. ఈ నిధులను ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఆడుతున్న దేశాల్లోని పిల్లల క్రీడా సౌకర్యాలు, శిక్షణతో పాటు వారి ఆరోగ్యం కోసం యునిసెఫ్ వెచ్చించనుంది.**

### ఒత్తిడిలో ఇంగ్లండ్

టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్ టోర్నీలో అంచనాలను అందుకోలేక చతికిలపడింది. తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై భారీ విజయం సాధించినా.. తర్వాత పాకిస్థాన్ ముందు తేలిపోయింది. ఆ తర్వాత మూడు మ్యాచ్‌లు(బంగ్లాదేశ్,విండీస్, ఆఫ్ఘనిస్థాన్) గెలిచినా.. గత రెండు మ్యాచ్‌ల్లో తీవ్ర నిరాశ పరిచింది. శ్రీలంకపై స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక కుప్పకూలిన ఆ జట్టు... గత మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై 221కే ఆలౌటై తీవ్ర నిరాశ పరిచింది. గత రెండు మ్యాచ్‌ల్లో ఆల్‌రౌండర్ స్టోక్స్ ఒంటరిగా పోరాడాడు. ఓపెనర్లు బెయిర్‌స్టో, రాయ్ స్థానంలో వచ్చిన విన్స్ విఫలమవుతుండడం ఇంగ్లండ్‌కు దెబ్బగా మారింది. జో రూట్ ఫామ్‌లోనే ఉన్నా.. కెప్టెన్ మోర్గాన్ ఒక్క మ్యాచ్ మినహా మిగతా వాటిల్లో విఫలమయ్యాడు. గాయం కారణంగా జట్టుకు దూరమైన ఓపెనర్ రాయ్ ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు. వైవిధ్యమైన భారత బౌలింగ్‌ను ఎదుర్కొని.. సెమీస్ రేసులో నిలవాలంటే మాత్రం ఇంగ్లిష్ బ్యాట్స్‌మెన్ సమిష్టిగా రాణించాల్సిందే. మరోవైపు ఇంగ్లిష్ బౌలర్లలో ఆర్చర్ మినహా మరెవరూ సత్తా చాటడం లేదు. వోక్స్, ఉడ్ ఫర్వాలేదనిపిస్తున్నా.. స్పిన్నర్లు రషీద్, అలీ విఫలమవుతున్నారు.

**జట్ల అంచనా:**

**భారత్:** కోహ్లీ(కెప్టెన్), రోహిత్, రాహుల్, శంకర్, ధోనీ, జాదవ్, హార్దిక్, కుల్దీప్, షమీ, చాహల్, బుమ్రా

**ఇంగ్లండ్:** మోర్గాన్(కెప్టెన్), రాయ్, బెయిర్‌స్టో, రూట్, స్టోక్స్, బట్లర్, అలీ, వోక్స్, రషీద్, ఆర్చర్, వుడ్

**పిచ్, వాతావరణం**

పిచ్ పొడిగా ఉన్న కారణంగా స్పిన్‌కు సహకరించే అవకాశం ఉంది. టోర్నీలో ఇక్కడ జరిగిన రెండు మ్యాచ్‌ల్లో తక్కువ స్కోర్లే నమోదయ్యాయి. పిచ్ క్రమంగా స్లో అయ్యే అవకాశం ఎక్కువ. వర్షం పడే ఛాన్స్ లేదు.

**5** ఎడ్జ్‌బాస్టన్‌లో గత ఐదు మ్యాచ్‌ల్లో ఛేదనకు దిగిన జట్లు విజయాలు సాధించాయి.

# బౌల్ట్ హ్యాట్రిక్

## ఆస్ట్రేలియా 243/9

**లండన్:** వరుస విజయాలతో ఇప్పటికే సెమీఫైనల్ చేరిన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో తడబడింది. ట్రెంట్ బౌల్ట్ హ్యాట్రిక్‌తో పాటు కివీస్ బౌలర్లు సమిష్టిగా విజృంభించడంతో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లకు 243 పరుగులు చేసింది. వన్‌డౌన్ బ్యాట్స్‌మన్ ఉస్మాన్ ఖవాజ (88; 5 ఫోర్లు), వికెట్ కీపర్ కారీ (71; 11 ఫోర్లు) పోరాడటంతో కంగారూలు ఆమాత్రం స్కోరైనా చేయగలిగారు. 244 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన న్యూజిలాండ్ కడపటి వార్తలందేసరికి 33 ఓవర్లలో 5 వికెట్లకు 120 పరుగులు చేసింది. కెప్టెన్ విలియమ్సన్ (40; 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు.

**బెంబేలెత్తించిన బౌలర్లు..**

గత మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో పాకిస్థాన్ చేతిలో ఓడిన న్యూజిలాండ్ ఈ మ్యాచ్‌లో పదునైన పేస్‌తో సత్తాచాటింది. భారీ ఇన్నింగ్స్‌లు ఆడుతూ మంచి జోరుమీదున్న ఆసీస్ ఓపెనర్లు వార్నర్ (16) ఫించ్ (8)ను పది ఓవర్లలోపే పెవిలియన్ చేర్చిన పేసర్లు కివీస్‌కు మంచి పునాది వేశారు. క్రీజులో అసౌకర్యంగా కనిపించిన ఫించ్ ఎల్బీ కాగా.. ఫెర్గూసన్ వేసిన తొలి బంతికి వార్నర్ క్యాచ్ ఔటయ్యాడు. ఆ ఓవర్ మొత్తం 145 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు విసిరిన ఫెర్గూసన్ స్మిత్ (5)ను నానా తిప్పులు పెట్టి తదుపరి ఓవర్ తొలి బంతికి బలిగొన్నాడు. కొన్ని చక్కటి షాట్లు ఆడిన స్టొయినిస్ (21) ఎక్కువసేపు నిలువలేకపోగా.. మ్యాక్స్‌వెల్ (1) ఇలా వచ్చి అలా వెళ్లాడు. దీంతో ఆస్ట్రేలియా 92 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఒకవైపు వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో క్రీజులో పాతుకుపోయిన ఖవాజా పోరాటానికి కారీ తోడవడంతో ఆసీస్ కోలుకుంది. ఈ క్రమంలో ఖవాజ 80 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. మరో వైపు కారీ ఎడాపెడా ఫోర్లతో 47 బంతుల్లో ఫిఫ్టీ మార్క్ చేరాడు. ఆరో వికెట్‌కు 107 పరుగులు జోడించాక విలియమ్సన్ బౌలింగ్‌లో కారీ ఔటయ్యాడు. కమ్మిన్స్ (23 నాటౌట్) కొన్ని విలువైన పరుగులు చేయగా.. చివరి ఓవర్లో బౌల్ట్ హ్యాట్రిక్ పడగొట్టాడు. మూడో బంతికి ఖవాజాను ఔట్ చేసిన బౌల్ట్.. ఆ తర్వాత వరుసగా స్టార్క్ (0), బెరెన్‌డార్ఫ్ (0) వికెట్లు తీసి.. ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ తీసిన తొలి న్యూజిలాండ్ బౌలర్‌గా రికార్డులకెక్కాడు.

**సంక్షిప్త స్కోర్లు: ఆస్ట్రేలియా:** 50 ఓవర్లలో 243/9(ఖవాజ 88, క్యారె 71, బౌల్ట్ 4/51, నీషమ్ 2/28), **న్యూజిలాండ్:** 33 ఓవర్లలో 120/5(విలియమ్సన్ 40, లాథమ్ 13 నాటౌట్, బెరెన్‌డార్ఫ్ 2/31, స్టార్క్ 1/17)

ప్రపంచకప్‌లో ఈ ఫీట్ సాధించిన తొలి కివీస్ బౌలర్

బౌల్ట్ (4/51)

# ఎన్‌సీఏ పగ్గాలు ద్రవిడ్‌కు

**న్యూఢిల్లీ:** భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ మరో గురుతర బాధ్యతను నిర్వర్తించబోతున్నాడు. దేశానికి మెరికల్లాంటి యువ క్రికెటర్లను అందించే జాతీయ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ) హెడ్‌గా ద్రవిడ్ వ్యవహరించబోతున్నాడు. ప్రస్తుత భారత యువ క్రికెట్ జట్లకు ప్రధాన కోచ్‌గా వ్యవహరిస్తున్న ఈ దిగ్గజం ..వచ్చే నెల 1న ఎన్‌సీఏ పగ్గాలు చేపట్టనున్నాడు. రెండేండ్ల పాటు పదవిలో కొనసాగనున్న ద్రవిడ్..దేశంలో యువ క్రికెటర్లను వెలుగులోకి తీసుకురావడంతో పాటు జూనియర్ క్రికెట్ రోడ్ మ్యాప్‌లో కీలకం కానున్నాడు. భవిష్యత్‌లో మహిళల క్రికెట్‌ను పర్యవేక్షించడానికి తోడు ఎన్‌సీఏ, జోనల్ క్రికెట్ అకాడమీల్లో కోచింగ్ బృందం నియామకంలో రాహుల్ కీలక పాత్ర పోషించబోతున్నాడు. గాయం నుంచి కోలుకునే క్రికెటర్లకు సంబంధించి పునరావాస కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షించనున్నాడు. ఎన్‌సీఏ బాధ్యతలు అందుకోబోతున్న తరుణంలో ఇప్పటి నుంచి భారత్ 'ఎ', అండర్-19 జట్లతో కలిసి సుదీర్ఘ కాలం ద్రవిడ్ ప్రయాణించే అవకాశాలు లేవని బోర్డు అధికారి పేర్కొన్నాడు. జూనియర్ క్రికెట్ టీమ్ జట్టు సహాయక బృందంలో భారత మాజీ పేసర్ పారాస్ మాంబ్రె, అభయ్ శర్మ కొనసాగనున్నారు. శనివారం జరిగిన క్రికెట్ పరిపాలకుల కమిటీ(సీవోఏ) సమావేశంలో రాహుల్ నియామకంతో పాటు పరస్పర విరుద్ధ ప్రయోజనాల అంశం చర్చకు వచ్చింది.

TET FM TM PAPER-I, II గురుకుల టీచర్స్ TGT, PGT, PET
FREE DEMO : 30-6-2019@10AM by
TET + Gurukul Intensive Batch
బాసర 8686344155 7674883883

S.I - కానిస్టేబుల్స్
నూతన బ్యాచ్ ప్రారంభం
07-07-2019 ఉ.9 గంటలకు
అక్షర స్టడీ సర్కిల్ HYD
9000373787, 9397373787

IBPS PO/CLERK | SSC CGL/CHSL
New Batches On 1st & 3rd July
RACE 9985 999900 9912 544004
www.race4job.com

గురుకుల టీచర్స్ TET FM TM Paper - I&II
TGT/PGT/PET/LIBRARIAN
S.I/కానిస్టేబుల్ FM TM
FREE DEMO: 30-06-2019 at 10.08 am
RAMAIAH Cell :8885555202 9246208422

SUNSHINE HOSPITALS
URGENTLY REQUIRED
STAFF NURSES - GNM /BSC
0-3 years experience
FRONT OFFICE / CALL CENTRE - EXECUTIVES
Graduation with Good Communication Skills
RADIOLOGIST - (Female)
MD / DMRD - Radiology
SECUNDERABAD
Contact: 79951 64386
Email:recruitment@sunshinehospitals.com
GACHIBOWLI
Contact: 91210 20363
Email: hrsplus@sunshinehospitals.com
www.sunshinehospitals.com

నమస్తే తెలంగాణ
జిందగీ
ఆదివారం 30 జూన్ 2019 WWW. NTNEWS.COM /nt.zindagi

## పట్టుబట్టలు పదిలమిలా..

**సాధారణంగా పట్టుబట్టల మీద మరకలు పడితే అంత సులువుగా వదలవు. వీటిని నూలు దుస్తుల్లా ఎడా పెడా ఉతకలేము. ఈ చిన్న జాగ్రత్తలు పాటిస్తే పట్టుబట్టలకు అంటిన మరకల్ని తొలగించుకోవచ్చు.**

- అనుకోకుండా ఒక్కోసారి పట్టుబట్టల మీద కాఫీ లేదా టీ మరకలు పడుతాయి. అలాంటి సమయాల్లో పట్టుబట్టలపై కార్బన్ టెట్రాక్లోరైడ్‌ను పూస్తే మరకలు పోతాయి. అప్పటికీ పోకపోతే వేడి నీటిలో కొద్దిగా హైడ్రోజన్ పెరాక్సైడ్ వేసి ఆ నీటితో ఉతకాలి.
- పట్టుబట్టల మీద చాక్లెట్ మరకలు పడితే వేడి నీటిలో జాడించి ఉతికితే మరకలు పోతాయి. అదే పెరుగు, వెన్న వంటి మరకలు పడితే ఆ భాగంలో ఒక చుక్క కార్బన్ టెట్రాక్లోరైడ్‌ను ఉపయోగించాలి. పట్టు చీరలను బోరు నీటితో ఉతికే వారు ఆ నీటిలో చిటికెడు బోరాక్స్ కలపాలి.
- పట్టుబట్టల మీద ఇంక్ లేదా లిప్‌స్టిక్ మరకలు పడితే ఆ భాగంలో పేపర్ టవల్‌ను ఉంచి వెనుకనుంచి డ్రైక్లీనింగ్ ద్రావణం లేదా ఆల్కహాల్ పూయాలి. మరక పూర్తిగా పోయే వరకు నీటిని వాడరాదు. అదే నెయిల్ పాలిష్ పడితే ఆ భాగం వరకు అసిటోన్‌లో ముంచితే సరిపోతుంది.
- షూ పాలిష్ మరకలు కనుక పట్టుబట్టలపై పడితే కొద్దిగా లిక్విడ్ డిటర్జెంట్ వేసి రుద్ది ఆ తర్వాత ఆల్కహాల్ పూయాలి. పట్టుబట్టల్ని సంచుల్లో కాకుండా పేపర్ లేదా కాటన్ సంచుల్లోనే ఉంచాలి. వీటిని ఉంచే చోట ఎక్కువ గాలి, కాంతి లేకుండా చూడాలి.
- పట్టుబట్టలను చెక్క లేదా కలపతో చేసిన పెట్టె లేదా బీరువాలో నేరుగా తాకేలా కాకుండా కవరులో పెట్టాలి. బట్టలు పాడవకుండా ఉంటాయి. కవర్‌లో పెడితే మరకలు పడకుండా ఉంటాయి. పట్టు బట్టలను అప్పుడప్పుడు బయటకు తీసి గాలిసోకనీయాలి. లేకుంటే ముడతలు పడిన చోట చిరుగులు పడే అవకాశం ఉంది.

**ఇంట గెలిచి రచ్చ గెలువాలని చెబుతుంటారు. కానీ, కథానాయిక అంజలి మాత్రం రచ్చ గెలిచిన తర్వాతే ఇంట్లో ప్రతిభను చాటింది. గ్లామర్ తళుకులకు దూరంగా సంప్రదాయబద్ధమైన నటనకు ఆస్కారమున్న పాత్రలతో తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో మంచి నటిగా పేరుతెచ్చుకున్నది. సమకాలీన తెలుగు చిత్రసీమలో తెలుగమ్మాయిలు రాణించలేరనే సిద్ధాంతాన్ని తిరగరాసింది అంజలి. ప్రస్తుతం తమిళంలో పలు సినిమాల్లో నటిస్తున్న ఆమె తెలుగు సినిమాలకు రెండేళ్లుగా దూరంగా ఉంటున్నది. అందుకు గల కారణాలతో పాటు హీరో జైతో ప్రేమాయణంపై అంజలి చెప్పిన కబుర్లివి..**

ప్రేమిస్తే..

# అతడెవరో నేనే చెబుతా..

**తెలుగు సినిమాలకు రెండేళ్లుగా దూరంగా ఉంటున్నారు కారణం ఏమిటి?**

- తమిళంలో చేస్తున్న సినిమాలకు ఎక్కువ రోజులు డేట్స్ కేటాయించాల్సి రావడంతో తెలుగులో విరామం వచ్చింది. ద్విభాషా సినిమాలు అయితే ఈ సమస్య ఉత్పన్నం కాదు. రెండు భాషల్లో ఒకేసారి సినిమా విడుదల అవుతుంది కాబట్టి గ్యాప్ వచ్చిన భావన కలుగదు. విజయ్ సేతుపతితో చేస్తున్న సిందుబాద్ సినిమా కోసం మూడు నెలలు కేటాయించాను. అలాగే నాడోడిగల్-2 నాయిక ప్రాధాన్య కథ కావడంతో ఎక్కువ సమయం తీసుకోవాల్సి వచ్చింది. ఒక భాషలో సినిమా చేస్తే మరో భాషలో గ్యాప్ వస్తున్నది.

**ఈ విరామంలో తెలుగులో చాలా అవకాశాల్ని తిరస్కరించినట్లు వార్తలు వినిపించాయి?**

- ప్రత్యేకంగా తెలుగులో అనే కాదు తమిళంలో కథలు నచ్చక వదులుకున్న సినిమాలు చాలా ఉన్నాయి. కొన్నిసార్లు డేట్స్ కేటాయించలేని పరిస్థితుల్లో మంచి సినిమాల్ని కాదనుకున్నాను. ఆ సినిమాలు హిట్టయిన సందర్భాలున్నాయి.

**ఈ మధ్య బరువు తగ్గి చాలా సన్నగా మారిపోయారు. కారణం ఏమిటి?**

- చాలా రోజుల నుంచి బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నాను. ఇన్నాళ్లకు అది కుదిరింది. జిమ్, కఠినమైన వర్క్ వుట్స్ వల్లే ఇది సాధ్యమైంది. బరువు తగ్గడం కోసం ప్రత్యేకంగా ఓ ట్రైనర్‌ను నియమించుకున్నాను. ప్రస్తుతం ప్రతిరోజు రెండు నుంచి మూడు గంటల పాటు జిమ్‌కు సమయం కేటాయిస్తున్నాను. అలాగే డైట్ విషయంలో ఇదివరకటితో పోలిస్తే జాగ్రత్తలు చాలా తీసుకుంటున్నాను.

**పెళ్లి చేసుకునే వయసు వచ్చిందని అనుకుంటున్నారా?**

- పెళ్లి గురించి ఆలోచించే తీరిక లేదు. పెళ్లికి ఇంకా చాలా సమయం ఉంది. ప్రస్తుతం సినిమాలపైనే పూర్తిగా దృష్టిని కేంద్రీకరించాను.

**తమిళ సినిమాలకే అధిక ప్రాధాన్యమిస్తూ తెలుగును విస్మరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి?**

- తెలుగు, తమిళం అనే భేదాలు నాకు లేవు. తమిళ సినిమాల కోసం ఎంతలా కష్టపడతానో అదే రీతిలో తెలుగు సినిమాల కోసమూ శ్రమిస్తాను. పాత్ర తీరు తెన్నులు, వాస్తవికతకు ఆ పాత్ర ఎంత మేరకు దగ్గరగా ఉంటుందన్న దానిపైనే ఎలా నటించాలన్నది ఆధారపడి ఉంటుంది. ఎక్కువ కష్టమేమీ లేకుండా సినిమాలు చేస్తానంటే ఎవరూ అంగీకరించరు. అలా చేస్తే నా సినిమాల్ని ప్రేక్షకులు చూడటానికి ఇష్టపడరు.

**ప్రస్తుతం తెలుగులో వస్తున్న సినిమాలపై మీ అభిప్రాయమేమిటి?**

- ఇతర భాషల్లోనే మంచి సినిమాలు రూపొందుతున్నాయి తెలుగులో రావడం లేదనేది అవాస్తవం. అందరి అభిప్రాయాలు ఒకేలా ఉండవు. తెలుగులో కథాబలమున్న సినిమాలు రావనే నమ్మకం కొందరిలో బలంగా స్థిరపడిపోయింది. ప్రస్తుతం ఆ ధోరణిలో మార్పులు కనిపిస్తున్నాయి. నాయకానాయికలకు సమప్రాధాన్యాన్నిస్తూ తెలుగులో విభిన్నమైన ఇతివృత్తాలతో సినిమాలు రూపొందుతున్నాయి. కథలను నమ్మే సినిమాల్ని తెరకెక్కించే ప్రయత్నాలు పెరుగడంతో పాటు అలాంటి సినిమాల్ని ప్రేక్షకులు ఆదరిస్తున్నారు.

**సమకాలీన కథానాయికలతో ఉన్న పోటీ వల్లే మీరు కెరీర్‌లో వెనుకబడిపోయారని అనుకోవచ్చా?**

- కథానాయికల మధ్య పోటీ ఉంటుందనే మాటను నమ్మను. కెరీర్ తొలినాళ్ల నుంచి సమంత, శృతిహాసన్‌తో పాటు అందరు కథానాయికలతో పనిచేశాను కాబట్టి వారందరినీ నాకు పోటీగా ఎప్పుడూ భావించలేదు. వారిని నా స్నేహితురాళ్లుగానే భావిస్తాను. పోటీతత్వాన్ని గురించి మాట్లాడడం నచ్చదు. ఆ సందర్భం ఎదురైతే మౌనంగానే ఉంటాను. ఇండస్ట్రీలో ఎవరికి దక్కాల్సిన అవకాశాలు వారినే వరిస్తాయి. ఇతరులు చేయాల్సిన పాత్రలు నాకు రావాలని ఆశపడడంలో అర్థం లేదు.

**అంజలి అంటే హారర్ సినిమాల స్టార్ అనే ముద్రపడిపోయింది. దానిని ఎలా స్వీకరిస్తున్నారు?**

- ఆ ముద్ర మంచిదేనని అనుకుంటున్నాను. నాకంటూ ఓ బ్రాండ్‌ను సృష్టించుకున్నందుకు గర్వమే.

**తమిళ హీరో జైతో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి?**

- రిలేషన్‌షిప్‌లో ఉన్నానని నేను ఏ రోజూ చెప్పలేదు. సోషల్‌మీడియాలో చాలా ఫొటోలు పోస్ట్ చేస్తాను. అలాగని వారందరితో అనుబంధం ఉన్నట్లు కాదు. ఎవరినైనా ప్రేమిస్తే అతడి పేరును ప్రపంచానికి నేనే స్వయంగా వెల్లడిస్తాను.

**అనుష్కతో కలిసి ప్రస్తుతం సైలెన్స్ సినిమాలో నటిస్తున్నారు. ఆ సినిమాను అంగీకరించడానికి కారణం ఏమిటి?**

- అంజలి అంటే హోమ్లీగర్ల్ అనే ఇమేజ్ ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయింది. ఆ ఇమేజ్ చట్రాన్ని దాటి చేస్తున్న సినిమా ఇది. మల్టీస్టారర్ సినిమా అంటే కొన్ని పరిమితులు ఉంటాయి. అవన్నీ చూసుకున్న తర్వాతే సినిమాను అంగీకరించాను. థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అనుష్క, మాధవన్‌తో పాటు పలువురు హాలీవుడ్ నటులు కీలక పాత్రలను పోషిస్తున్నారు.

**బిజీ షెడ్యూల్‌లో ఎప్పుడైనా సొంత ఊరికి వెళుతుంటారా?**

- సొంత ఊరికి చాలా అరుదుగా వెళుతుంటాను. షూటింగ్‌ల కారణంగా వెళ్లడం కుదరడం లేదు. అమ్మ వైజాగ్‌లో ఉంటుంది. తన దగ్గరకు వెళుతుంటాను.

**మీకు ఇష్టమైన జోనర్?**

షూటింగ్‌ల నుంచి కాస్త విరామం దొరికినా సినిమాలు చూస్తాను. హారర్ థ్రిల్లర్ నా ఫేవరేట్‌జోనర్. అవి బోర్ కొడితే ప్రేమకథలకు ప్రాధాన్యమిస్తాను. అలాగే వెబ్‌సిరీస్‌లు చూస్తుంటాను. పుస్తకాలు చదవడంపై పెద్దగా ఆసక్తి లేదు.

ఫొటో: సత్తిబాబు

**'హార్ట్‌ఎటాక్' చిత్రం ద్వారా తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసింది తమిళ సొగసరి అదాశర్మ. అందం, అభినయం కలబోతగా యువతరం హృదయాల్ని దోచుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు దక్షిణాది సినిమాలతో పాటు బాలీవుడ్‌లో కూడా సత్తా చాటుతున్నది. ఆమె కథానాయికగా నటించిన తాజా చిత్రం 'కల్కి' ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది. ఈ సందర్భంగా ఆమె చెప్పిన విశేషాలు**

**'కల్కి' చిత్ర కథాంశంలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలేమిటి?**

ప్రశాంత్‌వర్మ దర్శకత్వం వహించిన 'అ!' సినిమా నాకు బాగా నచ్చింది. సంక్లిష్టమైన కథలో భావోద్వేగాల్ని మేళవించి అద్భుతమైన సినిమాగా తీర్చిదిద్దారు. దర్శకుడి సృజనాత్మకకు అద్దం పట్టిన చిత్రమది. తెలుగు సినిమాను మరో మెట్టెక్కించిన సినిమా అనిపించింది. అందుకే ప్రశాంత్‌వర్మ 'కల్కి' చిత్ర కథ చెప్పగానే వెంటనే అంగీకరించాను.

**'క్షణం' తర్వాత తెలుగులో చాలా విరామం తీసుకోవడానికి కారణం?**

'క్షణం' చిత్రం ద్వారా నటిగా నాలో నిగూఢమైన ప్రతిభను ప్రదర్శించే అవకాశం దక్కింది. ఆ సినిమా అనంతరం కథాంశాల ఎంపికలో నా పంథా పూర్తిగా మారింది. వాణిజ్య అంశాలున్న సినిమాలు చేసినా.. కథలో నవ్యత ఉండాలని నిర్ణయించుకున్నాను. కథానాయిక అంటే ఏవో నాలుగు పాటలు, కొన్ని సన్నివేశాలకు పరిమితం కాకుండా కథాగమంలో కీలకంగా ఉంటేనే సినిమా చేయాలని భావించాను. అందుకే తెలుగులో కొంత గ్యాప్ వచ్చింది.

**'కల్కి'లో మీరు పోషించిన డాక్టర్ పద్మ పాత్రకు ఎలాంటి స్పందన లభిస్తున్నది?**

నా కెరీర్‌లో వైవిధ్యమైన పాత్ర ఇది. ఇప్పటివరకు నేను డాక్టర్ పాత్రను పోషించలేదు. తెలుగు సినిమా కథానాయికగానే చాలావరకు చలాకీతనం, అల్లరి మేళవించిన పాత్రలే స్ఫురణకు వస్తాయి. కానీ ఈ సినిమాలో అందుకు భిన్నంగా సెటిల్డ్ పర్‌ఫార్మెన్స్ కలిగిన పాత్ర దొరికింది. 'కల్కి' చిత్ర కథ 80వ దశకంలో నడుస్తుంది కాబట్టి.. ఆ టైమ్‌లో రూపొందిన కొన్ని తెలుగు, హిందీ చిత్రాల్ని బాగా పరిశీలించాను. డాక్టర్స్ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా సహజమైన అభినయాన్ని కనబరిచాను.

**సీనియర్ కథానాయకుడు రాజశేఖర్‌తో పనిచేయడం ఎలాంటి అనుభూతినిచ్చింది?**

పోలీస్ పాత్రలు అంటే రాజశేఖర్ గుర్తొస్తారు. ఇందులో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ఆయన అద్భుతమైన నటనను కనబరిచారు. సెట్స్‌లో చాలా ఫ్రెండ్లీగా ఉండేవారాయన. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసేవారు. సీనియర్స్‌తో పనిచేయడం వల్ల నటనాపరంగా మరింత పరిపూర్ణత కనబరచడానికి అవకాశం లభిస్తుంది.

**దక్షిణాదితో పాటు హిందీలో కూడా సత్తా చాటుతున్నారు. మీ సినీ ప్రయాణాన్ని విశ్లేషించుకుంటే ఏమనిపిస్తుంది?**

చిన్నతనం నుంచే నాకు నటన అంటే పాషన్ ఉండేది. స్కూలింగ్ అయిపోగానే '1920' చిత్రం ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేశాను. ఆ సినిమాలో నా పాత్రకు మంచి ప్రశంసలు లభించాయి. ఇక అక్కడి నుంచి నా సినీప్రయాణం నేను అనుకున్న విధంగా సాగుతున్నది. సినిమాల్లో రాణించాలని ఎంతోమంది అనుకుంటారు. కానీ అందరూ సక్సెస్ కాలేరు. నాకు అలాంటి అపూర్వ అవకాశం దక్కింది. నా వృత్తి ఎప్పుడూ బోర్‌గా అనిపించదు. నేను ప్రతి రోజునూ ప్రేమిస్తాను. ఎంత బిజీ షెడ్యూల్స్ ఉన్నా విసుగు లేకుండా పనిమీదే దృష్టిపెడతాను. అదే నా విజయరహస్యంగా భావిస్తాను.

**తెలుగు చిత్రసీమలో అవకాశాలు ఎలా ఉన్నాయి?**

తెలుగులో 'హార్ట్‌ఎటాక్' తో నా కెరీర్ ఆరంభమైంది. పూరి జగన్నాథ్ వంటి స్టార్ డైరెక్టర్ చిత్రం ద్వారా తెలుగుతెరకు పరిచయం కావడం కెరీర్‌కు ఎంతో ఉపకరించింది. 'క్షణం' చిత్రం నటిగా నాకు గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ సినిమాలో నా అభినయాన్ని చాలామంది ప్రశంసించారు. ప్రస్తుతం 'కల్కి'లో కూడా పద్మ పాత్ర బాగుందని మెచ్చుకుంటున్నారు. తెలుగులో ఓ సినిమా అంగీకరించాను. సెప్టెంబర్‌లో సెట్స్ మీదకు వెళ్తుంది. అయితే ఆ సినిమా వివరాల్ని ఇప్పుడే చెప్పడం ఇష్టం లేదు. వివిధ భాషా చిత్రాల్లో నటిస్తున్నప్పటికీ తెలుగు నా ప్రాధాన్య క్రమంలో మొదటి వరుసలోనే ఉంటుంది. నా పట్ల తెలుగు ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమాభిమానాల్ని ఎప్పటికీ మర్చిపోలేను.

**సినిమాల ఎంపికలో మీరు ఎలాంటి అంశాలకు ప్రాధాన్యమిస్తారు?**

కెరీర్ ఆరంభంతో పోల్చుకుంటే కథల ఎంపికలో ఇప్పుడు ఎంతో పరిణితితో ఆలోచిస్తున్నాను. నా కెరీర్‌కు సినిమా ఎంతవరకు దోహదం చేస్తుందనే విషయంపై ఎక్కువగా దృష్టిపెడుతున్నాను. కమర్షియల్ సినిమాల్లో కూడా కథాపరంగా వైవిధ్యం ఉంటేనే అంగీకరిస్తున్నాను. కథను మలుపుతిప్పే కీలక పాత్ర దొరికితే.. నిడివి తక్కువైనా ఒప్పుకుంటున్నాను. సమస్యల్ని చర్చించే మహిళా ప్రధాన చిత్రాలు చేయాలని అనుకుంటున్నాను.

**ప్రస్తుతం ఏ సినిమాలు చేస్తున్నారు?**

హిందీలో కమాండో-2, బైపాస్‌రోడ్, మాన్ టూ మాన్..సినిమాలు చేస్తున్నాను. కమాండో-2 చిత్రంలో భావనారెడ్డి అనే తెలుగు అమ్మాయి పాత్రలో కనిపిస్తాను. హిందీ చిత్రంలో తెలుగమ్మాయి పాత్రలో కనిపించడం థ్రిల్లింగ్‌గా అనిపిస్తున్నది. మాన్ టూ మాన్ చిత్రం ఓ ప్రయోగాత్మక కథాంశం. నా కెరీర్‌లో వినూత్న కథా చిత్రంగా మిగిలిపోతుందనే నమ్మకం ఉంది.

**తదుపరి సినిమా విశేషాలేమిటి..?**

'హాలీడే' పేరుతో తొలిసారి ఓ వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నాను. పెళ్లి కుదుర్చుకున్న ఓ అమ్మాయి విహారయాత్ర చేయాలని సంకల్పిస్తుంది. ఆమెకు అమ్మాయిల్లో ఎవరూ ఫ్రెండ్స్ ఉండరు. దాంతో తన చిన్ననాటి మిత్రులైన ముగ్గురు యువకులతో విహారయాత్రకు బయలుదేరుతుంది. ఆ ప్రయాణంలోని అనుభూతులు, భావోద్వేగాలేమిటన్నది హృద్యంగా సాగుతుంది.

... సినిమా డెస్క్

నమస్తే తెలంగాణ
సింగిడి
[ కరీంనగర్ ]
ఆదివారం 30 జూన్ 2019

## మొదటి పోటీకే కిరీటం!

ఆస్ట్రేలియా అంటేనే అందగత్తెలకు నిలయం. అందులోనూ మిస్ యూనివర్స్ ఆస్ట్రేలియా పోటీలు. ఆ పోటీల ప్రకటన వెలువడిందే మొదలు.. ఆ దేశంలో ఉన్న అందగత్తెలందరూ పోటీలకు సిద్ధమయ్యారు. అప్పటికే మెల్‌బోర్న్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జాబ్స్, ప్రెసింకట్స్ అండ్ రీజియన్స్‌లో విధులు నిర్వర్తిస్తున్న ప్రియా సెరావో కూడా పాల్గొనాలనుకున్నది. ఈ పోటీల్లో పాల్గొంటే కనీసం అనుభవమైనా వస్తుంది. ఈసారి వచ్చే పోటీల్లో గట్టి పోటీ ఇవ్వొచ్చు అనుకొని సెలెక్షన్స్‌కు వెళ్లింది. అక్కడ తన అందం, అభినయం చూసి మిస్ యూనివర్స్ ఆస్ట్రేలియా పోటీలకు ఎంపిక చేశారు నిర్వాహకులు. ఆ దేశ నలుమూలల నుంచి 26 మంది సుందరాంగులు పోటీలకు ఎంపికయ్యారు. ఆ పోటీల్లోని అన్ని విభాగాల్లో పైచేయి సాధించింది ప్రియా. ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాకు చెందిన 26 మందిని వెనక్కి నెట్టి కిరీటాన్ని ఎగరేసుకుపోయింది. మన దేశానికి చెందిన ప్రియా కుటుంబం ఆస్ట్రేలియాలో స్థిర నివాసం ఏర్పచుకున్నది. కర్ణాటకలోని మెల్మన్నీ పట్టణంలో పుట్టింది. ఆ తర్వాత ఒమన్‌లో చదువు కొనసాగించింది. తర్వాత ఆస్ట్రేలియాలో లా అండ్ పబ్లిక్ పాలసీ చదివి, ప్రభుత్వ ఉద్యోగం సంపాదించింది. 26 యేండ్ల ప్రియా సెరావో చదువుల్లోనూ టాపే. అందుకే రెండు యూనివర్సిటీల నుంచి న్యాయ విద్య పట్టా పుచ్చుకున్నది. పగలు విధులకు హాజరవుతూనే.. రాత్రిళ్లు పోటీల కోసం కష్టపడింది ప్రియా. మొదటి ప్రయత్నంలోనే తన కష్టానికి ప్రతిఫలం దక్కడంతో ఆమె ఆనందానికి అవధులు లేవు. ఈ పోటీలో గెలుపొందుతాననే నమ్మకం లేకపోవడం వల్ల.. తన కుటుంబ సభ్యులను తీసుకురాలేదు. మొత్తానికి విజేతగా నిలవడంపట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నది.

భారత సంతతికి చెందిన ప్రియా సెరావో 'మిస్ యూనివర్స్ ఆస్ట్రేలియా-2019' కిరీటం గెలుచుకున్న సంగతి తెలిసిందే. అయితే తాను పాల్గొన్న మొదటి పోటీలోనే ప్రతిష్టాత్మకమైన కిరీటం గెలుచుకోవడం చాలా గొప్ప విషయం. ఈ ప్రతిష్టాత్మక పోటీలకు ప్రియా ఎలా కష్టపడిందో తెలుసా?

# ఈయనది దారం లాంటి నటన

**అన్నిటికీ అన్నీ కుదిరినై. అందిరి జీవితాల్లో ఎదురయ్యే సంఘర్షణలను 'మల్లేశం' సినిమా కండ్లకుగట్టింది. ఆకట్టుకుంది, ఆసక్తిగొల్పింది. అందరి గుండెల్నీ హత్తుకుంది. కారణం కథలో బలం. అలాంటి బలం.. దర్శకుని ప్రతిభకు పదును పెట్టిస్తుది. బృందంలో నమ్మకాన్ని కల్గిస్తుది. సినిమాపై ధైర్యాన్ని పెంచుతది. ఈ రకమైన సినిమా నటుల్లో సహజత్వం కన్పిస్తది. అప్పడే పాత్రకు ప్రాణం అస్తది. ఇట్లాంటి నటులే ఈ సినిమాలో కన్పిస్తరు. తండ్రి పాత్రలో 'నరసింహులు'గా నటించి ఆ పాత్రకు ప్రాణం తెచ్చిండ్రు 'చక్రపాణి ఆనంద'. ఇప్పడు అందరి ప్రసంశలూ అందుకుంటుండ్రు. ఈ సందర్భంగా ఆయన గురించి 'సింగిడీ'కథనం.**

77

మల్లేశం సినిమా ప్రివ్యూ షోకు కేటీఆర్ హాజరయ్యారు. వారితో కలిసి మేమూ చూశాం. సినిమా అయిపోయాక కేటీఆర్‌కు మిత్రులు ఏలె లక్ష్మణ్ నన్ను పరిచయం చేశారు. అప్పుడు కేటీఆర్ 'ఇంత సహజంగా ఎలా చేయగలిగారు' అన్నారు. చాలా సంతోషం వ్యక్తం చేశారు. అక్కడే డైరెక్టర్ నందిని రెడ్డి కూడా ఉన్నారు. నన్ను గమనించి నా దగ్గరకు వచ్చి పలకరించారు. తర్వాత ప్రొడ్యూసర్ సురేశ్ బాబు అభినందించారు. మా దర్శకులు, చిత్రబృందం ఎంతో కొనియాడారు. సినిమా రిలీజ్ తర్వాత అద్భుతమైన స్పందన వచ్చింది. చాలా మంది కాల్ చేశారు. గుమ్మడి, ఎస్వీఆర్‌లను గుర్తుచేశావ్ అన్నారు. కొందరైతే నానా పటేకర్ స్థాయిలో నటించినట్టు చెప్పారు. వీర శంకర్, ప్రొడ్యూసర్ ఎస్ రంగినేని వారు స్పందించారు. ఇదంతా ఆనందాన్ని కలిగించింది. ఇంకా నటించాలనే ఆసక్తిని పెంచింది. చిత్ర పరిశ్రమలో ప్రముఖ దర్శక నిర్మాత అల్లాణి శ్రీధర్ ప్రోత్సాహాన్ని మర్చిపోలేను. ఆయన మొదటి నుంచి నా వెన్నంటే ఉన్నారు. చాలా విషయాల్లో నన్ను ప్రోత్సహించారు. ఈ సినిమా కోసం నన్ను ప్రోత్సహించిన ఏలె లక్ష్మణ్, దర్శకులు రాజ్, యాక్టింగ్ ట్రైనర్ మహేశ్‌కు, చిత్ర బృందానికి నా కృతజ్ఞతలు. మేం అంతా కుటుంబం లెక్క కలిసి పని చేశాం..

**నమ్మలేకపోయాను..**

**గాలిపటం** ఎగరడానికి దారం ఎంత ముఖ్యమో కథను నడిపించడానికి నటీనటులూ అంతే ముఖ్యం. తమ నటనతో ప్రేక్షకుల మనసు దోచేయగలగాలి. హావభావాలతో, కండ్లతోనే ఎన్నో భావాలతో ప్రేక్షకులను కట్టిపడేయాలి. కథతో పాటు ప్రేక్షకుల్నీ నడిపించాలి. అట్లనే చేసిండు తండ్రి పాత్రలో 'చక్రపాణి'. అచ్చం మల్లేశం లాగానే మధ్య తరగతి కుటుంబం నుంచి అచ్చిన ఆయన నటనలో ఒదిగిపోయిండ్రు. దాదాపు 25 యేండ్ల కిందట చిత్రపరిశ్రమకు అచ్చి వివిధ సినిమాల్లో మంచి పాత్రల్లో నటించిండ్రు. మధ్యలో కొంత కాలం అవకాశాలు రాలేదు. అయిన నటన కోసం తన ప్రయత్నాలను మానలేదు. నటన మీద ఆయనకున్న అమితమైన ఆసక్తి చాలా రోజుల తర్వాత 'మల్లేశం'లో అవకాశాన్ని తెచ్చిపెట్టింది. తండ్రి పాత్రలో నటించి ప్రతిభను కనబర్చిండ్రు. ముప్పయేండ్ల సంది ఆయన అనుభవాలు, ప్రయత్నాలన్నిటి గురించీ ఇట్లా చెప్పిండ్రు..

### మారుమూల ఊరు నుంచి..

'మాది మిర్యాగలగూడ దగ్గర కొండ్రాపోల్ గ్రామం. చాలా చిన్న ఊరు. నాకు ఇద్దరు కూతుర్లు. నాకు చిన్నప్పటి నుంచీ నటన అంటే ఇష్టముండె. అప్పుడే పదో తరగతి కంటే ముందే హైదరాబాద్ వచ్చినం. ఇక్కడే చదువుకున్న. అట్లనే సినిమాల్లో నటించడానికి ప్రయత్నాలు చేసిన. ఆర్థికంగా వెనుకబడి ఉన్నా, సినిమావాళ్లతో సంబంధాలు లేకున్నా నా ప్రయత్నాలు మానలేదు.

### తొలి చిత్రంలోనే ప్రశంసలు అందాయి..

అప్పుడు 1990. బి.నరసింగ్‌రావు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'దాసి'లో నేను నటించాను. ఆ సినిమా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను అందుకున్నది. అప్పట్లో అందులో నా నటన నాకు మంచి పేరు తెచ్చింది. దొర బావమరిది పాత్ర పోషించాను. అది చూసి చాలా మంది ప్రశంసించారు. అక్కడ నుంచే నటన మీద మరింత పట్టుదల పెరిగింది. తర్వాత కొన్నాండ్లు ఏడెనిమిది సినిమాల్లో ప్రాధాన పాత్రల్లో నటించాను. వాటికీ మంచి గుర్తింపు వచ్చింది. తర్వాత కొన్ని రోజులు సరైన అవకాశాలు రాలేదు. నా పనిలో నేను నిమగ్నం అయ్యాను. అప్పుడప్పుడూ అవకాశాలు వచ్చేవి. అయినా నటన మీద ఆసక్తి, ప్రయత్నాలు మాత్రం వదులుకోలేదు.

### మార్చేసిన 'మల్లేశం'

ఎన్నో ప్రయత్నాలు కొనసాగిస్తున్న క్రమంలో 'మల్లేశం' సినిమా గురించి తెలిసింది. నా గురించి తెలిసిన ఏలె లక్ష్మణ్ ఈ సినిమాలో తండ్రి పాత్ర గురించి చెప్పారు. 'కచ్చితంగా నువ్వు అయితేనే బాగుంటుందని' ఆడిషన్స్‌కు హాజరవడానికి సాయం చేశాడు. ఆడిషన్స్‌లో నా ప్రతిభ చూసి డైరెక్టర్ రాజ్ రాచకొండ మెచ్చుకున్నారు. షూటింగ్‌లోకి దిగాకా అందిరితో చాలెంజింగ్‌గా అనిపించింది. చాలా సందర్భాల్లో పలు సన్నివేశాల్లో నటన చూసి మా దర్శకులు నన్ను అభినందించేవారు. ఎందుకంటే కథ నన్ను అంతగా ప్రభావితం చేసింది. కేవలం నన్నే కాదు. దర్శకులను, చిత్ర బృందాన్ని ప్రభావితం చేసింది. దర్శకులు కథ నడిపించిన తీరు మమ్ములను ఆ పాత్రలోకి ప్రవేశించేలా చేసిందని చెప్పాలి. కథ అధ్యయనం కోసం ఆయన కృషి, చిత్రీకరణ కోసం బృందం శ్రమ వృథా కాలేదు. కథకు తగ్గ యాస, సామాజిక పరిస్థితులు, పాత్రలు, వాతావరణం సృష్టించారు. మమ్మల్ని కొత్త జీవితంలోకి తీసుకెళ్లినట్టు అనిపించింది. చిత్రంలో ప్రియదర్శి, ఝాన్సీ తమ పాత్రల్లో అద్భుతంగా నటించారు. వారితో పోటీ పడుతూ నటించడం నాకూ చాలెంజింగ్‌గా అనిపించింది. ఫలితంగా చాలామంది ప్రశంసించారు.

### మల్లేశం కండ్లలో నీళ్లు ఆగలేదు..

సినిమా చూసి సీట్లో నుంచి వచ్చిన మల్లేశం.. నా చేతిలో చేయివేసి 'అన్నా ఎంత బాగా చేశావ్. మా నాన్నను గుర్తు చేశావ్. ముప్పై ఏండ్ల కింద ఎట్లుండెనో అట్లనే అనిపించింది' అని కన్నీళ్లు పెట్టుకున్నారు. మల్లేశం వాళ్ల కూతురు కూడా ఏడ్చేసింది. అప్పుడు అనిపించింది. ఒక పాత్ర ద్వారా ఇంత మందిని ప్రభావితం చేయగలమా అని, బయోపిక్ ఎవరిదో వారే వచ్చి నా పాత్ర పట్ల ఎమోషనల్ అవడం నటునిగా నాకు ఇంకేం కావాలి.

**వినోద్ మామిడాల** ● రాజేశ్ నర్రా

### ఇంకా నటించాలనుంది

ఇప్పుడు పూర్తి స్థాయిలో నటనకు నేను అంకితం అవ్వాలనుకుంటున్నా. నటనకు ప్రాధాన్యం ఉండే ప్రాతలు చేస్తా. పాత్రను అర్థం చేసుకొని లీనమై నటించగలుగుతాను. ప్రస్తుతం ఓ సినిమాలో విజయ్ దేవరకొండకు తండ్రిగా నటిస్తున్న. అట్లాగే విరాట పర్వం, స్పెషల్, ఏబీసీడీ సినిమాల్లో నటించాను. అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంచి నటునిగా పేరు తెచ్చుకోవాలన్నదే నా కోరిక.

## ట్రెండీ బ్యాగుల బామ్మ!

**89 యేండ్ల వయసులో ఉన్న వృద్ధులు ఎలా ఉంటారు? బాధ్యతలన్నీ పూర్తి చేసి, అలసిన శరీరం, మతిమరుపు, ఆరోగ్యపరమైన సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. కానీ ఈ బామ్మ మాత్రం చాలా ట్రెండీ. ఆ వయసులో కూడా ఆన్‌లైన్‌లో పాత్లీ బ్యాగుల వ్యాపారాన్ని ప్రారంభించి.. సక్సెస్ ఫుల్ బిజినెస్ ఉమెన్‌గా మారింది.**

అసొంలోని దుబ్రీకి చెందిన లతిక చక్రవర్తి అనే వృద్ధురాలికి వయసు మళ్లినా.. ఆమె ఆలోచన మొత్తం నేటి ఫ్యాషన్ ప్రపంచం చుట్టే తిరుగుతున్నది. అందుకే నేటి స్మార్ట్ ట్రెండ్‌కు తగ్గట్లుగా పలు మోడళ్లలో బ్యాగులు తయారు చేస్తూ.. వృద్ధాప్యంలోనూ సంపాదిస్తున్నది. లతికకు వివిధ వస్త్రాలను సేకరించడం హాబీ. ఆమె భర్త సర్వే ఆఫ్ ఇండియాలో ఉద్యోగి కావడంతో దేశంలోని వివిధ ప్రాంతాలకు తరచూ మారుతూ ఉండాల్సి వచ్చేది. దీనివల్ల ఆయా ప్రాంతాలకు చెందిన ప్రత్యేకమైన చీరలు, వస్త్రాలను కొనుగోలు చేసి భద్రపరచుకొనేవారు. కొన్నాళ్లు గడిచిన తర్వాత తాను సేకరించిన చీరలను మళ్లీ ఉపయోగించాలని అనుకున్నారు. వాటితో తన పిల్లలకు దుస్తులు, స్వెట్టర్లు కుట్టేవారు. మనవళ్లు, మనవరాండ్లకు వాటితోనే బొమ్మలు తయారు చేసేవారు. ఐదేండ్ల క్రితం తన కోడలి చీరెకు మ్యాచింగ్ పొత్లీ బ్యాగ్ తయారు చేసింది. దాన్ని అందరూ మెచ్చుకోవడంతో తన పాత చీరెలతో పొత్లీ బ్యాగులు తయారుచేసి అమ్ముతున్నది. లతిక బ్యాగులకు ఫ్యాషన్ ప్రపంచంలో డిమాండ్ బాగా ఎక్కువ. జర్మనీ, న్యూజిలాండ్, ఒమన్ వంటి దేశాలనుంచి సైతం ఆమెకు ఆర్డర్లు వస్తున్నాయి.

## ఫ్యాషన్ గొడుగులు

**వర్షాకాలం వచ్చేసింది.. ఇకనుంచి బయటకు వెళ్లాలంటే తడుస్తామేమోనన్న భయం. గొడుగు తీసుకెళ్దామంటే సౌకర్యంగా ఉండదు. గట్టిగా గాలి వస్తే ఎగిరిపోవచ్చు. ఇక బైక్ మీద వెళ్లాలన్నా ఇబ్బందిగా ఫీల్ అవుతుంటాం. అయితే ఇకపై వర్రీ కావాల్సిన పనిలేదు. డ్రోన్ గొడుగులు, టోపీ గొడుగులు వచ్చేశాయ్.**

పాత గొడుగులకు కాలం చెల్లింది. కొత్తగా క్యాప్ అంబరిల్లాలు వచ్చాయి. ఇవి చూడ్డానికి చాలా సింపుల్‌గాను, సౌకర్యవంతంగా, తక్కువ బరువుతో ఉండడంతో చాలా మంది వీటిపై ఆసక్తి చూపుతున్నారు. వీటిని ధరిస్తే ఫ్యాషన్‌గానూ ఉంటున్నది. అంతే కాకుండా వీటిని క్యారీ చేయడం ఎంతో తేలిక. ఈ క్యాప్ అంబరిల్లాలపై మహీంద్ర కంపెనీ అధినేత ఆనంద్ మహీంద్రా ఇటీవల ట్వీట్ చెయ్యడంతో నెటిజన్లు వీటిపై ఆసక్తి చూపుతున్నారు. ఎప్పుడూ ఆసక్తికరమైన వీడియోలు, ఫొటోలతో ట్విట్టర్‌లో యాక్టివ్‌గా ఉండే ఆనంద్ మహీంద్రా క్యాప్ అంబరిల్లా కొత్త వీడియోతో ముందుకొచ్చారు. 'ఇదిగో టోపీ గొడుగులు వచ్చాయ్ చూడంటి' అంటూ ట్వీట్ చేశాడు. ఈ సరికొత్త టోపీ గొడుగు.. తల భాగం నుంచి భుజాల వరకు కప్పి ఉంటుంది. వర్షం వచ్చినా తడిసే బాధ ఉండదు. డ్రోన్ గొడుగులు బ్లూటూత్ సాయంతో నడుస్తుంటాయి. ఒక వేళ బ్లూటూత్ పనిచేయకపోయినా హ్యాట్ అంబరిల్లా చక్కగా పనిచేస్తుందని ఆయన ట్వీట్ చేశారు. డ్రోన్ అంబరిల్లా కంటే.. టోపీ గొడుగులు ఎంతో బెటర్ అని ఆనంద్ మహీంద్రా ఈ వీడియోను ట్వీట్ చేశారు.

## నెట్టింట మెన్ ఇన్ ఆరెంజ్!

**క్రికెట్ ప్రపంచకప్‌లో ఇవాళ ఇంగ్లండ్‌తో జరగబోయే మ్యాచ్‌కు టీమిండియా ఆరెంజ్ డ్రెస్‌లో దిగనున్నది. ఈ డ్రెస్‌పై నెట్టింట మిశ్రమ స్పందన వస్తున్నది. సోషల్ మీడియాలో ఎక్కువ శాతం ప్రశంసల జల్లు కురుస్తున్నది.**

ఇవాళ టీమిండియా 'మెన్ ఇన్ బ్లూ' కాదు.. ఆరెంజ్! నీలి రంగు డ్రెస్సుల్లో ఎప్పుడూ దర్శనమిచ్చే మన క్రికెట్ జట్టు ఇప్పుడు 'మెన్ ఇన్ ఆరెంజ్'గా మారిపోయింది. ఐసీసీ వరల్డ్ కప్‌లో భాగంగా మన క్రికెట్ జట్టు ఆరెంజ్ రంగు జెర్సీ ధరించబోతున్న విషయం తెలిసిందే. కొత్త జెర్సీలను శుక్రవారం అధికారికంగా విడుదల చేశారు. ఆ జెర్సీ బ్లూ, ఆరెంజ్ రంగుల మిళితంతో చూడముచ్చటగా ఉందనే ప్రశంసలు ఓవైపు వినిపిస్తుండగా.. సోషల్ మీడియాలో వీటిపై జోకులు పేలుతున్నాయి. కాగా, ఐసీసీ నిబంధనల ప్రకారం రెండు జట్లు ఒకే రంగు జెర్సీలను ధరించడానికి వీల్లేదు. దీంతో ఆతిథ్య ఇంగ్లండ్ బ్లూ జెర్సీనే ధరిస్తుండగా.. భారత్ మాత్రం వేరే రంగు జెర్సీని ధరించాల్సి ఉంది. దీనిలో భాగంగా బీసీసీఐ కోరిక మేరకు టీమిండియాకు ఆరెంజ్ రంగు జెర్సీని కేటాయించింది ఐసీసీ. దీంతో టీమిండియా స్పాన్సర్ నైకీ.. కొత్త జెర్సీలను సిద్ధం చేసింది. ఇక, కొత్త జెర్సీలను ధరించిన కోహ్లీసేన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయాయి. ముదురు నీలం రంగుతో పాటు నారింజ రంగు కూడా జోడించిన ఈ జెర్సీలపై ఓవైపు ప్రశంసలు కురుస్తుండగా.. మరోవైపు స్విగ్గీ డెలివరీ బాయిస్ డ్రెస్‌ను పోలిఉందంటూ జోకులు పేల్చుతున్నారు నెటిజన్లు.

### సుడోకు

**డైలీ సుడోకు 77 సమాధానం**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 8 | 3 | 7 | 5 | 2 | 1 | 4 | 6 | 9 |
| 6 | 5 | 9 | 4 | 7 | 3 | 2 | 8 | 1 |
| 1 | 4 | 2 | 8 | 6 | 9 | 7 | 3 | 5 |
| 7 | 6 | 1 | 9 | 5 | 8 | 3 | 2 | 4 |
| 9 | 2 | 4 | 6 | 3 | 7 | 5 | 1 | 8 |
| 3 | 8 | 5 | 1 | 4 | 2 | 6 | 9 | 7 |
| 4 | 9 | 6 | 2 | 1 | 5 | 8 | 7 | 3 |
| 2 | 1 | 3 | 7 | 8 | 4 | 9 | 5 | 6 |
| 5 | 7 | 8 | 3 | 9 | 6 | 1 | 4 | 2 |

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

**డైలీ సుడోకు -78**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 8 | | 3 | | 6 | | |
| | 1 | | 7 | | 5 | | | |
| 2 | 6 | | | | | 4 | | |
| | | | 1 | | | | | 9 |
| | 5 | | 6 | | 9 | | 7 | |
| 8 | | | | | 3 | | | |
| | | 6 | | | | | 4 | 5 |
| | | | 5 | | 6 | | 9 | |
| | | 3 | | 4 | | 7 | | |

### ట్వీట్




**'జంగిల్.. ద మూవీ' ఫస్ట్ లుక్ విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. ఎన్నో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌తో పోస్టర్ చాలా అద్భుతంగా ఉంది.**

**విజయ్ ఆంటోని**
@vijayantony

విజయ్ ఆంటోనీని ట్విట్టర్‌లో ఫాలో అవుతున్నవారి సంఖ్య

**4,64,310**

### కామన్‌మ్యాన్ వాయిస్

చీకటి లేకుండా చుక్కలు వెలుగలేవు. కష్టాల్లేకుండా జీవితం గెలువలేం.
– S S Reddy Kyatham

ఈ విశ్వాన్ని సృష్టించింది 'నేనే' అయినప్పుడు ఈ నదులు, నదీ గర్భం, కరకట్ట అక్రమ భవనాలు ఏమిటీ అజ్ఞానం?
– Murali Buddha

ఆత్మ అంటే నమ్మనివాడు కూడా ఆత్మ విశ్వాసం గురించి మాట్లాడితే నవ్వొస్తుంది.
– పాళీ

స్నానం చేసే నీళ్లను తాగుతున్నాం. తాగే నీళ్లతో కడుక్కుంటున్నాం. ఫిల్టర్ నీళ్ల దయ్యం పట్టింది జనాలకు!
– Musitv Srisailam Pittala

### వైరల్ వీడియో

**మీ జాతక చక్రం ఎలా ఉంది? దోషం దోశ పిండిలా అతుక్కుందా? లేదా అదృష్టం అరుగు మీద కూర్చుందా? అంటూ హల్‌చల్ చేస్తున్న ఈ వైకుంఠాలజీ వీడియో చూడాలనుకుంటున్నారా?**

Vykuntology | VIVA
Total views : 262,502+
Published on 28 Jun 2019

నమస్తే తెలంగాణ
# అల్లరి
[ కరీంనగర్ ]
ఆదివారం 30 జూన్ 2019

## జత పరుచండి

1. అనసూయ
2. రోజా
3. లాస్య
4. ఉదయ భాను
5. శ్యామల

A. నరసింహా
B. విజయ్ కుమార్
C. శశాంక్ భరద్వాజ్
D. సెల్వమణి
E. మంజునాథ్

## పోలీస్ సార్! హెల్ప్ చేస్తారా?

**'మా దేశ పౌరులకు ఎలాంటి సాయం కావాలన్నా మమ్మల్ని సంప్రదించవచ్చు. 24 గంటలు అందుబాటులో ఉంటాం. ఆన్‌లైన్ వేదికగా మీ సమస్యను మాతో పంచుకోవచ్చు' అని అమెరికాలో పోలీసులు ప్రజలకు దగ్గరవ్వడానికి సరికొత్తగా ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ చిన్నారి ఏకంగా తనకు ఎదురైన హోం వర్క్ సమస్యను పరిష్కరించాలని పోలీసులను కోరింది. ప్రస్తుతం ఆ పోస్టు సామాజిక మాధ్యమాల్లో సంచలనమవుతున్నది.**

గణితమంటే చాలామంది చిన్నారులకు భయం. స్కూల్ టీచర్ ఇచ్చే హోం వర్క్‌ను చేసేందుకు పిల్లలు నానా తంటాలు పడుతుంటారు. అవసరమైతే పేరెంట్స్ హెల్ప్ అడుగుతారు. ఈ క్రమంలో అమెరికాలోని ఓహియోకు చెందిన ఓ చిన్నారి తనకు హోం వర్క్ చేయమని టీచర్ ఇచ్చిన లెక్కలను సాల్వ్ చేయాలంటూ పోలీసులను కోరింది. ఓహియోలోని లీనా డ్రేపర్ అనే ఓ చిన్నారి స్థానికంగా రెండో తరగతి చదువుతున్నది. టీచర్ ఇచ్చిన లెక్కలను సాల్వ్ చేయమని ఫేస్‌బుక్ మెసెంజర్‌లో స్థానిక పోలీసులను కోరింది. అందుకు సమాధానమిస్తూ పోలీసులు లెక్క ఏంటని అడిగారు. అయితే మొదట లీనా వేసిన ప్రశ్నకు గ్రబర్ అనే పోలీసు అధికారి సమాధానం ఇచ్చాడు. దీంతో ఆ చిన్నారి హ్యాపీగా ఫీలయ్యింది. అయితే ఆమె అంతటితో ఆగలేదు. మరో లెక్క చేయాలని కోరగా పోలీసు అధికారి లెక్క చేసి మెసెంజర్‌లో పెట్టాడు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య జరిగిన సంభాషణను లీనా తండ్రి స్క్రీన్ షాట్స్ తీసి ఫేస్‌బుక్‌లో పెట్టాడు. ఆ పోస్టు కాస్త వైరల్ కావడంతో ఫేస్‌బుక్‌లో దాదాపు 30 వేల మంది షేర్ చేశారు. ఏదేమైనా లెక్కలు రాకపోతే పోలీసులను హెల్ప్ అడగాలనే చిన్నారి బుర్రకు ఆలోచన వచ్చినందుకు హ్యాట్సాఫ్ అంటూ నెటిజన్లు ఆ పోస్టును షేర్ చేస్తున్నారు.

# ఆడుతూ.. పాడుతూ..

**బిడ్డ పుట్టింది మొదలు. వారిని ఏ స్కూల్‌లో చేర్పించాలి. ఎలాంటి చదువు చెప్పించాలి. ఈ ఆలోచనలతో తల్లి తపించిపోతుంది.. భారత్‌లో గల్లీకో స్కూల్. లెక్కలేనన్ని పుస్తకాలు. చేయలేనంత హోమ్‌వర్క్.. ఈ విద్యవల్ల ఉపయోగం కన్నా, పిల్లల చేతులు పడిపోతున్నాయి. ఈ బాధల నుంచి తమ కొడుకు, కూతురిని బయట పడేసేందుకు కొంతమంది ప్రపంచంలోని బి బెస్ట్ స్కూల్స్ వెతకగా ఈ నాలుగు దేశాలలోని విద్య ఎంతో మేలని తెలిసింది.. ఆయా దేశాల ఎడ్యుకేషన్ పద్ధతి ఎలా ఉందో తెలుసుకోవాల్సిన బాధ్యత మనకూ తప్పనిసరి.**

**సెలవుల్లేని పాఠశాల..**
సౌత్ కొరియాలో స్కూల్ సిస్టమ్ వేరుగా ఉంటుంది. పాఠశాలలో పనిచేసే టీచర్లు ఉన్నత చదువు చదివిన వారు కావడం విశేషం. వీరికి నెలకి ఒకసారి పాఠాలు చెప్పే విధానంపై ట్రైనింగ్ ఇస్తుంది యాజమాన్యం. మంచి జీతంతో పాటు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటారు. రోజులో ఒక పూట చదువు. మధ్యాహ్నం నుంచి ఆటలు, పాటలతో సరదాగా గడిచిపోతుంది. ఆ దేశంలో చదువుని బట్టి ఉద్యోగాలు ఉంటాయి. భారతదేశంతో పోలిస్తే కొరియాలో ఎక్కువ శాతం పిల్లలు చదువుకుంటున్నారు.

ఈ రోజుల్లో పిల్లలు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయాన్నే నిద్రలేవాలంటే మారాం చేస్తారు. మరికొందరు ఏడుస్తుంటారు. కారణం వారికి స్కూల్‌కి వెళ్లడం ఇష్టంలేదు. స్కూల్‌కి వెళ్లిన మొదలు చదవాలి, రాయాలి అంటూ టీచర్లు ప్రాణం తోడేస్తుంటారు. స్టూడెంట్స్‌కు కూడా ఈ రెండు తప్ప మరే విషయంపై అవగాహన ఉండదు. చదువు కూడా బట్టీ పట్టడం తప్ప సబ్జెక్ట్ నేర్చుకోరు. ఆటల విషయానికి వస్తే ఆడుకోవడమే మర్చిపోయారు. ఇలా ఉన్నది భారతదేశంలో ఎడ్యుకేషన్ సిస్టమ్. స్కూల్స్ తీరు మారాలి. ఇతర దేశాల్లో విద్యార్థులు, చదువు పట్ల చూపుతున్న శ్రద్ధ మన దేశంలోనూ రావాలి.

### నిబంధనలు లేని పాఠశాల..

స్విట్జర్లాండ్.. పేరుకి తగ్గట్టే ఉంటుంది ఆ దేశం. ప్రపంచంలోనే బెస్ట్ ఎడ్యుకేషన్ సిస్టంగా స్విట్జర్లాండ్ పరిగణించబడింది. అక్కడ స్కూల్‌లో టీచర్లకంటే విద్యార్థులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. పిల్లలు అడిగింది ఏదీ కాదనరు. వారు ఎలా చెబితే అలా చెయ్యాల్సిందే. అలా అని వారిని గారాబం చెయ్యరు. పిల్లలకు పాఠాలు వారి పద్ధతిలోనే చెబుతారు. పెయింటింగ్, సంగీతం, డ్రాయింగ్ వాళ్లకి ఇష్టం వచ్చింది వారు చేయవచ్చు. ఎలాంటి నిబంధనలు లేవు. నర్సరీ నుంచి యూకేజీ వరకు ఒక స్కూల్. 1 నుంచి 5వ తరగతి వరకు మరొక స్కూల్. 6 నుంచి 10 వరకు హై స్కూల్ అంటూ విడివిడిగా పిల్లలను పాఠశాలకు పంపించాలి. వీరికి చదువుతో పాటు కల్చరల్ యాక్టివిటీస్ కూడా నిర్వహిస్తారు.

### ఉచిత కళాశాల..

ఫిన్‌లాండ్ లా ప్రకారం అక్కడ అబ్బాయి, అమ్మాయి ఎవరికైనా కచ్చితంగా ఏడేండ్లు నిండాలి. ఆ తర్వాతే వారిని స్కూల్‌లో చేర్చుకుంటారు. స్కూల్‌కి వెళ్లగానే 45 నిమిషాలు పాటు సూచనలు ఇస్తారు. పెద్దవాళ్లను ఎలా గౌరవించాలి. తోటి విద్యార్థులతో ఎలా మెదలాలి. టీచర్లతో ఎలా మాట్లాడాలో నేర్పుతారు. తర్వాత 15 నిమిషాల బ్రేక్ ఇస్తారు. అప్పుడు వారి మెదడు కుదుటపడుతుంది. పాఠాలు విద్యార్థులకు అర్థమయ్యాయో లేదో అన్న సంగతి తెలుసుకుంటారు. హోమ్‌వర్క్ ఇవ్వకూడదు. టెస్టులంటూ పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పెట్టరు. నిజం చెప్పాలంటే అక్కడి విద్యార్థులకు పరీక్షలు అంటే ఏంటో కూడా తెలియదు. పాఠం తర్వాత స్టూడెంట్స్ ఫీడ్‌బాక్ తీసుకుంటారు. ఈ పద్ధతి క్రమం తప్పకుండా ఉంటుంది. ఇలా చేయడం వల్ల పిల్లలపై టీచర్లకు బంధం ఏర్పడుతుంది. ఈ దేశంలో కళాశాల విద్యను ఉచితంగా అందిస్తారు. పిల్లల స్కూల్ ఫీజు కోసం తల్లిదండ్రులు ఎలాంటి రుణం తీసుకోనవసరం లేదు.

### సమాజంపై అవగాహన

నెదర్లాండ్‌లోని పాఠశాలలు విద్యార్థులకు గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులతో పాటు సమాజం పట్ల అవగాహన పెంచుతున్నాయి. ఇక్కడ పదేండ్లు నిండే వరకు విద్యార్థులకు ఎలాంటి హోమ్‌వర్క్ ఇవ్వకూడదన్న పద్ధతి అమలులో ఉన్నది. నాలుగు గోడల మధ్య చెప్పే పాఠాల కంటే బయటకు తీసుకెళ్లి ప్రాక్టికల్‌గా చెప్పిన పాఠాలే విద్యార్థులకి గుర్తుంటున్నాయని గుర్తించారు టీచర్లు. అదే పద్ధతి ఫాలో అవుతున్నారు. విద్యార్థులకు చదువు పట్ల ఎలాంటి పోటీలు పెట్టరు. ఏ విషయంపై అయినా అనుభవం తెచ్చుకోవాలి. థీయరిటికల్‌గా కాకుండా ప్రాక్టికల్‌గా పాఠాలు చెప్పడం నెదర్లాండ్ పాఠశాల విశేషం.

**వనజ వనిపెంట**

## దారి కనుక్కోండి



## పదాలు కలుపండి!

1. తెలంగాణలో ఓ ఊరి పేరు?
2. ఈ ఫర్నీచర్ షో రూం తిరుగబడింది?
3. వినాయకుడి ముక్కుని ఏమని పిలుస్తారు?
4. రెండు చేతులు జోడిస్తే?
5. ప్రమాదం మరోలా?
6. కాంటినెంట్ తెలుగులో?

## చుక్కలు కలిపి రంగులు వేయండి



## చిక్కుప్రశ్న

ఎలక్ట్రికల్ రైలు తూర్పు నుంచి పడమరకు పోతున్నది. గాలి పడమర నుంచి తూర్పుగా వీస్తున్నది. రైలు పొగ ఏవైపుగా పోతుంది?

### జవాబులు

జత చుచండి : 1.C, 2.D, 3.E, 4.B, 5.A
పదాలు కలుపండి : 1. జడ్చర్ల 2. దర్శి 3. తొండం 4. నమస్కారం 5. గండం 6. ఖండం
చిక్కు ప్రశ్న : ఎలక్ట్రికల్ రైలుకు చిహ్నం ఏమీ ఉండదు
రంగుల : 11

## బ్లడ్ రిలేషన్స్

1. అక్క మేనమామ మీ అత్తకి ఏమవుతాడు?
2. అమ్మ కూతురు మీ మేనమామకి ఏమవుతుంది?
3. నాన్న పిన్ని మీ అమ్మకు ఏమవుతుంది?
4. పెద్దమ్మ అక్క కోడలు నీకేమవుతుంది?
5. తాతయ్య అక్క కోడలు నీకేమవుతుంది?

## గొర్రె పిల్లను కనిపెట్టండి

## పజిల్




# నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం

## ఈపీఎఫ్‌వోలో 2189 ఖాళీలు

**న్యూఢిల్లీలోని ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) వివిధ రీజియన్లలో ఖాళీగా ఉన్న సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.**

- **పోస్టు పేరు:** సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్
- **మొత్తం ఖాళీలు:** 2189 (జనరల్-727, ఈడబ్ల్యూఎస్-317, ఓబీసీ-631, ఎస్సీ-293, ఎస్టీ-221)
- తెలుగు రాష్ట్రాలకు మొత్తం 211 పోస్టులు కేటాయించారు. దీనిలో తెలంగాణ-151 ఖాళీలు (జనరల్-54, ఈడబ్ల్యూఎస్-16, ఓబీసీ-53, ఎస్సీ-28), ఏపీ-60 ఖాళీలు (జనరల్-31, ఈడబ్ల్యూఎస్-5, ఓబీసీ-24) ఉన్నాయి.
- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత. కంప్యూటర్ ట్రెయినింగ్ సర్టిఫికెట్‌తోపాటు డేటా ఎంట్రీ వర్క్‌లో గంటకు 5000 కీ డిప్రెషన్స్ వేగం ఉండాలి.
- **వయస్సు:** 2019 జూలై 21 నాటికి 18 నుంచి 27 ఏండ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎగ్జామినేషన్ ఫీజు:** రూ.500/-, ఎస్సీ/ఎస్టీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూఎస్, మహిళా అభ్యర్థులకు రూ. 250/-
- **పే స్కేల్:** రూ. 25,500/- (పే మాట్రిక్స్ లెవల్ 7 ప్రకారం)
- **ఎంపిక:** ప్రిలిమినరీ (ఫేజ్-I) & మెయిన్ (ఫేజ్-II) రాత పరీక్ష , స్కిల్ టెస్ట్ ఆధారంగా
- ప్రిలిమినరీ ఎగ్జామ్ ఆబ్జెక్టివ్ విధానంలో 100 మార్కులకు ఉంటుంది. దీనిలో ఇంగ్లిష్ లాంగ్వేజ్-30, రీజనింగ్ ఎబిలిటీ-35, న్యూమరికల్ ఆప్టిట్యూడ్-35 ప్రశ్నలు ఇస్తారు.
- మెయిన్ ఎగ్జామ్ ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటుంది. దీనిలో రీజనింగ్/ఇంటెలిజెన్స్-40, జనరల్/ఎకానమీ/ఫైనాన్షియల్ అవేర్‌నెస్-40, ఇంగ్లిష్ లాంగ్వేజ్-30, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్-40 ప్రశ్నలు ఇస్తారు. డిస్క్రిప్టివ్ పేపర్ 30 మార్కులకు ఉంటుంది.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** జూలై 21
- **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఆగస్టు 31, సెప్టెంబర్ 1
- **మెయిన్ ఎగ్జామ్/స్కిల్ టెస్ట్:** ఫేజ్1 పరీక్ష తర్వాత
- **వెబ్‌సైట్:** www.epfindia.gov.in

## ఎన్‌జీఆర్ఐలో సైంటిస్టులు

**హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్ - నేషనల్ జియోఫిజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) ఖాళీగా ఉన్న సైంటిస్ట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.**

- ప్రాజెక్టు సైంటిస్ట్-5 ఖాళీలు
- **అర్హత:** జియోఫిజిక్స్/అప్లయిడ్ జియోఫిజిక్స్/జియాలజీ/అప్లయిడ్ జియాలజీలో పీహెచ్‌డీ. రిసెర్చ్ రంగంలో అనుభవం
- **పే స్కేల్:** రూ. 48,200/-
- **వయస్సు:** 40 ఏండ్లకు మించరాదు.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **ఇంటర్వ్యూ తేదీ:** జూలై 5
- **వెబ్‌సైట్:** www.ngri.org.in

## సీఈఐఎల్‌లో ఇంజినీర్లు

**సర్టిఫికేషన్ ఇంజినీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సీఈఐఎల్) వివిధ విభాగాల్లో ఇంజినీర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- మొత్తం ఖాళీల సంఖ్య 167
- ఇన్‌స్పెక్షన్ ఇంజినీర్ (గ్రేడ్1)-46 ఖాళీలు (సివిల్-12, మెకానికల్-22, ఎలక్ట్రికల్-12)
- ఇన్‌స్పెక్షన్ ఇంజినీర్ (గ్రేడ్2)-85 ఖాళీలు (సివిల్-26, మెకానికల్-41, ఎలక్ట్రికల్-18)
- ఇన్‌స్పెక్షన్ ఇంజినీర్ (గ్రేడ్3)-33 ఖాళీలు (సివిల్-11, మెకానికల్-21, ఎలక్ట్రికల్-1)
- సేఫ్టీ ఆఫీసర్/ఇంజినీర్ (గ్రేడ్2)-2 ఖాళీలు
- సేఫ్టీ ఆఫీసర్/ఇంజినీర్ (గ్రేడ్3)-1 ఖాళీ
- **అర్హతలు:** మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్/ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్‌లో మూడేండ్ల డిప్లొమా/బ్యాచిలర్ డిగ్రీ కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత.
- వయస్సు, పేస్కేల్స్ వేర్వేరు పోస్టులకు వేర్వేరుగా ఉన్నాయి. వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** నిర్ణీత నమూనాలో
- **ఇంటర్వ్యూ తేదీ:** జూలై 5-18 వరకు
- **వెబ్‌సైట్:** http://ceil.co.in

## కోల్ ఫీల్డ్స్‌లో స్టాఫ్ నర్సులు

**నాగ్‌పూర్‌లోని కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలోని వెస్ట్రన్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (డబ్ల్యూసీఎల్)లో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- **మొత్తం పోస్టులు:** 99
- **పోస్టు పేరు:** స్టాఫ్ నర్స్ ట్రెయినీ
- **అర్హత:** ఇంటర్/10+2తోపాటు ఏ గ్రేడ్ నర్సింగ్ డిప్లొమా/సర్టిఫికెట్‌లో ఉత్తీర్ణత.
- **పే స్కేల్:** రూ. 31,852/-
- **వయసు :** 2019 జూన్ 27 నాటికి 18 నుంచి 30 ఏండ్ల మధ్య ఉండాలి. ఓబీసీలకు మూడేండ్లు, ఎస్సీ/ఎస్టీలకు ఐదేండ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది
- **ఎంపిక:** రాతపరీక్ష ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** జూలై 17
- **వెబ్‌సైట్:** www.westerncoal.gov.in

## యంగ్ ప్రొఫెషనల్స్

**ఐసీఏఆర్-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాటన్ రిసెర్చ్ (సీఐసీఆర్) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.**

- **పోస్టు పేరు:** యంగ్ ప్రొఫెషనల్స్-7 ఖాళీలు
- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి అగ్రికల్చర్/లైఫ్ సైన్సెస్‌లో బ్యాచిలర్ డిగ్రీ లేదా బీఈ/బీటెక్, సంబంధిత విభాగంలో పీజీ ఉత్తీర్ణత.
- **పే స్కేల్:** గ్రేడ్1 పోస్టులకు రూ. 15000/- , గ్రేడ్2 పోస్టులకు రూ. 25000/-కన్సాలిడేటెడ్ పే రూపంలో చెల్లిస్తారు.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **ఇంటర్వ్యూ తేదీ:** జూలై 4
- **వెబ్‌సైట్:** www.cicr.org.in.

## గిరిజన సంక్షేమ శాఖలో

**హైదరాబాద్‌లోని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖకు చెందిన హెల్త్ కమాండ్ సెంటర్‌లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు-7
- పోస్టుల వివరాలు... మేనేజర్-1, పీడియాట్రీషియన్-1, డ్యూటీ డాక్టర్స్-2, టెలికాలర్స్-3
- **అర్హత:** సంస్థ నిబంధనల ప్రకారం
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో లేదా సెల్ నంబర్: 9490957032లో సంప్రదించవచ్చు.
- **చివరితేదీ:** జూలై 5
- **చిరునామా:** డీడీ (అడ్మినిస్ట్రేషన్), తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ, హైదరాబాద్, తెలంగాణ.

థ్రిల్లర్ కథాంశాన్ని ఎంచుకున్నారు.

## మనిషిని నమ్మాలంటే..

శర్వానంద్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'రణరంగం'. సుధీర్‌వర్మ దర్శకుడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. కాజల్ అగర్వాల్, కల్యాణి ప్రియదర్శన్ కథానాయికలు. చిత్రీకరణ తుదిదశలో ఉంది. త్వరలో ప్రేక్షకులముందుకురానుంది. ఈ చిత్ర టీజర్‌ను శనివారం విడుదల చేశారు. 'దేవుడిని నమ్మాలంటే భక్తి ఉంటే సరిపోతుంది. కానీ మనిషిని నమ్మాలంటే ధైర్యం కావాలి' అనే సంభాషణతో టీజర్ ఆసక్తికరంగా మొదలైంది. 'కోపాల్ని, దాహాన్ని ఇంకొకడు శాసించే పరిస్థితిలో మనం ఉండకూడదు' అంటూ చివరలో శర్వానంద్ చెప్పిన డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. 90వ దశకం నాటి కాలాన్ని ఆవిష్కరిస్తూ టీజర్‌ను చూపించారు. 'కొందరికి అతను నేరస్థుడు. మిగిలిన వారికి అతను హీరో' అనే వ్యాఖ్యానంతో టీజర్ ఆకట్టుకుంది. 90వ దశకం కాలాన్ని ప్రతిబింబిస్తూ శర్వానంద్ లుక్ ప్రత్యేకంగా అనిపించింది. ఆగస్టులో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## టైటిల్ మారింది!

కంగనారనౌత్

ఇటీవలకాలంలో చాలా చిత్రాలు టైటిల్ విషయంలో వివాదాల్ని ఎదుర్కొంటున్నాయి. కంగనారనౌత్, రాజ్‌కుమార్ రావ్ ప్రధాన పాత్రల్లో ప్రకాష్ కోవెల మూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మెంటల్ హై క్యా' చిత్ర టైటిల్‌పై విమర్శలొచ్చాయి. మానసిక రోగులను కించపరిచేలా ఆ టైటిల్‌ను పెట్టారని ఇండియన్ సైకియాట్రిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ సినిమా టైటిల్ మార్చాలంటూ కేంద్ర సెన్సార్ బోర్డ్‌కు ఫిర్యాదు చేశాయి. ఈ నేపథ్యంలో కంగనారనౌత్ ఇటీవలే సెన్సార్ బోర్డ్‌ను సంప్రదించింది. వారి సూచనల మేరకు టైటిల్‌ను 'జడ్జిమెంటల్ హై క్యా' గా మార్చుతున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ బాలాజీ టెలీ ఫిల్మ్స్ ప్రకటించింది. ఈ చిత్రం జూలై 26న ప్రేక్షకుల ముందుకురానుంది.

## ఛాన్స్ మిస్సయింది!

రాధికాఆప్టే

మరాఠి ముద్దుగుమ్మ రాధికాఆప్టేకు వివాదాలు కొత్తేమి కాదు. బోల్డ్ స్టేట్‌మెంట్స్‌తో తరచు వార్తల్లో నిలుస్తుంటుందీ భామ. తాజాగా ఓ హిందీటాక్‌షోలో సంచలన విషయాల్ని వెల్లడించింది రాధికాఆప్టే. హిందీ చిత్రం 'విక్కీ డోనార్'లో తొలుత తననే కథానాయికగా అనుకున్నారని, అయితే ఆ సమయంలో ఎక్కువగా మద్యం సేవించడంతో లావైపోయానని...ఆ కారణంగానే సినిమా ఛాన్స్ మిస్సయిందని చెప్పింది. 'సినిమా ఒప్పుకున్న తర్వాత షూటింగ్‌కు నెలరోజుల వ్యవధి ఉంది. దాంతో నేను విదేశీ టూర్‌కు వెళ్లాను. అక్కడ బీర్ ఎక్కువగా తాగడం వల్ల ఒక్కసారిగా లావైపోయాను. నా శరీరాకృతిని చూసి నిర్మాతలు వద్దని చెప్పారు. కొద్ది రోజులు సమయమిస్తే పూర్వస్థితికి వస్తానని చెప్పాను. అయినా వారు అస్సలు వినలేదు. ఆ సంఘటన నుంచి గుణపాఠం నేర్చుకొని ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నాను' అని వెల్లడించింది రాధికాఆప్టే. 'విక్కీ డోనార్' చిత్రంలో యామీగౌతమ్ కథానాయికగా నటించింది. ఈ చిత్రం తెలుగులో 'నరుడా డోనరుడా' పేరుతో రీమేక్ అయిన విషయం తెలిసిందే. తెలుగులో 'రక్త చరిత్ర' 'లెజెండ్' చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైంది రాధికాఆప్టే. ప్రస్తుతం ఆమె హాలీవుడ్‌లో రెండు చిత్రాల్లో నటిస్తున్నది.

## సందీప్‌రెడ్డి 'లస్ట్‌స్టోరీస్'

నాలుగు లఘు చిత్రాల సమాహారంగా రూపొందిన 'లస్ట్‌స్టోరీస్' సిరీస్ బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ చుట్టూ అనేక వివాదాలు ముసురుకున్నాయి. అనురాగ్‌కశ్యప్, జోయా అఖ్తర్, డిబాకర్ బెనర్జీ, కరణ్‌జోహార్ నాలుగు భాగాలకు దర్శకత్వం వహించారు. రాధికా ఆప్టే, భూమి పెడేంకర్, కియారా అద్వాణీ, మనీషా కొయిరాలా ప్రధాన పాత్రల్లో నటించారు. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రాన్ని విడుదల చేశారు. తాజాగా 'లస్ట్ స్టోరీస్' కథాంశాన్ని ఆధారంగా చేసుకొని సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో తెలుగులో ఓ చిత్రాన్ని రూపొందించబోతున్నారని తెలిసింది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తారని సమాచారం. 'అర్జున్‌రెడ్డి' చిత్రంతో సంచలనం సృష్టించారు దర్శకుడు సందీప్‌రెడ్డి. ఈ సినిమా హిందీలో 'కబీర్ సింగ్' పేరుతో రీమేక్ జరుపుకొని..ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది. బాలీవుడ్‌లో ఇప్పటికే ఈ చిత్రం 100కోట్ల కలెక్షన్ల మైలురాయిని దాటింది. ఈ చిత్ర సక్సెస్‌తో సందీప్‌రెడ్డికి బాలీవుడ్‌లో భారీ అవకాశాలొస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయన తెలుగులో 'లస్ట్‌స్టోరీస్' చిత్రాన్ని చేయబోతుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

వివేక్ కూచిబొట్ల, డ్వేన్ బ్రావో, నటరాజ్ పిళ్లై

## డ్వేన్ బ్రావోతో లఘు చిత్రం

వైవిధ్యమైన ఇతివృత్తాలతో సినిమాలు తీస్తూ తెలుగు పరిశ్రమలో మంచి గుర్తింపును సంపాదించుకున్న పీపుల్ మీడియా సంస్థ సామాజిక బాధ్యతతో ఓ లఘు చిత్రాన్ని నిర్మించబోతున్నది. ఇందులో ప్రముఖ వెస్టిండీస్ క్రికెటర్ డ్వేన్ బ్రావో నటించబోతున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు సంస్థ ప్రకటించింది. నిర్మాతలు టి.జి.విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల లఘు చిత్ర విశేషాల్ని తెలియజేస్తూ 'శనివారం ఈ సినిమాకు సంబంధించిన ఒప్పందం కుదిరింది. సామాజిక స్పృహతో ఈ సినిమాను రూపొందించబోతున్నాం. కోయంబత్తూర్, తమిళనాడుతో పాటు వెస్టిండీస్‌లోని ట్రినిడాడ్, టొబాగోలలో చిత్రీకరణ జరుపుతాం. ఆదివారం నుంచి కోయంబత్తూర్‌లో షూటింగ్ ప్రారంభమవుతుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ నిర్మాత నటరాజ్ పిళ్లై పాల్గొన్నారు.

షారుఖ్‌ఖాన్, గౌరీఖాన్, సుహానా

## ఇప్పుడే జీవితం మొదలైంది..

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుఖ్‌ఖాన్ గారాల కూతురు సుహానా ఖాన్ ఇంగ్లాండ్‌లోని ఆర్డింగ్లే కాలేజ్ నుంచి డ్రామా విభాగంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకుంది. ఈ నేపథ్యంలో షారుఖ్‌ఖాన్ తన ట్విట్టర్ ఖాతాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. 'సుహానా గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకొని ఇప్పుడు నిజమైన ప్రపంచంలోకి అడుగుపెట్టింది. కాలేజీ జీవితంలో ఓ ఘట్టం మాత్రమే ముగిసింది. నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ. అది ఎప్పుడూ ముగిసిపోదు. ఈ ప్రయాణం కొనసాగాలి' అంటూ తాత్విక ధోరణిలో వ్యాఖ్యానించారు షారుఖ్‌ఖాన్. ఈ సందర్భంగా భార్య గౌరీఖాన్, కూతురు సుహానాతో తీసుకున్న ఓ సెల్ఫీని పోస్ట్ చేశారు. నటనలో శిక్షణ తీసుకున్న సుహానా త్వరలో వెండితెరపై అరంగేంట్రానికి సిద్ధమవుతున్నది.

హర్షిత్

## సైకలాజికల్ థ్రిల్లర్

హర్షిత్, వంశీకృష్ణ పాండ్య, శ్రీపద్మ, మాధవి, బిశ్వజిత్‌నాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'నేను లేను'. 'లాస్ట్ ఇన్ లవ్' ఉపశీర్షిక. రామ్‌కుమార్ దర్శకుడు. జూలై 12న ప్రేక్షకులముందుకురానుంది. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రమిది. అందమైన ప్రేమకథ నేపథ్యంలో తెరకెక్కించాం. ఈ సినిమా ట్రైలర్‌ను కోటి మంది వీక్షించారు. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగే ఈ చిత్రం అందరిని అకట్టుకుంటుంది' అన్నారు. 'సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. 'యు.ఎ' సర్టిఫికెట్ లభించింది. భారతీయ స్క్రీన్‌పై ఇప్పటివరకు రానటువంటి వినూత్న కథాంశమిది' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: ఎ.శ్రీకాంత్, సంగీతం: ఆశ్రిత్, సహనిర్మాత: యషిక, నిర్మాత: సుక్రి, రచన-దర్శకత్వం: రామ్‌కుమార్ ఎమ్.ఎస్.కె.

## ఆలోచింపజేసే 'అక్షరం'


లోహిత్, శ్రీకాంత్, జాకీ

పీఎల్ క్రియేషన్స్ సంస్థ నిర్మించిన చిత్రం 'అక్షరం'. లోహిత్‌కుమార్ నటిస్తూ నిర్మిస్తున్నారు. జాకీ తోట దర్శకుడు. చిత్రీకరణ పూర్తయింది. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ సినిమా ట్రైలర్, ఫస్ట్‌లుక్‌ను సీనియర్ హీరో శ్రీకాంత్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ప్రతి ఒక్కరిలో ఆలోచనల్ని రేకెత్తించే చిత్రమిది. పిల్లల చదువుకోసం, భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎంత కష్టపడతారో అనే అంశాన్ని ఈ సినిమాలో చూపించారు. అందరిని మెప్పించే చిత్రమవుతుంది' అన్నారు. నిర్మాత లోహిత్‌కుమార్ మాట్లాడుతూ 'విద్యావ్యవస్థలోని లోపాల్ని చర్చిస్తూ సందేశాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యే కథాంశమిది. సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతుంది' అన్నారు. 'నటుడిగా నేను అందరికి పరిచయమే. దర్శకుడిగా నా తొలి చిత్రమిది. ప్రతి సన్నివేశం హృదయానికి హత్తుకునేలా ఉంటుంది. పిల్లలను వృద్ధిలోకి తేవడానికి తల్లిదండ్రులు పడే సంఘర్షణను ఆవిష్కరిస్తుంది' అని దర్శకుడు తెలిపారు.

## ప్రేమలో 'సంశయం'


అనిరుధ్, దివ్య

అనిరుధ్ కస్తూరి, దివ్య నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం 'సంశయం'. మహేష్ డ్రీం వర్క్స్ పతాకంపై మహేష్ చెంగారెడ్డి దర్శకుడిగా పరిచయమవుతూ రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో మోషన్ పోస్టర్‌ను విడుదల చేయబోతున్నారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ప్రేమించడానికి, ప్రేమించానని చెప్పడానికి మధ్య ఉండే సున్నితమైన అంశాన్ని చర్చిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. ఈ తరం ప్రేమభావనలకు అద్దం పడుతుంది. నటీనటులందరూ కొత్తవాళ్లైనా చక్కటి అభినయాన్ని కనబరిచారు' అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: సర్ హెన్నీ చాంగ్, సంగీతం: కల్యాణ్ కాధీన్, ప్రమోద్ పులిగిల్ల, పీవీఆర్ రాజా, రచన-దర్శకత్వం: మహేష్ చెంగారెడ్డి.